అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యామృతము

ఆంధ్రపత్రిక

అమృతాంజనవారి తామరమంధు
అన్ని చర్మ వ్యాధులకు

319444

THE ANDHRA PATRIKA (WEEKLY EDITION) MADRAS సంపుటం 43. సంచిక 327 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO ఆదివారం 3-3-1957 Reg. No. M. 5745 10 పేజీలు 2 అణాలు

పాశ్చాత్యులవే మళ్లీ కూట తంత్రాలు ప్రారంభం

గాజాను వదలడానికి ఇజ్రేల్ అంగీకారం

సంధి కుదిరేదాకా ఆ ప్రాంతం సమితి ఆక్రమణలో ఉండాలట

న్యూయార్క్, మార్చి 1: గాజా, అకాబా ప్రాంతాల నుండి తమ సైన్యాలను పూర్తిగా ఉపసంహరించడానికి ఇజ్రేల్ అంగీకరించింది కితే, ఈ ప్రాంతంపై సమితి దళాలు పూర్తి ఆధ్వర్యం వహించఉంటాయని తాము భావిస్తున్నామని ఇజ్రేల్ విదేశాంగమంత్రి శ్రీమతి గోల్డామీర్ అన్నారు. పైగా, అకాబా అఖాతంలో సమస్త రాజ్యాల నౌకలకూ స్వేచ్ఛాయానం ఉండేటట్లు చూస్తామని ప్రముఖ వాణిజ్య దేశాలు ఇజ్రేల్‌కు వాగ్దానం ఇచ్చాయనికూడా ఆమె తెలిపారు.

సమితి సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ, ఇజ్రేల్ విదేశాంగ మంత్రి తమ ఉపసంహరణ పథకాన్ని వెల్లడించారు

"క్రిందటి నెల 2వ తేదీన సమితి చేసిన తీర్మానాన్ని అనుసరించి, గాజా ప్రాంతంనుండితమసైన్యాలను పూర్తిగా ఉపసంహరిస్తానని ఇజ్రేల్ ప్రభుత్వం ప్రకటించింది. ఇజ్రేల్ సైన్యాలు పైదాలగానే, ఆ సైన్యాల బాధ్యతలను సమితి దళాలు వహించడానికి వీలుగా ఇజ్రేల్, సమితి దళాల అధిపతులు వెంటనే సమావేశం కావాలని ఇజ్రేల్ ప్రభుత్వం కూడిస్తోంది" అని శ్రీమతి గోల్డామీర్ ప్రకటించారు

వైదొలగడంలో ఇజ్రేల్ ఉద్దేశాలు

తమ ఉద్దేశాలతో ఇజ్రేల్ సైన్యాలు వైదొలగుతున్నాయో కూడా ఆమె చెప్పారు "ఈ క్రింది ఉద్దేశాలతో ఇజ్రేల్ తన సైన్యాలను ఉపసంహరిస్తోంది గాజా ప్రాంతంపై ఇజ్రేల్ వహిస్తున్న సైనిక, పరిపాలనాధికారాలనన్నిటినీ పూర్తిగా సమితిదళాలే తీసికొంటాయని ఇజ్రేల్ భావిస్తోంది

(2) ఎ పి. వి 6589 వ నెంబరు పత్రంలో సమితి కార్యదర్శి పేర్కొన్న వివిధ చర్యలనూ సమితి ద్వారానే నిర్వర్తిస్తారని ఇజ్రేల్ తలుస్తోంది ఈ పత్రంలో సమితి కార్యదర్శి ఇలా పేర్కొన్నారు గాజా, అకాబా ప్రాంతాల లోని ప్రజల, ఆస్తుల రక్షణకు సమర్థవంతమైన పోలీసులను ఏర్పాటు చేయాలి, ఈ ప్రాంతంలో సుపరిపాలనను ఏర్పాటుచేయాలి శరణార్థులకు సంబంధించిన కార్యక్రమాలలో సమితికి వీలైనంతవరకూ సహాయంచేయాలి ఈ ప్రాంతి రక్షణకు, ప్రజల ఆర్థికాభివృద్ధికి తగిన ఏర్పాట్లుచేయాలి గాజా, అకాబా ప్రాంతాలకు సంబంధించిన ఈ చర్యలన్నీ సమితి ద్వారానే జరుగుతాయని ఇజ్రేల్ భావిస్తోంది.

(3) కాంతి ఒప్పందం కుదిరేపర్యంతం, లేదా గాజా ప్రాంత భవిష్యత్తుపై విస్పష్ట అంగీకారం కుదిరేపర్యంతం ఈ ప్రాంతంపై సమితే ఆధ్వర్యం వహిస్తుందని మరీ మరీ ఇజ్రేల్ తలపోస్తోంది కాంతి ఒప్పందం సాధ్యమైనంత త్వరలో జరగాలనే ఇజ్రేల్ ఆసక్తి కొంటోంది"

"గాజాలో తిరిగి పరిస్థితులు అధ్వాన్నమైతే, తన స్వాతంత్ర్యాన్నీ, హక్కులనూ రక్షించుకొనే హక్కు ఇజ్రేల్‌కుంది అకాబా అఖాతంలో స్వేచ్ఛా నౌకాయానం జరిగే సమస్త

(4వ పేజీ చూడుడు)

గాజాను సమితి సేనక్రింద ఉంచాలనే ఎత్తుపై మీనన్ విమర్శ

పరాయిదేశాలను పీడిస్తూ నీతులుచెప్పే పాశ్చాత్య రాజ్యాల దోషాలను కప్పిపెట్టరాదని హెచ్చరిక

న్యూయార్కు, మార్చి 1: అమెరికా అధ్యక్షుడు ఫ్రెంచి ప్రధాన మంత్రి నిన్న చేసిన సంయుక్త ప్రకటనను భారత ప్రతినిధి శ్రీ కృష్ణమీనన్ తీవ్రంగా విమర్శిస్తూ, పశ్చిమాసియాను గురించి ఈ సంయుక్త ప్రకటనలో చెప్పినవానిని బట్టి, తిరిగి ఈ రాజ్యాలు రహస్య తంత్రాంగం ప్రారంభించినట్లు వాసన తగులుతున్నదన్నారు

ఈజిప్టు హృదయపూర్వకమైన అనుమతి లేనిది గాజాను సమితిసేనల ఆక్రమణలో ఉంచడానికి వీల్లేదని భారతప్రభుత్వం అభిప్రాయపడుతున్నట్లు స్పష్టంగా ప్రకటిస్తూ, ఈ సందర్భంలో కార్యదర్శి శ్రీ హామర్షెల్డ్ సమర్పించిన నివేదికను కూడా శ్రీ మీనన్ విమర్శించారు

ఇజ్రేల్ దురాక్రమణ సమస్యపై సమితి చర్చ సందర్భంలో ప్రసంగిస్తూ, భారత ప్రతినిధి శ్రీ కృష్ణ మీనన్ బిసెన్‌హోవర్ మాటల సంయుక్త ప్రకటనను విమర్శించి, సామ్రాజ్యవాదులను బలపరచవద్దని అమెరికాకు విజ్ఞప్తి చేశారు.

ఈ సంయుక్త ప్రకటనలో పశ్చిమాసియాకు సంబంధించిన వాక్యాలను చూస్తే, తిరిగి రహస్య తంత్రాంగ విధానం ప్రారంభిస్తానట్లు పసికట్ట వచ్చునని శ్రీ మీనన్ అన్నారు

అగ్ర రాజ్యాల ప్రకటనలలో మొట్టమొదటి సారిగా ఈజిప్టు నియమితుల ప్రస్తావన లోపించిందని శ్రీ మీనన్ సమితి సభ్యులకు గుర్తు తెచ్చారు

ఫ్రెంచి సామ్రాజ్య స్వార్థ లక్ష్యాలధాటులు ఈ సంయుక్త ప్రకటనలో గోచరిస్తున్నాయన్నారు

మితిమీరిన జాతీయభావం అంటూ శ్రీ మాలే ఏమీటా అన్నారు

కాని పరాయిదేశం స్వంత పతాకప్రతిష్ఠించాలనుకోడంకంటే మితిమీరిన జాతీయభావం ఇంకొకటున్నదా? అని శ్రీ మీనన్ అన్నారు

ఈ మాటలు వినగానే సమితిలో అరబ్ రాజ్యాల ప్రతినిధులు, ఇతర ఆసియా ప్రతినిధులూ పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు

మృత్యువుకైనా సిద్ధమే కాని మోకరిల్లేది లేదు

శ్రీ మాలేకు మనవి చేస్తాను. మీ ఔషధాన్ని మీరే ఒక తత్వ ఉపయోగించండి అది మంచిగ్రహించి ఔషధం" అన్నారు శ్రీ మీనన్.

ఆసియా ఆఫ్రికాలలో జాతీయ భావం మితిమీరి ఉన్నదని ఫ్రెంచి ప్రధాని శ్రీ మాలే అనడం ఆశ్చర్యంగా ఉంది

"సామ్రాజ్యవాదమే జాతీయవాదం రూపాలలో కెల్లా మరీ మితిమీరిన రూపం ఈ అతిశయ జాతీయభావమే ఆఫ్రికాలో స్థిరపడాలని చూస్తున్నప్పుడు, జాతీయభావాన్ని విమర్శించే అర్హత శ్రీ మాలేకు ఎంతమాత్రం లేదు

"ఆసియా ఆఫ్రికా రాజ్యాలకు చెందిన మేము మృత్యువుకైనా సరే సిద్ధపడతాం కాని మోకరిల్లేదిలేదు" అని శ్రీ మీనన్ అన్నారు

యూరప్‌కు సంస్కృతి ఇచ్చినదెవరు?

కొన్నివేల సంవత్సరాల కాలం యూరప్‌కు సంస్కృతి, భాష, విజ్ఞానం, సభ్యతలకు ఆధారాలిచ్చి ఆసియా ఆఫ్రికాలు పోషిస్తే, ప్రతిఫలంగా యూరప్ రాజ్యాలు, ఈ దేశాలపై విజయగర్వంతో భయంకర అధికారదర్పం చలాయించాయి

ఈమాట అన్నప్పుడు మళ్లీ సమితిలో ఆసియా, ఆఫ్రికా ప్రతినిధుల హర్షధ్వానాలు చేశారు

ఆసియా రాజ్యాలు ఈ కష్టాలన్నీ ఇంతవరకూ అనుభవించాయి, ఇంకా వీని కొంతమాత్రం సహించరాదని దృఢ సంకల్పానికి వచ్చాయని శ్రీ మీనన్ అన్నారు.

ఆక్రమణాధికారం సమితిసేనకు లేదు

సమితి సైన్యాన్ని ఆక్రమణాధికారాలకు వినియోగించవచ్చునే వాదాన్ని

(4 వ పుట చూడుడు)

పశ్చిమాసియాలో శాంతి రక్షణ

అమెరికా రష్యాలకు మళ్లీ నెహ్రూ విజ్ఞప్తి

మీరట్, మార్చి 1: అమెరికా, రష్యా, నాయకులు కలుసుకోవాలని, కలుసుకొని పశ్చిమ ఆసియా వ్యవహారాన్ని గురించి తాము ప్రకటించిన ప్రతిపాదనలను పరస్పరం చర్చించాలని, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు తిరిగి అటు రష్యాకు, ఇటు అమెరికాకు, ఇంకోసారి విజ్ఞప్తిచేశారు.

శ్రీ నెహ్రూ మీరట్‌లో ఎన్నికల సభలో మాట్లాడుతూ చెప్పారు ఈ సభకు రెండు లక్షలపైగా జనం వచ్చారు ఇందులో శ్రీ నెహ్రూ, పశ్చిమ ఆసియా వ్యవహారాన్ని గురించి రష్యా, అమెరికాలు చేసిన ప్రతిపాదనలు రెండింటిలోను, చాలా మంచి విషయాలు వున్నాయని, అయితే ఈ ప్రతిపాదనల పైనిక బలప్రయోగాన్ని పూర్తిగా పరిహరించడం మంచిదని నిశ్చయించారు

ఈ రెండు రాజ్యాల నాయకులకు ఒకరంటే, ఒకరికి పడటంలేదు అయినా, వీరు కలుసుకొని మాట్లాడ్డం మంచిది అందుకు కారణం వుంది యుద్ధం ఒకమార్గం అనుకుంటే, దాని వల్ల, ఇంతవరకు ఒక్క సమస్యా తీరలేదు ఇకముందు తీరదు అందువల్ల ఆ మార్గంవల్ల ఎంతమాత్రం లాభంలేదు ఇక మిగిలినమార్గం అల్లా ఒక్కటే. అది ఒకరు, ఒకరూ, కూర్చుని మాట్లాడుకోవడం, శాంతియుతమైన రాయబారాలద్వారా అన్ని సమస్యలను పరిష్కరించుకోవడం, అందువల్ల యీ రెండు దేశాల నాయకులు, ఎప్పుడో, అప్పుడు కలుసుకొని మాట్లాడక తప్పదు అమెరికా అధ్యక్షుడు పెద్దనాయకుడు శాంతిని కోరుతున్న మనిషి ఆయన ఈ పశ్చిమ ఆసియాను గురించి కొన్ని ప్రతిపాదనలు చేశాడు రష్యాకొన్ని ప్రతిపాదనలను చేసింది, వీరి ప్రతిపాదనలకు, పెద్ద లేదావుంది ఈ ప్రతిపాదనలను పొగడటంగాని, విమర్శించడంగాని, సాధనికాదు అయితే ఈ రెండురకాల ప్రతిపాదనలలోను కొన్ని మంచి విషయాలు వున్నాయి ఆ మంచి ఏమిటో పరిశీలించడం, వివరించడం అవసరం

అమెరికా వైముఖ్యం?

వాషింగ్టన్, మార్చి 1 శ్రీ నెహ్రూ సూచిస్తున్న రష్యా అమెరికా సమావేశం విషయమై అమెరికా విదేశాంగ శాఖ మౌనంగా పూరుకుంటున్నది ఇవ్వాళ్ళ పత్రికా విలేఖరు తో విషయమై ప్రశ్నించగా, ఆశాఖ అధికారి శ్రీ లింకన్ వైట్, ఈలా అన్నారు ఈ సూచనకు మాకు ఇంకా అధికారికంగా అందలేదు అందువల్ల మేము చెప్పవలసింది ఏమీ లేదు."

అయితే ఈశాఖ కొలూకు పెద్దలు, అటువంటి సమావేశం అనవసరం అని భావిస్తున్నట్లు తెలుస్తున్నది సమితిలో ఈ అన్ని విషయాలు ఎట్లాగూ చర్చింపబడుతున్నాయి ఏదో కొంత అభివృద్ధి గూడా కన్పిస్తున్నది అందువల్ల ఇప్పుడు రష్యా, అమెరికాల్ప ప్రత్యేకం కలుసుకోవలసిన పని ఏమీ కన్పించడం లేదు అంటున్నారు

బందరు కాలువపడవ ప్రమాదం

మరి 5 శవాలు దొరకినవి మొత్తం 15 మంది మృతి

విజయవాడ, మార్చి 1 పటమటలంకలో నిండిపోయి ప్రవహిస్తున్న బందరు కాలువలో పడవ బోల్తాపడి 15 మంది మృతి చెందారు. ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసు అధికారులు, గజ ఈతగాళ్ళు, పడవ నడిపేవారు, ఇతర సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు ప్రారంభించారు. ఇప్పటివరకు 5 శవాలు దొరికినవి. మరి ఇరవై మంది ప్రయాణికులు అదృశ్యం అయ్యారు. వారు కూడా మరణించి ఉంటారనే భావిస్తున్నారు

దాదాపు 40 మంది ప్రయాణికులు లేవు పాటిస్తూ పడవ మునిగిపోయినది వారు మహాశివరాత్రి పర్వదినాన కృష్ణా నదిలో స్నానంచేసి తమతమ గ్రామాలకు తిరిగి పోతూఉండగా ఈదుర్ఘటన జరిగినది

పడవలో ఉన్న వారిలో దాదాపు 25 మంది ఈదుతూ ఒడ్డు చేరుకుని ప్రాణాలు దక్కించుకున్నట్లు తెలుస్తున్నది

ఇంటి పన్ను వసూలు ఉద్యోగివై దౌర్జన్యం

బాపట్ల, ఫిబ్రవరి 28 ఇంట పన్ను చెల్లించని కారణాన చరాస్తి జప్తు చేయించేందుకు వచ్చిన పురపాలక రెవెన్యూ అధికారిపై ఒక గృహస్థు దౌర్జన్యం జరిపినందున అరెస్టయినాడు పోలీసు దర్యాప్తుసాగుతోంది (స్వ వి)

పోలాటితిప్ప గ్రామంలో దొమ్మి

ఒకని మృతి

బందరు, ఫిబ్రవరి 28 బందరు తాలూకా పోలాటితిప్ప గ్రామంలో ఫిబ్రవరి 26 వ తేదీన దొమ్మీ జరిగినది ఆ దొమ్మీలో మేకా సూర్యుడు అనే అతనికి తీవ్రమైన గాయాలు తగిలినవి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. ఆతడు నిన్న ఆస్పత్రిలో మృతిచెందారు

తాలూకా పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి రామమూర్తి నేటి ఉదయం కేసుపంచాయితీ జరిపి దొమ్మీలో తగిలిన గాయాలవల్ల అతడు మరణించాడని తీర్పు చెప్పారు

ఆంధ్రలో స్థానిక అభివృద్ధి పనులు

కొత్తగా 25 మంది ఉద్యోగుల నియామకం

హైదరాబాదు, మార్చి 2 ఆంధ్ర జిల్లాలలో స్థానికాభివృద్ధి పనులు చురుకుగా జరిపించేందుకు దాదాపు 25 గురు సూపర్వైజర్లను అదనంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నియమించింది

స్థానికాభివృద్ధిపనుల పర్యవేక్షణ ఈ సంవత్సరానికి కేటాయించిన రు 28,55000లలో రు 20 లక్షలమొత్తం ఇంతవరకు ఖర్చయినపట మిగతా మొత్తాన్ని మార్చి ఆఖరులోగా ఖర్చు చేసి పనులను పూర్తిచేయించే ఏర్పాట్లు జరుగుతున్నవి

ఈజిప్టుదశవర్షప్రణాళిక

180 కోట్ల పౌనుల పెట్టుబడికి ఏర్పాటు

కైరో, మార్చి, 1 ఈజిప్టు జాతీయ దాయాన్ని 90 కోట్ల ఈజిప్షియన్ పౌనులనుంచి 154 కోట్లకు పెంచి, వ్యక్తిగత ఆదాయాన్ని దామాషా పద్ధతులకు 29 పౌనుల నుంచి 52 పౌనులకు పెంచడానికి 180 కోట్ల పౌనుల పెట్టుబడి ఏర్పాటుతో ఈజిప్టుప్రభుత్వం పదిహేళ్ళ ఆర్థిక ప్రణాళిక ఒకటి ఈ ఏడాదినుంచి అమలుజరపగలదని జాతీయప్రణాళికా సంఘం అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ లతీఫ్ బగ్దాది ప్రకటించారు

జాతీయం చేసిన బాంకులు భీమా సంస్థల నిధులు, సహాయంతో అవసరమైన పెట్టుబడి ద్రవ్యం సేకరించడంలో నష్టం ఏమీ ఉండదని శ్రీ బగ్దాదీ అన్నారు

ఐసెన్‌హోవరకు 14 ఏళ్ల బాలిక బెదరింపు

వాషింగ్టన్, మార్చి 1 అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్‌ను చెదిరిస్తూ 14 ఏండ్ల పిల్ల వ్రాసిన ఉత్తరం వైట్ హౌస్‌కు వచ్చినట్లు ఆ అధ్యక్షుని వారా కార్యదర్శి పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు

గాయకుడు ఎల్విస్ ప్రెస్లీని సైన్యంలో నియోగిస్తే, తాను ఏమిచేస్తానని ఈ పిల్ల ఇందులో శ్రీ ఐసెన్‌హోవర్‌ను చెదిరించింది.

ఇజ్రేల్, అమెరికాల గూడుపురాణి

ఆంక్షల కోసం వత్తిడి తప్పదని సిరియా ప్రకటన

వాషింగ్టన్, మార్చి 1 ఉపసంహరణకు ఇజ్రేల్ పథకంలోని విషయాలు ఏమీ శ్రీ డల్లెస్ చెప్పలేదనీ, అసలిది అరబ్ రాజ్యాలు కోరే ఉపసంహరణే కాదో తెలియదనీ అమెరికాలోని సిరియారాయబారి శ్రీ ఫరీద్ జినిద్దీన్ ప్రకటించారు

ఇజ్రేల్ ఉపసంహరణ పథకాన్ని వివరించడానికి అరబ్ రాజ్యాల ప్రతినిధులను అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డల్లెస్ ఆహ్వానించారు ఈ సంప్రదింపులు 68 నిముషాలు జరిగాయి అనంతరం సిరియా రాయబారి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇజ్రేల్‌పై ఆంక్షలు విధించాలనే తీర్మానం అరబ్ రాజ్యాలు సమితిలో వత్తిడి చేస్తాయన్నారు. ఈ క్షణం వరకూ ఉన్న పరిస్థితుల ప్రకారం వత్తిడి తప్పదన్నారాయన.

ఈ సంప్రదింపులలో సూడాన్, ఇరాక్, యెమెన్, లెబనాన్, లిబియా జోర్డాన్, ఈజిప్టు, సౌదీ అరేబియా దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

బిరే, డల్లెస్ కొన్నివిషయాలకు అరబ్ ప్రతినిధులు సంతృప్తి చెందారా అని ప్రశ్నించగా, ఇజ్రేల్ విధానం ఏమిటో తామేమీ చెప్పలేదన్నారు శ్రీ జినిద్దీన్ గతంలో తరచు ఇజ్రేల్ ఆడుతున్న నాటకమే ఇందుకు కారణం అన్నారాయన. తన ఉపసంహరణను గురించి ఇజ్రేల్ ప్రకటిస్తుందని తాను భావిస్తున్నానని డల్లెస్ అన్నారట

మైసూరు ముఖ్యమంత్రి నిజలింగప్ప గెలుపు

ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ నాయకుడు చంద్రభాను ఓటమి

మద్రాసు, మార్చి 1: ఇవాళ మైసూరు, బొంబాయి రాష్ట్రాలలో ప్రకటితమైన శాసనసభ స్థానాలు కాంగ్రెస్ కు లభించాయి మైసూరు ముఖ్యమంత్రి శ్రీ యస్. నిజలింగప్ప, మధ్య ఆహారమంత్రి మౌలానా, ఇనయతుల్లాఖాన్ కార్మికశాఖ, పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ శంకర్‌లాల్ తివారీ, ఇవాళ గెలుపొందినవారిలో ముఖ్యులు.

అయితే ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ "ఉక్కుమనిషి"గా ప్రసిద్ధిచెందిన రాష్ట్ర ఆరోగ్య, ప్రణాళికాశాఖలమంత్రి శ్రీ చంద్రభాన్ గుప్త ఓడిపోయారు. శ్రీ గుప్తతో పోటీచేసిన ప్రజాసోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ త్రిలోకీసింగ్‌కు 11 వేల ఓట్లపైగా ఎక్కువవచ్చాయి.

పాక్‌ను కలుపుకొనడం కొరివితో గోక్కొనడమే

అఖండ భారత వాదులకు ప్రధాన మంత్రి హెచ్చరిక

మీరట్, మార్చి 1: "కాశ్మీర్‌లో మనం అన్ని ప్రకారం జనవాక్యం జరిపించాము, ఆమధ్య కొన్ని సంవత్సరాలక్రిందట అక్కడ ఎన్నికలు జరిగాయి మళ్ళీ ఈ నెలలో అక్కడ ఎన్నికలు జరుగుతాయి. "ఆజాద్ కాశ్మీర్" పాకిస్తానీలలో లాగా ఇక్కడ ఎన్నికల పని ఆగడంలేదు, ఆగదు అని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు ఇక్కడ స్పష్టం చేశారు.

"కాశ్మీర్‌ను గురించిన మన విధానంలో కొన్నిలోపాలు వుండవచ్చు, మనంగూడా కొన్నితప్పులు చేసివుండవచ్చు, కాని ప్రధానంగా మనం అనుసరిస్తున్న విధానం అతిసవ్యమైంది ఇందులో మనంచేసిన తప్పులేమన్నా వుంటే, అది పాకిస్తాన్‌లో శాంతియుతంగా ఈ వ్యవహారాన్ని పరిష్కరించుకోవాని చేసిన ప్రయత్నాలే గాని, మరేమీకాదు" అని గూడా ఆయన తన సందర్భంలో చెప్పారు

ఆదిలో మన ప్రతిపాదనలు పాక్ నిరాకరించింది

"కాశ్మీర్‌నుగురించి ఆదిలో మనం కొన్ని ప్రతిపాదనలు చేశాము పాకిస్తాన్ మంచిని, మనమంచిని, కోరి చేశాము అప్పుడు పాకిస్తాన్ వాటిని నిరాకరించింది. అతర్వాత వాటిలో అంతా కూర్చుని ప్రాణంపున్న ఒప్పందాలక్రింద మాట్లాడ్డం మొదలుపెట్టింది అయితే మనం తన ప్రతిపాదనలు కొన్ని మరకులు పెట్టిచేశాము ఆమరకులు చాలా ముఖ్యమైనవి పాకిస్తాన్ ఆ మరకులను పాలించలేదు కాని ప్రతిపాదనల తప్పనిమ్ము అయినట్లు మాట్లాడుతున్నది అయితే కాశ్మీర్ ప్రజలు, వారినిర్ణయం ఏమిటో స్పష్టంగా ప్రకటించారు. తమఅభిప్రాయం ఏమిటో ఖచ్చితంగా చెప్పేశారు అందులో కాస్త ఎటువంటి అనుమానమూ లేదు"

ఆజాద్ కాశ్మీర్‌లో అధ్వాన్న పరిస్థితి

"మన 9 సంవత్సరాలలో కాశ్మీర్ బ్రహ్మాండంగా అభివృద్ధి పొందింది పరే పాకిస్తాన్ ఆక్రమణలోవున్న కాశ్మీర్‌లో పరిస్థితులు ఎట్లావున్నాయి? అధ్వాన్నంగా వున్నాయి ఘోరంగా వున్నాయి అక్కడ ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఈ రెండు కాశ్మీరులకు పోలికేలేదు అయినా పాకిస్తాన్ భారతదేశంమీద యుద్ధానికి దిగుతానంటున్నది జీహాద్ ప్రారంభిస్తానంటూ గోలచేస్తున్నది ఇటువంటివి ఏమి ప్రారంభమైనా, ఎదుర్కొనడానికి మనం ఎప్పుడూ సిద్ధంగానే వున్నాము కాని కోపంతోగాని, ఆ వేళంతోగాని, ఒక్క తిప్పు అదుగు గూడా వెయ్యము"

పాక్ ప్రధానికి జవాబు

"పాకిస్తాన్ ప్రధాని, ఈముధ్య కాశ్మీరును గురించి మాటలాడాడు కొంచెం అతి తెలివిగా మాటలాడాడు ఆ మాట్లాడిందాన్ని గురించి నేనుఇప్పుడు చర్చ చెయ్యదలచుకోలేదు ఒక్కవిషయం మాత్రం చెప్పదలచుకున్నాను పాకిస్తాన్ మీద

(4వ పేజీ చూడుడు)

కడుపు మాడుతుంటే కాశ్మీర్ సమస్య

పాక్ అధ్యక్షుని ఆవేదన

లాహోరు, మార్చి 2 కాశ్మీర్ సమస్యకన్నా, దేశం ఆహారసమస్య తన్ను మహాబాధిస్తున్నదని, పాక్ అధ్యక్షుడు ఇస్కందర్ మీర్జా పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు

ల్యాల్‌పూర్‌లో ఈయన ఆవిలేఖరులతో మాట్లాడారు ఆ మాటల్లో దేశం పేదదేశంగా ఉన్నదని విలేఖరులు ఆయన్ను జారీంగుదౌర్యం విఫలం అయితే కాశ్మీర్ విషయమైతే ఏమి చేస్తారు? అని ప్రశ్నించారు. సమితి సర్వసభ్య సమావేశం ఏమీ కొయ్యగా పోతే ఏమిచేస్తారు? అని అడిగారు

శ్రీ మీర్జా ఈలా అన్నారు: కాశ్మీర్ సమస్యను గురించి ఆటుపంటి ప్రశ్నలు నన్ను మీరు అడగకూడదు. ఇప్పుడు ఏదో ప్రయత్నం జరుగుతోంది అది ఏమవుతుందో చూద్దాము కొత్తదేశమైన కాశ్మీర్ వ్యవహారం జగ్గం కొట్టిపోయింది.

అనగా ఈసమస్యకన్నా దేశం ఆహారసమస్య నన్ను మహాబాధిస్తున్నది. ఆహారధాన్యాలధరలు పూరికే పెరుగుతున్నాయి బీదవిక్కి అన్నం తినాలంటే, ఈ ధరలు తగ్గేట్లు, పాలుపొడుగునా ఒకవిధంగానే వుంటేట్లు చూడవలసివుంది. దేశంలో ఆహారం కొరతగావుంది అయినా ఈకొరతను మనం తట్టుకోవాలి

ధాన్యాల గిడ్డంగుల కార్పొరేషన్

20 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 1 వ్యవసాయ ధాన్యాల (అభివృద్ధి, గిడ్డంగుల) కార్పొరేషన్ చట్టం నేటినుంచి అమలులోకి వస్తుంది. దీన్ని అనుసరించి నేడు కేంద్ర గిడ్డంగుల కార్పొరేషన్‌ను ప్రారంభిస్తున్నారు

ఈ కార్పొరేషన్‌కు 14 మంది డైరెక్టర్లు వుంటారు దీనికి అధ్యక్షుడుగా కేంద్ర వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ బి ఎన్ ధాబర్ పనిచేస్తారు రిజర్వ్ బ్యాంకు ప్రతినిధులు గా, అనధికారులుగూడా ఇందులో డైరెక్టర్లుగా పనిచేస్తారు ఈ అనధికారులలో కలుగురు, షెడ్యూల్డు బ్యాంకుల తరఫున, సహకార సంఘాల తరఫున, భీమా కార్పొరేషన్ తరఫున, పెట్టుబడి సంస్థల తరఫున, నియమితులు కాగారు

సిద్ధమకరధ్వజము
నరములకు పటుత్వము కండపుష్టి బలమునిచ్చును
స్వర్ణక్షవ్యాదరసము
చిరకాలాజీర్ణములను పోగొట్టును
వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము
గుంటూరు, అలమూరుపోస్టు, తూర్పుగోదావరిజిల్లా
తుడాస్ పబ్లిసిటీ: 2,రత్నన్ బజార్
ఆంధ్రదేశము నందంతటను బ్రాంచులు, ఏజన్సీలు కలవు.

విశాలాక్షి ఫిలిమ్సువారు
సగర్వముగా సమర్పించు ప్రథమ చిత్రము
శకుంతల
తెలుగు & కన్నడము
ఉత్తమ నటీనటులతో
నిర్వహణము:—
విశాలాక్షి ఫిలిమ్సు,
14, తాండవరాయ ముదలి వీధి,
మద్రాసు - 14.

కేంద్ర పోలీసు

విశాఖపట్టణములో పున్న కింగ్ జార్జి హాస్పిటల్ అవరణమునందు, 14-8 57 సాయంత్రము 8 Kలంటకు 1940 మోడలు పెట్రోలుబంకు పడుపబడు షెవర్ లెట్ అంబాసిడర్ కార్ ADV 108 బహిరంగముగా వేలము చేయబడును ఈ వేలము కమిషనరు, టాన్సుపోర్టు, ఆంధ్రప్రదేశ్ వారిచే భాయం చేయ బడనియుండుచుంది. వివరములకు యీ క్రిందివారికి తమ స్వంత అడ్రస్సు గల కవరు పంపి తెలుసుకొనవచ్చును

మూపరిండెంటెంటు,
కింగ్ జార్జి హాస్పిటల్
విశాఖపట్టణము

ఆలిండియా రేడియోలో రెండుసార్లు ప్రసారితమై వేలాది శ్రోతల మానంద పరచిన రేడియో నాటిక

"ఆనంద నిలయమ్"

రచన: గోరాశ్రీ

కాపీ రూపాయి పావలా
వీజంట్లకు 25% కమీషన్

సాగర్ పబ్లికేషన్స్

11, బ్రాడ్వే :. మద్రాసు-1

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

1951 మద్రాసు హిందూమత దర్మాదాయ సంస్థల చట్టము క్రింద ప్రకటన

G O Ms No 186/8-2-57.

క్రింద పేర్కొన్నవి పరిశీలించిన క్రమంలో కృష్ణాజిల్లా, విజయవాడ పౌరులైన "శ్రీ వేణుగోపాల కృష్ణ ధర్మసంస్థ" అని పిలిచే ధర్మాదాయ సంస్థ పరిపాలన క్రమంగా లేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విన్నపాలు వచ్చివుండునవనూ;

పవరు ధర్మాదాయ సంస్థను చక్రముగా పరిపాలించుటం లేదని ప్రభుత్వము నమ్ముటకు తగిన కారణము లున్నందునవనూ,

పవరు ధర్మాదాయ సంస్థ పరిపాలనా శ్రేయస్సుకొరకు, 1951 మద్రాసు హిందూమత దర్మాదాయ సంస్థల చట్టము (మద్రాస్ ఆక్టు XIX ఆఫ్1951) యొక్క అన్ని కమరములన్నూ, పవరు చట్టముక్రింద చేయబడిన నిబంధనలన్నూ, పై సంస్థకు వర్తింపజేయవలసిన అవసరమున్నట్లు ప్రభుత్వం తృప్తిపడి ఉన్నందునవనూ,

పవరు చట్టములోని 3 (1) సెక్షన్ కలన సంక్రమించిన అధికారమునుబట్టి ఆంధ్రప్రదేశ్ గవర్నరు పవరు చట్టములోని అన్ని కమరములన్నూ, దాని కనుగుణించి చేసిన నిబంధనలన్నూ యీ ధర్మాదాయ సంస్థకు పై చట్టములోని కమరములన్నీ, మరియు దాని నమసరించి చేసిన నిబంధనలన్నియు రేపు వర్తించవలయు రాదో 10-6-1957 ఆలోపుగా గాని తెలుపుకొన వలసినదిగా తెలియజేయడమైనది పవరు తేదీలోగా గానీ, లేదా ఆ తేదీని గానీ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, సాంఘిక సంక్షేమ కార్మికశాఖ, హైదరాబాదు వారికి దాఖలైన విజ్ఞప్తులను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆలోచిస్తుంది.

(గవర్నరు ఆజ్ఞతోను)
కె ఎస్ అనంతరామన్
ప్రభుత్వ కార్యదర్శి

హెచ్చరికలు

(1) పవరు ట్రస్టీ మరియు అతని తల్లి పతిరోజూ కి గదు బ్రాహ్మణులకు తోడు సాధు ప్రయోజనకులకు "అన్నప్రసాదము" చేయుట 1931 నుండి పవరు ధర్మాదాయ నిబంధనను పాటించటమను లేదు

(2) అట్టి ఖరారు కానూలు ఏమియును పుచ్చుకోకుండా ధర్మాదాయ నిబంధనలకు వ్యతిరేకముగా పవరు ట్రస్టుకు చెందిన భూమిని, కెంపటి బిల్లును లోపాయికారి సంప్రదింపులు ద్వారా చాల తక్కువ అద్దెలకు యిచ్చుచున్నాడు.

(3) ట్రస్టీ ట్రస్టునుండి నిజముగా వచ్చు ఆదాయమును మరుగుపరచి డిఫెన్సియిల్ ఆదాయమును దుర్వినియోగ పరచుచున్నాడు.

(4) ట్రస్టు పరిపాలనా నిబంధనలకు వ్యతిరేకముగా మిగిలిన ట్రస్టు భవనములను ఏ ఖాతాలోను చేయక తన దగ్గరే అట్టే పెట్టుకొనుటవల్ల, ఆదాయమునొద్ద కాగల వడ్డీని నష్టపరచుచున్నాడు.

(5) 1956 జనవరి ముందుగా జరుగుచున్న లెక్కలు సరిగా బద్రపరచబడ లేదు కాని మచిలీపట్నం హిందూ మతి ధర్మాదాయ ట్రస్టుకు చెందిన స్పెషల్ ఆఫీసరుగారి ఎన్కౌయిరీ అనంతరము ప్రారంభించబడినది

(6) 1955 లో ట్రస్టు భవనమునకు రు 3,000 ఖర్చయి నట్లుగా ఎస్టిమేటు వివరములు, మాస్టర్ రోల్స్, ఓచర్లు లేకుండా చూపించుట చాల వివాదాస్పదముగను కనబడుచున్నవి

ఒక్కటి

మహాపాడ సమస్త చర్మవ్యాధులకు అమోఘ చికిత్స

కావలసినవి వ్రాయండి

జి.వి. రెడ్డి & కో బజార్ భాస్కరాశ్రమము గూడూరు తూర్పుగోదావరిజిల్లా

పొన్నలూరివారి "భాగ్యరేఖ"

భాగ్యరేఖ కెత్రిపోతులా ఉన్న పుడు, దాని తాలూకు అసామి జీవిత రేఖ అష్టవంకరలూ తిరిగితేనే కథ

అది ఎన్ని వంకరలు తిరిగినా ఆ మనిషి గమ్యస్థానం చేరడానికి తోడా ఉండదు కొందరు లక్ష్యసిద్ధికి చిత్త శుద్ధితో, కాయకష్టులా కృషిచేస్తారు మరికొందరు గాలి ఎటుతో వీచే అటు పోతారు అలాటివారిని నుళ్ళి రమణారావు తెన్నేటి కాశీ తాళీయలూ, ఊదృచ్ఛికులూ, అదృష్టాలూనూ.

"భాగ్యరేఖ" చిత్రగాథ ఈ రెండో శాఖ మనుషులది

శ్రీ బి. ఎన్. రెడ్డి తీర్చిదిద్దిన ఈ చిత్రంలో కలం బలం, కాకాబలం కూడా పుష్కలంగా ఉన్నాయి మంచి పాటలూ, నృత్యాలూ ఉన్నాయి

ఈ చిత్రానికి పాలగుమ్మి పద్మరాజు మాటలూ శ్రీ దేవులపల్లి వెంకట కృష్ణశాస్త్రి పాటలూ వ్రాశారు కొసరాజు, ఎరుకోళ్ల ఆదిశేషారెడ్డి తెండు మూడు పాటలు వ్రాశారు

జనున, రామారావు, జానకి, రేలంగి, సూర్యకాంతం, పి. ఎస్ ఆర్, డా॥ గోవిందరాజు సుబ్బారావు, పి హేమలత, కె వి ఎస్ శర్మ, పి శామయ్య, డా॥ శివరామ కృష్ణయ్య, రమణారెడ్డి, అల్లు రామలింగయ్య, మూపరి శర్మ, లక్ష్మీకాంత, కుమారి కళకళ మొదలగువారు పాల్గొన్నారు ఇ వి హరోజ, కాలకృష్ణ, పద్మనాభం నృత్యాలు చేశారు నృత్యదర్శకుడు కంపటి సత్యం ఛాయాగ్రహణ దర్శకుడు వి ఎస్ కొండారెడ్డి

తల్లి తండ్రులనూ, తాతాగారికంగా అదృష్టాన్నీ, తద్వారా సౌభాగ్యాన్నీ పోగొట్టుకొన్న లక్ష్మి కొన్నాళ్ళు పినతండ్రి ఇంట, పినతల్లి కంట నలుసులా పెరుగుతుంది. తరవాత, తాత నీడన పెరిగి పెద్దదవుతుంది మొదటివాయ తుపానుగాలికి, తాత పోతాడు తరవాత ఆమెకూడా బలవన్మరణానికి ఉద్యమిస్తుంది

భాగ్యరేఖ కెత్రిపోతులా ఉంది కాబటి, ఆమె కోటికి పడగెత్తిన ఇంటి కోడలు కావడం తోళ్ళకెచ్చ కాబట్టీ, అదృష్టదేవత, ఒక తప్పిపోయిన చిన్నపిల్ల వేషం వేసుకొచ్చి ఆమెను కౌగిలించుకుంటుంది. లక్ష్మీకాటేశ్వరుడి ఇంట కాలుపెట్టింది సిరిగలవి ఆమెనువరిస్తారు అందవలసిన మూడి పండును ఆమె అందుకుంటే లోగా చాలా కథా, ఇంకో 90 నిముషాలూ (మొత్తం 8 గంటలు) చిత్రికి పెళ్ళి జరుగుతాయి

ఈ సంగతి తెలిసినా, తెర మీద చూడతగిన విధంగా హృదయాన్ని కదిలించే సన్నివేశాలతో, పదునైన మాటలతో, అదను అనిపించని పాటలతో (కొన్ని అత్యంత హృదయంగమమైనవి) బి. ఎస్. రెడ్డి కథను చిత్రించారు.

సంగీత దర్శకుడు పెండ్యాల జాగేంద్రరావు మూడు బాలుగు హిందీ మట్టు ప్రవేశపెట్టినా, పదహారణాల తెనుగుతనంతో పోయినా, అందంగా ఉన్న శక్కని పాటలు జాలువారినవి విని పించారు. కృష్ణశాస్త్రిగారి గేయాలు (నీవీ పాటలు కావు) మంచి రాగం అంత మధురంగా తేలికగా పోయిగా ఉన్నాయి

మూడవపెద్ది సత్యం, రాజా, కె వి మోహన్ రాజు, సుశీల, జిక్కి, పి జానకి, సత్యవతి పేర్లు పాడారు. పోతన పద్యాలు రెండు మూడింటిని సత్యం, సుశీల చాలా పోయిగా పాడారు. పటేటను లందరూ యథోచితంగా తమ భూమికలు నిర్వహించారు జనున, రమణారెడ్డి, నాగభూషణం, డా॥ గోవిందరాజు సుబ్బారావు, కుమారి కళకళల నటన ప్రశంసనీయంగా ఉంది.

15-3-57 తేదీని వెలువడుతుంది

"కరైకేశన్" పత్రిక ద్వారా ఆంధ్రులకు సుపరిచయులైన A. D. పళనిగారి సంపాదకత్వమున

"ప్రేమకళ"

(తెలుగు మాస పత్రిక)

విడిప్రతి 0 8-0
సంవత్సర చందా రు 6-0-0
ఆంధ్రలో సమర్థులైన ఏజెంట్లు కావలెను
డిపాజిట్ పద్ధతిలేదు

—అన్ని వివరములకు—
మేనేజర్, "ప్రేమకళ"
కరపాలుపెట్టె నెం 1182,
మద్రాసు-21

భారత్ క్రాస్ వర్డ్సు

392 నాంగం పోటీ ఫలితం

1 2 3 4 5 6 7 8 9 10 11 12 13 14 15 16 17 18 19 20 21

ఈ నెల గొప్ప బంపర్

రు 50,000 (రూపాయలు యాభై వేలు మాత్రం)

1 వ బహుమతి - మద్రాసు మగింపు 8-3-57 (స్పెషల్ బోనస్ రు 3,000)

తుది బహుమతి - మద్రాసు మగింపు 15-3-57 (బోనస్ మాత్రం)

ప్రతిపోటీ కరెక్టుగా రిపోయేంట్లు కావలెను

భారత్ క్రాస్ వర్డ్సు (ప్రైవేట్) లిమి
పి. బి. నెం 3426, మద్రాసు-3.

క్రీడారంగం:

బాడ్మింటన్ టూర్నమెంటు

ఫైనల్స్‌లో బందరు జట్టు గెలుపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

జగ్గయ్యపేట, మార్చి 1: స్థానిక ఎస్ ఆర్ ఆర్ సోషల్ క్లబ్ యాజమాన్యం క్రింద జరుగుతున్న అఖిల భారత బాల్ బాడ్మింటన్ టూర్నమెంటు ఫైన్స్ ఫైనల్‌లో బందరు చిన్నా మెమోరియల్ జట్టు గెలుపొందారు చిన్నమెమోరియల్ జట్టు (ఎ మన్మథరావు, కె రాజారావు, డి భాస్కరనారాయణ, లవకుమార్, రాము) బందరు ఎస్ ఆర్. మెమోరియల్ జట్టు (అవధాని, లక్ష్మణరావు, పి. సత్యనారాయణ, మహమ్మద్ సయ్యద్, ఎన్ పోతరాజు)ను ఓడించారు

స్కోరు 27-29, 29-8, 29-19, 27-29, 29-12

చిన్నా మెమోరియల్ జట్టు ఈ టూర్నమెంటులో ఫైన్స్ ఛాంపియన్ షిప్ వరుసగా మూడు సంవత్సరాలు గెలుపొందారు అందుచేత శ్రీ చేరు వెంకటకృష్ణారావు ఇచ్చిన కప్పు చిన్నా మెమోరియల్ జట్టుకు శాశ్వతంగా బహూకరించడమైనది

డబుల్స్ ఫైనల్‌లో కూడా బందరు చిన్నా మెమోరియల్ జట్టు గెలుపొందారు చిన్నా మెమోరియల్ జట్టు (లవకుమార్, రాము) మద్రాసు ప్రసాద్ జట్టు (రమణమూర్తి, విశ్వనాథం) ను ఓడించారు.

బహుమతులు పంచిపెట్టడం ముగిసిన తరువాత జనాబ్ మహమ్మద్ ఖాసిం సాహెబ్ క్లారినెట్ వాద్యంతోను, శ్రీమతి చిలకమూరి లక్ష్మీనరసింహం గారి బృందం వారి కళకళ కాలక్షేపంతోను అతిథులను ఆనందింపజేశారు

డేవిస్ కప్ టెన్నిస్

మొదటి రెండుఆటలలో భారతదేశం గెలుపు

మద్రాసు, మార్చి 3: డేవిస్ కప్ టెన్నిస్ టూర్నమెంటు తూర్పుమండలం మొదటిరౌండులో మలయా, భారతదేశాలకు జోటీ నిన్న అపరాహ్నం ప్రారంభమైనది మొదటి రెండు సింగిల్స్ ఆటలలో భారతదేశం గెలుపొందినది డబుల్స్ జోటీ నేడు జరుగుతుంది డేవిస్ కప్ జోటీ భారతదేశంలో జరగడం ఇది మొదటిసారియం

మొదటిసింగిల్స్ ఆటలో జాతీయ ఛాంపియన్ ఆర్ కృష్ణన్ మలయా ఛాంపియన్ ఓంగ్ చూచిని ఓడించారు స్కోరు 6-6, 6-1, 6-3. ఈ ఆట 55 నిముషాలసేపు జరిగినది

రెండవఆటలో కరక్ పూర్ (భారతదేశం) రోంగ్ కిట్ కూన్ (మలయా)ను ఓడించారు స్కోరు 6-2, 6-2, 6-1

కాలికట్ ఫుట్‌బాల్ టూర్నమెంటు

కాలికట్, మార్చి 1 సేక్రడ్ హార్ట్ అమర్స్ మెమోరియల్ ఫుట్ బాల్ టూర్నమెంటు ఫైనల్‌లో నేటి పాయంకాలం వెల్లింగ్టన్ ఎస్ ఆర్ సి జట్టుకు, బెంగుళూరు 515 కమాండో వర్క్‌షాప్ జట్టుకు జరిగినఆట డ్రా అయినది ఉభయపక్షాలు కెరొక గోలుచేశారు.

పోర్ట్ ఎలిజబెత్ క్రికెట్ టెస్టు

పోర్ట్ ఎలిజబెత్, మార్చి 1 ఇంగ్లండు, దక్షిణాఫ్రికాల అయిదవ క్రికెట్ టెస్టు పోటీ నేడు ఇక్కడ ప్రారంభమైనది. దక్షిణాఫ్రికా జట్టు పాయంకాలం ఆటముగిసేసరికి 5 వికెట్లకు 188 పరుగులు చేశారు డట్టియు ఆర్. ఎండియా 68 పరుగులతోను, పి. జాన్ కెవర్ట్ (కాప్టన్) 17 పరుగులతోను ఇంకా బాట్ చేస్తున్నారు.

ఇంగ్లండు జాలర్లు కెయిర్ మూడు వికెట్లు, లోడర్ ఒకటి, లాక్ ఒకటి తీసుకొన్నారు.

శ్రీ పద్మావతి కళాశాల ఆటల పోటీలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

తిరుపతి, ఫిబ్రవరి 28: ఇక్కడి శ్రీ పద్మావతి కళాశాల వార్షిక క్రీడోత్సవం నిన్న జరిగినది బహుమతుల ప్రదాన సందర్భంలో జరిగిన సభకు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు శ్రీ ఎస్. రామానుజరావు అధ్యక్షత వహించారు క్రీడలలో గెలుపొందిన విద్యార్థినులకు డాక్టర్ కె సీతమ్మగారి బహుమతులు పంచిపెట్టారు కళాశాల ప్రధానాధ్యాపకురాలు శ్రీమతి కె కాశేశ్వరిమూర్తి అతిథులకు స్వాగతం ఇచ్చారు శ్రీ సి కె ఆర్ జయరామకృష్ణన్ వార్షిక నివేదిక సమర్పించారు అంతర కళాశాలల ఆటల పోటీలలో ఈ కళాశాల విద్యార్థినులు త్రోబాల్, టెన్నికొయిట్ ఛాంపియన్‌షిప్స్ గెలుపొందారని నివేదికలో ఉదాహరించడమైనది. కుమారి కీలా మిత్రా వందనసమర్పణచేశారు.

పోటీల ఫలితాలు ఈ క్రిందివిధంగా ఉన్నవి

త్రోబాల్ ఎల్లోహౌస్.
బాడ్మింటన్ గ్రీన్‌హౌస్
బాడ్మింటన్ సింగిల్స్: ఎల్లోహౌస్
టెన్నికొయిట్: ఎల్లోహౌస్.
75 మీటర్లు 1. పి స్వర్ణలత 2 ఎస్ మధురం
75 మీటర్లు రోప్ స్కిప్పింగ్ 1. పి నిర్మల 2 ఎస్ మధురం
80 మీటర్లు హర్డిల్స్ 1 పి స్వర్ణలత 2 పి నిర్మల
లాంగ్ జంప్ 1 పి స్వర్ణలత 2 ఎ వెంకటలక్ష్మి
హైజంప్ 1 పి స్వర్ణలత 2 కె సుబ్బలక్ష్మి
షాట్ పుట్ 1 పి స్వర్ణలత 2 ఎ నిర్మల
జావెలిన్ త్రో 1 పి స్వర్ణలత 2 ఎ నిర్మల
డిస్కస్ త్రో 1 పి స్వర్ణలత 2 ఎ నిర్మల
బాల్ త్రో: 1 పి స్వర్ణలత 2 కె పద్మిని
అబ్ స్టకిల్ పందెం: 1 వి ఎస్ ఇందిర ప్రియదర్శిని 2 కె మనుదేవల్లి
4 X 50 మీటర్లు మిడిల్ రిలే 1 బ్లూహౌస్ 2 ఎల్లోహౌస్
ఉపాధ్యాయినుల పోటీ 1. శ్రీమతి వై. పరలక్ష్మి, 2 కుమారి వి పర్వతవర్ధిని
ఛాంపియన్‌షిప్ పి స్వర్ణలత (42 పాయింట్లు)
ఆటలపోటీలలో ఛాంపియన్‌షిప్ ఎల్లోహౌస్ (18 పాయింట్లు)
వ్యాయామక్రీడల ఛాంపియన్‌షిప్ ఎల్లోహౌస్ (65 పాయింట్లు)

రాష్ట్రంలో క్రీడలకు ప్రోత్సాహం

విజయవాడ, ఫిబ్రవరి 28 "ఆంధ్ర రాష్ట్రంలో వ్యాయామక్రీడలకు తగు ప్రోత్సాహం ఇచ్చేటట్లు చేయడానికి క్రీడల అభిమానులు అందరు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని రావలసినదని ఆశిస్తూ ఆంధ్ర ఎమెచ్యూర్ ఎథిలెటిక్ సంఘ గౌరవ కార్యదర్శి శ్రీ వి సూర్యనారాయణ ఒక ప్రకటన చేశారు

ఆయన ప్రకటనలో ఇలా ఉన్నది "ఢిల్లీలోని ఆంధ్రస్పోర్ట్సు క్లబ్ వారు ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్సు కౌన్సిల్ నిర్మాణావశ్యకత గురించి ప్రకటించడం చాలసంతోషం ఇదే విధంగా మా కార్యవర్గం సమావేశంలో 1956 మార్చి 26 వ తేదిని స్పోర్ట్సు కౌన్సిల్ నిర్మాణావశ్యకత గురించి ఒక తీర్మానంచేసి, ప్రభుత్వానికి పంపి ఉన్నాము భాషాప్రయుక్త రాష్ట్రాలు అవతరించిన తరువాత ఇట్టి దానికి పూనుకోవటమని ప్రభుత్వమువారు తెలియపరచి ఉన్నారు భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడి చాలకాలమైనది. అనేక కార్యక్రమములు జరుగి పోతున్నవి అనేక రాష్ట్రములలో రెండవ పంచవర్షప్రణాళిక కాలంలో స్పోర్ట్సుకు కావలసిన కార్యక్రమాలు రూపొందించారు.

"ఆంధ్రప్రదేశ్‌లో ఒకస్పోర్ట్సు కౌన్సిల్ లేదు రెండవ పంచవర్ష ప్రణాళిక కాలానికి అవసరం అయ్యే కార్యక్రమములేదు. స్టేడియమ్ నిర్మాణానికి ఎట్టిప్రతిపత్తిలేదు పైపెచ్చు ఇటువంటి విషయములో మాకూడా ప్రభుత్వము తగు శ్రద్ధ చూపకపోతే భావి పౌరులకు, హరిజనులకు శారీరాభివృద్ధులకు చాల అవ్యాయం చేసిన వారు అవుతారు. కావున రాష్ట్ర ప్రభుత్వము వెంటనే రాష్ట్రములోని వివిధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శుల సమావేశాన్ని ఏర్పరచి, రాష్ట్ర స్పోర్ట్సు కౌన్సిల్ రూపొందించడం చాల అవసరం ఆతరువాత రాష్ట్రంలో స్పోర్ట్సు అభివృద్ధికి కార్యక్రమాలను ఆవశ్యకతను ఏర్పాటు చేయగలదు. రాష్ట్రంలోని వివిధ స్పోర్ట్సు సంఘాలవారు ఇట్టి స్పోర్ట్సు కౌన్సిల్ ఆవశ్యకత తెలియజేస్తూ తమకు తోడికలు తెలియపరచుతూ రాష్ట్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని రావలెను అప్పుడే ప్రభుత్వం దానిపై తగుచర్య తీసుకొనగలదు ఆంధ్ర ప్రదేశ్‌లోని వ్యాయామ క్రీడాభిలాషుల అందరు తమవిషయములో తగు శ్రద్ధ వహించగలరని ఆశిస్తున్నాను"

ఆకాశవాణి

శనివారం, మార్చి 4

హైదరాబాద్
(411 మీటర్లు)

ఉ॥ 6.30 సుప్రభాత్ 7 తెలుగు వా 7-15 కార్యక్రమ వివరణ 7-45 కన్నడ వా 8 ఆంగ్ల వా 8-15 హిందీ వా 8-30 వీణ

మ॥ 12-30 సుగమసంగీత్ 12 50 మరాటీ వా 1 వాద్యగాంధార్, 1-10 శాస్త్రీయ సంగీతం 1-50 తెలుగు వా.

సా॥ 5-30 సుగమసంగీత్ 5-40 స్థానిక ప్రకటనలు 5-45 కర్ణాటక సంగీతం 6 భక్తిసంగీతం 6-15 పాటరంగి 6-30 గ్రామసీమ 7 తెలుగు వా 7-15 గ్రామసీమ 7-30 రామదాసు (రూపకం) 8 ఆంగ్ల వా 9-15 ఉర్దూ వా 9-30 వీణ 10-30 ప్రసార సమాప్తి

విజయవాడ
(357 1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు, 6 40 భక్తిరంజని 7 కె వా 7-15 సంగీత శిక్షణ 7-30 వయోలిన్ 8 ఆం వా

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు 1 గానసుధ 1-30 గీతిమంజరి 1 40 హిం. వా 1-50 కె వా. 2 వీణ 2-10 ఉన్నత పాఠశాలలకు (ఆంగ్లం) 2-40 వీణ 2-50 ప్రాథమిక పాఠశాలలకు

సా॥ 5-30 ఎ లలితాకేశి 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 కె వా 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 భారతవిశరణం (రూపకం) 8-30 వయోలిన్ 9 ఆం వా. 9-15 ఆం ప్రసంగం 9-30 అన్నమాచార్యుల సంకీర్తనలు 10 కేబులు 10-30 ప్రసార సమాప్తి

మద్రాస్ (ఎ)
(819 1, 81 28 మీటర్లు)

ఉ॥ 6-50 స్వాగతం 6-55 కార్యక్రమ వివరణ 7 వాద్యసమ్మేళనం 7-15 కె వా, 7-30 నాదస్వరం

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు 1 మూడర్ నిగస్పీ 1-30 గీతమంజరి, 1-40 హిం. వా 1-50 గీతమాలిక 2 కె వా, 2-10 ఉన్నత పాఠశాలలకు (ఆంగ్లం), 2-40 క్లారినెట్, 2-50 ప్రాథమిక పాఠశాలలకు

సా॥ 5 పాశ్చాత్య సంగీతం 5-30 సుగమ సంగీత్ 6-05 ప్రాంతీయ వా 6-15 పి ఆర్. లక్ష్మీనారాయణరావు, 6-45 కె జానకి 7-15 కె వా 7-30 జంత్ర సమ్మేళనం 7-45 భజన్ 8 కె జానకి 8-30 ఎం కృష్ణమయ్యంగారు 9-15 హిందీ పాఠం, 9-30 వయోలిన్ 10-30 ప్రసార సమాప్తి

మద్రాస్ (బి)
(211 8, 41 32 మీటర్లు)

ఉ॥ 6-50 స్వాగతమ్ 7 తెలుగు వా 7-15 ఉదయగానం 7-30 ఎ వరె 8 ఆంగ్ల వా.

మ॥ 12 కార్మికుల కార్యక్రమము 12-30 మాధ్యమిక పాఠశాలలకు 1 గీతమాలిక 1 30 ఆంగ్ల వా 1-40 గీతమంజరి 1-50 తెలుగు వా 2 గీతమంజరి 2-10 ఎ వరె 2-40 వీణ 2-50 ప్రాథమిక పాఠశాలలకు

సా॥ 5 ఎ వరె 5-50 స్థానిక ప్రకటనలు 6 ఆంగ్ల వా 6-05 ప్రాంతీయ వా 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 కె వా 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 భారతవిశరణం (రూపకం) 8-30 మలయాళ కార్యక్రమం 9 ఆంగ్ల వా 9-15 సుగమ సంగీత్ 9-30 అన్నమాచార్యులు సంకీర్తనలు 10 ఎ వరె 10-30 ప్రసార సమాప్తి

గుడివాడ కళాశాల సప్తమ వార్షికోత్సవం

గుడివాడ, ఫిబ్రవరి 28 కళాశాల సప్తమవార్షికోత్సవము ఫిబ్రవరి 19 తేదీన శ్రీయం ఆర్ పాయి అధ్యక్షతన జరిగింది శ్రీ కె వి చలపతిరావు శ్రీ మధుసూదనరావు, శ్రీ ఆదిరాజు వంకటేశ్వరరావు, వివిధశాఖల కృషి వివరించారు

ప్రిన్సిపాల్ శ్రీ ఎ యస్ శ్యామరాజు కళాశాలపురోభివృద్ధిని సమీక్షించారు రూపాయి బ్యాంకు ఏర్పాటు చేసిన సహకార అర్బన్‌బ్యాంకును అభినందించారు

అధ్యక్షుడు ప్రసంగిస్తూ విద్యార్థులు తమవిజ్ఞానాన్ని గ్రామీణులకు అందజేసి సైతన్యవంతులు కావలయని విజ్ఞప్తి చేశారు (స్వ వి)

ఆంధ్రలో చిన్న రేవుల మరమ్మతు కార్యక్రమం

బందరులో త్వరలో ప్రారంభం: కాకినాడకు మరొక తవ్వోడ

హైదరాబాదు, మార్చి 2 కాకినాడ రేవులో ఇప్పుడున్న పూడిక తవ్వకం యంత్రానికి బదులు మరొక యంత్రాన్ని (డ్రెడ్జరు లేక తవ్వోడ) ఏర్పాటు చేయ్యాలని నౌకాశ్రయ ఉపసంఘం చేసిన సూచనను ప్రభుత్వం ఆలోచిస్తున్నదని తెలుస్తున్నది బందరు రేవులో పూడికతీసేపని త్వరలో ప్రారంభమవుతుంది.

ఆంధ్ర ప్రదేశ్‌లోని చిన్న రేవుల అభివృద్ధికి రెండవ పంచవర్ష ప్రణాళికలో రు 28,10,000 కేటాయించారు బందరు, కాకినాడ రేవులను ఇప్పటికంటే ఉపయోగకరంగా తయారు చేయించేందుకు అవసరమైన పనులు త్వరగా జరిపించే ఉద్దేశంతో మంత్రి శ్రీ మందులు నరసింగరావు ఇటీవలనే మాచి వచ్చారు బందరు, కాకినాడ రేవులతోపాటు కళింగ పట్టణం, భీమునిపట్టణం, నరసాపురం, కృష్ణా పట్టణం రేవులను కూడ చేయించే పథకాలను కూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నది

బందరు రేవు పని త్వరలో ప్రారంభం

బందరు రేవులో పూడిక తీయించేందుకు ప్రభుత్వం తెప్పించిన యంత్రం భాగాలన్నింటినీ ఒక నెలలోగా పనుపూర్తి పనిచేసేటట్లు చూస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి రేవులశాఖ అధికారి శ్రీ ఎట్టీ హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది

బందరు రేవులో పూడిక తీయించే యంత్రంతెచ్చి కొన్ని నెలలయినా, ఇంతవరకూ పని ప్రారంభించనందున వాణిజ్యం దెబ్బతింటోందని ప్రభుత్వానికి వర్తకులు చాలా మంది విన్నవించారు దానిమీదట మర్చంటులశాఖ అధికారికి పైన వివరించిన విధంగా రేవులశాఖ అధికారి హామీ ఇచ్చారు

చిన్న పరిశ్రమలకు ఋణాలు

స్టేట్‌బ్యాంకు ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 28: చిన్న తరహా పరిశ్రమలకు ఋణాలను ఇవ్వటంలో, ఆస్తి హామీని కాకుండా, వస్తువుల ఉత్పత్తి అమ్మకాలలో హామీని ప్రధానంగా తరిగణించటం జరుగుతుందని స్టేట్ బ్యాంకు ప్రకటించింది

హరిజన క్రైస్తవులకు జోసెఫ్ వినతి

విజయవాడ, ఫిబ్రవరి 26: భారత ప్రజలందరూ పరిపూర్ణ స్వాతంత్ర్యాన్నీ, మత స్వాతంత్ర్యాన్నీ కల్పించి, లౌకిక, సాంఘిక వ్యవస్థల పునర్నిర్మాణాని పూనుకున్న కాంగ్రెసు పక్షాన్ని బలపరచవలసిందని రాష్ట్రంలోని హరిజన క్రైస్తవులకు శ్రీ అప్పీ కట్ల జోసెఫ్ (ఆంధ్ర హరిజనక్రైస్తవ సంఘాధ్యక్షుడు) విజ్ఞప్తి చేశారు

పరంగల్లు, మహబూబాబాదు

పరంగల్లు, మార్చి 1 పరంగల్లు లోక్ సభ నియోజక వర్గంలోని ఘనపురం శాసనసభ నియోజక వర్గంలోను, మహబూబాబాదు లోక్ సభ నియోజక వర్గంలోను పెన్నూరు శాసన సభ నియోజక వర్గంలోను నేటి ఉదయం పోలింగు ప్రారంభమైనది నియోజక వర్గాలలో అంతటా వాతావరణం ప్రశాంతంగా ఉన్నది

పోటర్లు మహోత్సాహంతో ఉదయం 6 గంటలనుంచి పోలింగు కేంద్రాలవద్ద బారులుతీర్చి ఉన్నారు ముఖ్యాభ్యర్థులకు నూటికి 25 వంతులకుపైగా ఓట్లు పోల్ అయినవి.

ఘనపురంలో నూటికి 50 వంతులు, పెన్నూరులో 55 వంతులకుపైగా పోల్ అయినవని అంచనా వేస్తున్నారు

పార్లమెంటుకు పోటీ చేస్తున్న కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ పొదెం అలీఖాన్, శ్రీ కేశవరెడ్డి గారలకు మెజారిటీ లభిస్తుందని తెలుస్తున్నది. శాసన సభకు పోటీ చేస్తున్న కాంగ్రెసు అభ్యర్థులకు కూడా పై చేయిగా ఉన్నది. (స్వ. వి)

ఆంధ్ర గురుకుల అధ్యాపక సంఘ పత్రిక

విజయవాడ, ఫిబ్రవరి 27 ఆంధ్ర గురుకుల అధ్యాపక సంఘం అధ్యక్షుడు తెనుగు సంవత్సరాదినుంచీ "గురుకుల వాణి" అనే పేరుతో ఒక మాసపత్రికను ప్రకటిస్తున్నట్లు సంఘ కార్యదర్శి శ్రీ వి. కుటుంబరావు తెల్పారు

పత్రికకు శ్రీ లోకాల చిరంజీవి రావు సంపాదకులుగా వ్యవహరిస్తారు

యంత్రనిర్మాణ కర్మాగారాలు

భారత అమెరికన్ పెట్టుబడిదార్ల చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28 అమెరికన్ పెట్టుబడిదార్లు, భారతీయులైన పెట్టుబడిదార్లు కలిసి, దేశంలో యంత్ర నిర్మాణ కర్మాగారాలను నిర్మించడాన్ని గురించి ఇక్కడ చర్చలు సాగిస్తున్నారు అమెరికా పెట్టుబడిదార్ల ప్రతినిధులు, భారత వాణిజ్యమండలుల ఫెడరేషన్ ప్రతినిధులు యీ చర్చల్లో పాల్గొంటున్నారు

ఈ చర్చలో మన పెట్టుబడిదార్ల తరపున శ్రీ శ్రీరాం, శ్రీ జి ఎం మోడీ, శ్రీ బాబాబి చిత్తార్ సింగ్, శ్రీ భరత్ రాం, శ్రీ వం చల్ రావులు పాల్గొన్నారు

అమెరికాపై పెట్టుబడిదార్ల ప్రతినిధులు, తమ లాభాలు అగ్రతీగా తమకు ముట్టే పద్ధతిలోను, తమ పెట్టుబడికి తగిన ఫలితం తమకు చూపించగల్గితేనూ, పెట్టుబడుల్లు పెట్టగలమని చెప్పారని తెలుస్తున్నది ఈ సందర్భంలో వీరు పన్నుల విధానాన్ని గురించికూడా చర్చించారు ఎందు వల్ల నంటే, ఇవి లాభాలను ఒత్తుతున్నవిగా వున్నాయి ఈ పన్నులు తమ పెట్టుబళ్ళమీద అంతగా పడకూడదని, తమ లాభాలను మొదటి 6 సంవత్సరాలపాటు పన్నులు లేకుండా వదిలిపెట్టాలని వీరు కోరుతున్నారు

అమెరికాలో గూడ



కాతిపాల (ఆస్బెస్టాస్) లో చేసిన దుస్తులు—వీటికి అల్యూమినియం పూత పూస్తారు. వస్త్రం లాగానే కేలికగా ఉంటాయి. వంటికి వేడిని తగలనీయవు.

ఉక్కు కర్మాగారంలో పనిచేసే ఒక వ్యక్తి, ఈ అల్యూమినియం-ఆస్బెస్టాస్ దుస్తులు వేసుకొని, ఉష్ణం, కరిగిన ఇనుము రవ్వలు, వంటివి అంటి బాధించకుండా, సురక్షితంగా పనిచేస్తున్నాడు

అల్యూమినియం - ఆస్బెస్టాస్ దుస్తులు వేసుకొని ఒక వ్యక్తి 1200 ఫారన్‌హీట్ డిగ్రీల వేడిలో—కుర్చీ మాత్రం తగలబడిపోయింది

బెంగాల్‌లో పోలింగ్ ప్రారంభం

పోటీలో ఇద్దరు కేంద్ర మంత్రులు

కలకత్తా, మార్చి 1: పశ్చిమ బెంగాల్‌లో ప్రథమంగా, 17 పార్లమెంటరీ, 35 శాసనసభా నియోజకవర్గాలలో యీ ఉదయం పోలింగ్ ప్రారంభం అయింది

ఇక్కడికి అందిన వార్తలనుబట్టి కేలకొలది వోటర్లు యిప్పటి పోలింగ్‌లో పాల్గొన్నట్లు తెలుస్తున్నది

ఈ నియోజకవర్గాలనుంచి 28 మంది లోక్ సభకు, 45 మంది రాష్ట్ర శాసన సభకు ఎన్నిక కావలసిఉన్నది

గుహ, చాందాల పోటీ

లోక్ సభకు పోటీచేస్తున్న 60 మంది అభ్యర్థులలో యిద్దరు కేంద్రమంత్రులు శ్రీయుతులు అరుణ్ చంద్రగుహ, ఏ కె చాందా ఉన్నారు 45 శాసనసభా స్థానాలకు మొత్తం 145 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు

నగరంలోని పారిశ్రామిక ప్రాంతాలలో పోలింగ్ కేంద్రాలముందు ఓటర్లు బారులుదీర్చి నిలబడ్డారు వీరిలో చాలా మంది నిర్వాసితులు, చిడ్డల తల్లులు గూడా ఉన్నారు

మద్రాసు రాష్ట్రంలో పోలింగు

ముత్తయ్యచెట్టియార్‌కు తీవ్రమైన పోటీ

మద్రాసు, మార్చి 1: మద్రాసు రాష్ట్రంలో గల మొత్తం ఓటర్లలో అయిదోవంతు ఓటర్లు గల 9 జిల్లాలలో 8 మంది లోక్ సభ అభ్యర్థులను, రాష్ట్ర సభకు 40 మంది సభ్యులను ఎన్నుకొనే నిమిత్తం యీరోజు పోలింగులో పాల్గొనటానికి వచ్చారు. [illegible] ఘట్టాలుగా జరుపు ఉన్న ఎన్నికలలో యీరోజు ప్రథమ ఘట్టమై ఉన్నది

కొయంబత్తూరు, మధురజిల్లాలనుంచి మొదట అందిన వార్తలబట్టి అక్కడ పోలింగ్ ప్రారంభంలో చురుకుగా సాగినట్లును పుదుకోట సంస్థానం ప్రాంతాలలో మందకొడిగా ఉన్నట్లు తెలుస్తున్నది

ఈరోజు శివరాత్రి అనూ జాతీయ అవమానంవల్ల మనాభిమానులు తమ అనుస్థానాలలో నిమగ్నులై ఉండినందువలన సంస్థానం ప్రాంతాలలో పోలింగ్ మందంగా ఉంటూ వచ్చింది పట్టణములో పలుకేంద్రాలందు మొదటి రెండుగంటలలో చెరి పందకన్నా ఎక్కువ ఓట్లు పడలేదు

తెనాలిలో మాత్రం పోలింగ్ చాలా చురుకుగా జరిగింది పురుషుల కన్న స్త్రీలు ఎక్కువగా వచ్చి ఓటు చేశారు

ఈదినం జరుగుతున్న ఎన్నికలలో యిద్దరు మంత్రులు శ్రీ కె సుబ్రహ్మణ్యం శ్రీ యం ఎ మాణిక్యవేలు అభ్యర్థులై ఉన్నారు ఈ ప్రథమఘట్టంలో మొత్తం 3కోటి లక్షల ఓటరు ఉన్నారు

పట్టుకోట, తిరుచ్చుంగోడు నియోజకవర్గాలలో లోక్ సభ స్థానాలకు చాలా పోటీ ఉన్నట్లు అనుకొంటున్నారు పట్టుకోటలో ప్రస్తుత పార్లమెంటు సభ్యులు శ్రీ వల్లతరసు (పి యస్. పి) తిరుచ్చుంగోడులో డా॥ పి సుబ్బరాయన్ (కాం) చతుర్ముఖ పోటీని ఎదుర్కొంటున్నారు

కారైకుడిలో రాష్ట్రసభ స్థానానికి అభ్యర్థిగా నిలచిన శ్రీ యం పి ముత్తయ్య చెట్టియార్ (కాం) పి ఆర్. పి అభ్యర్థి శ్రీ పి గణేశన్ మధ్యజరుగుతున్న పోటీ విషయమై రాష్ట్రం మొత్తంపైన అందరూ ఫలితం గురించి ఆసక్తితో ఉన్నారు ఇక్కడ కాంగ్రెసేతర పార్టీలన్నీ ప్రజాసోషలిస్టులు కమ్యూనిస్టులు ముస్లింలీగుపక్షాన శ్రీ గణేశ్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్నాయి ఉదయంనుంచి యిక్కడ పోలింగు చురుకుగా సాగింది

"నెహ్రూ వీరికి నా ఓటివ్వాలి."

అలహాబాదు, ఫిబ్రవరి 28 శ్రీ నెహ్రూ పోటీ చేస్తున్న ఫూల్‌పూర్ ద్విసభ్య నియోజక వర్గంలోని అర్బాసీ పోలింగ్ కేంద్రానికి, యిపాళ ఒక శత వృద్ధుడువచ్చి "నెహ్రూ ఏరీ? ఆయనకు నా ఓటివ్వాలి" అని అక్కడి అధికారులను ప్రశ్నించాడు

శ్రీ నెహ్రూ స్వయంగా రాలేదని ఆయన పెట్టెమాత్రం అక్కడ ఉన్నదనీ అధికారి చెప్పేసరికి, "ఓట్లు తీసుకోటానికి నెహ్రూ వచ్చారని చెప్పారే" అని యీ వృద్ధుడు అన్నాడు తన గ్రామంనుంచి పోలింగ్ కేంద్రానికి గల నాలుగుపర్లాంగుల దూరాన్ని మూడు గంటలసేపు అతి ప్రయాసతో నడిచి, నెహ్రూకు ఓటుయివ్వటానికి వచ్చానని గూడా యితడు చెప్పాడు

అక్కడి పెట్టెలో గవకజోటు చేసే పక్షంలో అది శ్రీ నెహ్రూకే పోతుందని, అక్కడ ఉన్న కాంగ్రెస్ వాదులు ఎంతో నచ్చచెప్పిన మీదట, యీ వృద్ధుడు అతి కష్టంమీద లోపలికి వెళ్ళాడు

నిజామాబాదులోక్ సభ నియోజకవర్గం

పోస్టుద్వారా పంపేఓట్లకు గడువు హెచ్చింపు

హైదరాబాదు, మార్చి 1 నిజామాబాదు పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికసందర్భంలో పోస్టు ద్వారా "వోట్లను" పంపించేవ్యవధిని మార్చి 12వ తేదీ సాయంకాలం అయిదింటివరకూ రాష్ట్రప్రభుత్వ ఎన్నికల నిర్వహణ శాఖ ప్రధానాధికారి పొడిగించారు ఇందుకు అవసరమైన ప్రకటన భారత ప్రభుత్వ గెజెట్‌లోకూడా వెలువడుతుంది

మొదటజరిగిన ప్రకటన ప్రకారమైతే ఈవ్యవధి ఫిబ్రవరి 18 వ తేదితో అంటే ఆజిల్లాలో పోలింగు జరిగిన తేదీకి (ఫిబ్రవరి 25 వ తేదీ) వారం రోజులపూర్వమే పూర్తికావలసింది అయితే పోస్టుద్వారా వోటర్లువోటు కాకితాలను పంపించే సందర్భంలో అవసరమైన ఉద్యోగులను నియమించడంలో కొంచెం ఆలస్యం జరిగింది అందువల్ల ఇప్పుడు ఈవ్యవధిని మార్చి 12 వ తేదివరకూ పొడిగించారు ఈమార్పును గమనించవలసిందిగా నిజామాబాదు పార్లమెంటు నియోజకవర్గంలో పోటీచేస్తున్న కాజీయ పక్షాలను, వోటర్లనూ కోరుతూ రాష్ట్రప్రభుత్వ ఎన్నికల నిర్వహణశాఖ ప్రధానాధికారి ఒకప్రకటన చేశారు ఈ నియోజకవర్గం వోట్లలెక్కింపు ఈనెల 18 వ జరుగుతుంది

రఘురామయ్య విజయానికి తోడ్పాటు

గుంటూరు కార్మికుల నిర్ణయం

గుంటూరు, ఫిబ్రవరి 28 గుంటూరు జనపనార మిల్లు, కార్మికుల సంఘం 24 వ శ్రీ కొమ్మారెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన సమావేశమై, ఈ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కొత్తా రఘురామయ్యను బలపరచడానికి నిశ్చయించినట్లు శ్రీ ఎస్ కె కూపెన్ తెలియపరచుతున్నారు

తెనాలిలో కాంగ్రెసు ప్రచారం

తెనాలి, ఫిబ్రవరి 27 ఇక్కడి బోసు రోడ్డులో కాంగ్రెసు ఎన్నికల కార్యాలయానికి శాసనసభ్యుడు శ్రీ ఆలపాటి వెంకటరామయ్య ప్రారంభోత్సవం జరిపారు. అన్ని వార్డులలోను ఎన్నికల ప్రచారం సాగిస్తూ ఈ నియోజకవర్గంలో పోటీచేస్తున్న కాజీయ అభ్యర్థి శ్రీ ఎస్ జి రంగా విజయానికి కాంగ్రెసు కార్యకర్తలు యావచ్ఛక్తితో కృషిచేస్తున్నారు (స్వ వి)

నెహ్రూ నాయకత్వాన్ని బలపరచండి

హరిజనులకు డా॥ ఎస్. ఆర్. అత్తిలి విన్నతి

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 26 హరిజనులకూ, వెనుకబడిన జాతులవారికి శ్రీ నెహ్రూ నాయకత్వాన కాంగ్రెసు కలిగించిన సదుపాయాలను గుర్తుంచుకుని ఏలూరు, నరసాపురం నియోజకవర్గాల నుంచి కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీ చేస్తున్న శ్రీమతి మాదే వేదకుమారినీ, శ్రీ మాగంటి బాపిసీడునీ బలపరచవలసిందని జిల్లా హరిజన సంక్షేమ సంఘాధ్యక్షుడు డాక్టరు ఎస్ ఆర్. అత్తిలి హరిజనులకు విజ్ఞప్తిచేశారు

కాంగ్రెసు అభ్యర్థులకు మద్దతు

సాలూరు యదుకుల సంఘ నిర్ణయం

శ్రీకాకుళం, ఫిబ్రవరి 27; పార్వతీపురం ద్విసభ్య నియోజకవర్గంనుంచి లోక్ సభకు కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీచేస్తున్న శ్రీయుతులు బి వి గిరి, బి సత్యనారాయణ దొరలనే బలపరచాలని సాలూరుశాఖా యదుకుల సంఘం తీర్మానించింది

ఎన్నికల ప్రచారంకోసం అభ్యర్థు లిరువురూ ఇటీవల సాలూరు వెళ్లినప్పుడు యదుకుల సంఘం వారికి సన్మానం జరిపింది (స్వ వి)

రక్షణ పరిశ్రమలు

ఎన్నికల ప్రచారం

తిరువణ్ణామలై, ఫిబ్రవరి 27 ఇక్కడి పార్లమెంటు నియోజకవర్గంలో పోటీచేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎస్ వి రంగనాథన్ ఈ రోజు ఎన్నికల ప్రచారం సాగించారు

ప్రజలలో ఐకమత్యం లేకపోతే

స్వాతంత్ర్యానికి ముప్పు అని నెహ్రూ హెచ్చరిక

గుర్‌గాం, ఫిబ్రవరి 28 దేశం యొక్క అభివృద్ధికి గాక, స్వాతంత్ర్య సంరక్షణకుగూడా ప్రజలలో ఐకమత్యం అవసరం అని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు ఇచ్చట వివరించారు

దేశం ఐకమత్యం లేకపోతే మనం స్వాతంత్ర్యాన్ని కోల్పోతాము, పూర్వం అట్లాగే కోల్పోయారు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు మనల్ని అట్టి విభేదాలు తెచ్చే మిన్నటివారా పాలించారు అని గూడా ఆయన చెప్పారు.

దేశాన్ని విభజించి, ఐకమత్యాన్ని చెరిచే, ఈ దుష్టశక్తులలో మతిలచ్చి ప్రధానమైనదని ప్రధానమంత్రి అన్నారు ఈ మతిలచ్చిని రెచ్చగొట్టే, బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఈ దేశాన్ని చాలాకాలం పాలించారని చెప్పారు 1857 విప్లవం అనంతరంనుంచి ఈ బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ముస్లింలను మేపడం మొదలుపెట్టారు వారిలో మతిలచ్చిని రేకెత్తించారు కాంగ్రెస్ పుట్టిన దగ్గరనుంచి, వీరి ఈ దుష్టమైన పని ఇంకా జోరుగా సాగింది అయితే కాంగ్రెస్ దేశాన్ని ఏకంచేసి, దేశంలో ఐకమత్యాన్ని పెంపొందించి, శాంతియుతమైన పోరాటాన్ని సాగించి, బ్రిటిష్‌వారిని ఇక్కడినుంచి గెంటివేసింది అని ప్రధానమంత్రి చెప్పారు.

స్వతంత్రులను ఎన్నుకొనడం వ్యర్థం

ఎన్నికలలో నిలబడిన స్వతంత్ర అభ్యర్థులనుగూర్చి మాట్లాడుతూ, వీరి వల్ల అయ్యేపని ఏమీ లేదన్నారు వీరిలో కొందరు తెలివిగలవాళ్లు వుండవచ్చు కొందరు మంచివాళ్లు వుండవచ్చు కాని వీళ్లను స్వతంత్రంగా చేసేది ఏమీ వుండదు అని హెచ్చరించారు

అందర్నీ కాంగ్రెస్‌కు ఓటు చేయవలసిందని కోరారు

చెన్నవరం పోలింగ్ కేంద్రం దగ్ధం

ఒకవ్యక్తి అరెస్టు

విశాఖపట్టణం, ఫిబ్రవరి 27 చోడవరం తాలూకా చెన్నవరంగ్రామంలో ఇటీవల జేపాడ సింహాచలం అనే వ్యక్తి పోలింగ్ బూత్‌ను దగ్ధం చేశాడనే నేరంమీద పోలీసులు అతనిని నిర్బంధించారు

దర్యాప్తు సాగుతోంది. (స్వ వి)

ప్రజాపార్టీ నుంచి రాజీనామా

కాంగ్రెసులో చేరడానికి నిర్ణయం

తెనాలి, ఫిబ్రవరి 27 ప్రస్తుత అంతర్జాతీయ జాతీయ పరిస్థితుల దృష్ట్యా దేశానికి నెహ్రూ నాయకత్వాన్ని, కాంగ్రెసు సంస్థను బలపరచవలసిన అవసరత ఉన్నదని సూచిస్తూ, ప్రజాపార్టీ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి కాంగ్రెసులో చేరడానికి నిశ్చయించుకున్నట్లుగా శాసనసభ్యులు శ్రీ దని కొండయ్య చౌదరి ఈరోజున ప్రకటించారు

నెల్లూరు లోక్ సభ నియోజకవర్గంలోని కందుకూరు శాసనసభ నియోజకవర్గంలోని ఓటర్లను కాంగ్రెసు అభ్యర్థికి బలపరచమని కూడా శ్రీ కొండయ్య చౌదరి విజ్ఞప్తి చేశారు.

శ్రీ కొండయ్య చౌదరి "ప్రజారాజ్యం" పత్రికతో తనకు ఉన్న అన్ని సంబంధాలను త్రెంచుకుంటూ ప్రజాపార్టీ అధ్యక్షులు శ్రీ బత్తెన రామకృష్ణారెడ్డికి ఒక లేఖ వ్రాశారు ఆయన ఇంతవరకు 'ప్రజారాజ్యం' పత్రిక సంపాదకులుగా ఉన్నారు

ఆ లేఖలో ప్రజాపార్టీ క్రిందటి శాసనసభ ఎన్నికల తరువాత కాంగ్రెసులో చేరడం మంచిదని సూచిస్తూ వచ్చినట్లు, పార్టీ తన అభిప్రాయంలో ఏకీభవించనట్లు శ్రీ కొండయ్య చౌదరి సూచించారు "తన ఎన్నికలలో ప్రజాపార్టీ అవలంబించిన వైఖరి కాంగ్రెసులో విభేదాలు ఎక్కువ చేస్తున్నదే కాని తగ్గించడం లేదు. అందువలన ఈ ఎన్నికలలో ప్రజాపార్టీ నిర్ణయాలు సమర్థించలేక, కాంగ్రెసు అభ్యర్థులను బలపరచుతున్నాను" అనికూడా శ్రీ కొండయ్యచౌదరి తెలియపరచారు (స్వవి)

పి. ఎస్. పి. కార్యదర్శి విజ్ఞప్తి

హైదరాబాదు, ఫిబ్రవరి 28. ఇప్పటి ప్రభుత్వానికి బదులు ఇంకకంటే ప్రజాస్వామిక పద్ధతులలో పనిచేసే ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు ఏర్పాటు చేయడానికి వీలుగా ఎన్నికలలో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించవలసిందిగా పరకాల, నరసంపేట నియోజకవర్గాలలోని వోటర్లకు ప్రజాసోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సి కొండయ్య విజ్ఞప్తిచేశారు

"శిల్ప పారిశ్రామికులు కాంగ్రెసును బలపరచాలి"

గుంటూరు, ఫిబ్రవరి 25 దేశానికి శ్రీ నెహ్రూ నాయకత్వన కాంగ్రెసు చేసిన మహత్తర సేవను గుర్తించి రాష్ట్రంలోని శిల్పపారిశ్రామికులంతా తన ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులనే గెలిపించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ శిల్ప పారిశ్రామిక సంఘ కార్యదర్శి శ్రీ ఆంగలకుదిటి వీర బసవాచార్యులు విజ్ఞప్తి చేశారు.

పందలపాక గ్రామంలో టెలిఫోన్ సౌకర్యాలు

హైదరాబాదు, మార్చి 3: కిందటి నెల 30 వ తేదీ మంత్రి తూర్పు గోదావరిజిల్లా పందలపాక గ్రామంలో ప్రజలందరికీ వినియోగపడే (పబ్లిక్ కాల్) టెలిఫోన్‌ను ఏర్పాటు చేశారు రామచంద్రపురంలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజితో దీనిని కలిపారు.

శ్రీ భమిడిపాటి రామేశ్వరరావు షష్టిపూర్తి ఉత్సవం

కాకినాడ, ఫిబ్రవరి 26 ప్రముఖ రచయిత శ్రీ భమిడిపాటి రామేశ్వరరావు షష్టిపూర్తి ఉత్సవం ఫిబ్రవరి నెలలో జరుగుతుందని శ్రీ పి.గిరిరావు వెంకటసుబ్బారావు ప్రకటిస్తున్నారు.

బంగలక్ష్మివారి

సువాసన సబ్బులు: ప్రీతి (చందన) కమనీయమైన సువాసన

టైలెట్ ప్రతివారు ఉపయోగించదగిన స్నానపు సబ్బు

రుజారి మనోహరమైనది

వాషింగ్ సబ్బులు: మిల్‌కైట్ బార్ బట్టలను తెల్లగను, శుభ్రముగాను, మంచుగను

వాషింగ్‌బార్

ది బంగలక్ష్మి సోప్ వర్క్సు ప్రైవేట్ లి॥

7, చౌరంగి రోడ్డు, కలకత్తా-13.

10-3-57 తేది వెలువడుతోంది!

1952 లో రూ 12,000/- హామీ ఇవ్వమని కాసించిన భారత ప్రభుత్వం నేడు మూడో నిర్బంధం తొలగించి తిరిగి పత్రికా ప్రచురణకు అనుమతి నిచ్చింది!!

మీ అభిమాన సంపాదకుడు

A. D. సభాపతిగారి

"కలైనేశన్"

(తెలుగు సినిమా వారపత్రిక)

వెల 0-2-0 సం॥ చందా రూ 7-0-0

ఆంధ్రలో ప్రతిచోటా ఏజెంట్లు కావలెను డిపాజిట్ వద్దలేదు కావలసిన కాపీలకు 25% కమీషన్ మినహాయించుకుని మొత్తం పంపిన వారికి కాపీలు పంపబడుతవి

వివరాలకు

"కలైనేశన్" P B No 1182-Madras-1.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్

హెడ్ ఆఫీసు: కార్నీలీస్ రోడ్డు, మద్రాసు - 1

[illegible]

మూలధనం

అమమడ పొందిన	...	రు. 1 00 00 000
దండా చేయబడిన	...	రు 72 00 000
వెచ్చించబడిన	...	రు 68 00 000
రిజర్వులు & ఇతర నిధులు	...	రు 79 75 000
డిపాజిట్లు (30 6 56)		రు 38 0[illegible] కోట్లు

[illegible]

గంటల పంచాంగం

శ్రీ దుర్ముఖ సం॥ ఫాల్గున శు॥ ద్వితీయ
1957 సం॥ మార్చి 3 ఆదివారం
ఆ॥ ద్వితీయ రా 1-50 ఉ భా శూర్తి
వర్జ్యం 15-48 ల 17-29 వ
శు॥ తృతీయ మార్చి 4 సోమవారం
పో॥ తృతీయ రా 8-31 ఉ భా 7-34
వర్జ్యం 20-39 ల 22-24 వ

ఆంధ్రపత్రిక

ఓదకో యమి యొసరించిన
వరవర యుత్రియము తన మనంబున కగు బా
హాటలకు నవిచేయుటకునికి
వరాయణము వరమధర పథములెల్లన్
(మహాభారతము)

శ్రీ దుర్ముఖ సం॥ ఫాలున శు॥ ద్వితీయ
ఆదివారం

ఇజ్రేల్ నిర్ణయం

ఐక్యరాజ్య సమితి ఫిబ్రవరి 2-వ తేదీ తీర్మానం ప్రకారం అకాబా, గాజా ప్రాంతాలను పూర్తిగా ఖాళీ చేయడానికి ఇజ్రేల్ అంగీకరించినది ఈ ప్రాంతాలనుంచి ఇజ్రేల్ సేనలు వైదొలగిన తరువాత అక్కడ ఏం జరుగుతుందో, అది ఇజ్రేల్‌కు సంబంధించిన వ్యవహారం గాదు. ప్రస్తుతం ఇజ్రేల్ సేనల ఆక్రమణలోవున్న యీ ప్రాంతం ఈజిప్టుకు చెందినదే అన్న విషయంలో తగాదా లేదు ఈ ప్రాంతంపై ఇజ్రేల్‌కు ప్రత్యేక హక్కులు ఏమీ లేవు అన్న విషయంలో అభిప్రాయ భేదాలకు అవకాశంలేదు. కనుకనే యీ ప్రాంతాల పరిపాలన ముందు ఎలా జరుగుతుందీ అనే విషయంలో హామీలు ఇవ్వాలని ఇజ్రేల్ ఎంత పట్టుబట్టినా అమెరికా ప్రభుత్వంగాని, ఐక్యరాజ్యసమితిగాని ఆ వ్యవహారాన్ని విచారణకు కూడా తీసుకోలేదు దురాక్రమణ జరిపిన దేశానికి హామీలు అడిగే హక్కు లేదని అమెరికా అధ్యక్షుడు స్పష్టంచేశారు.

ఇజ్రేల్ ఈ సైనికోపసంహరణకు అంగీకరించడానికి దాదాపు రెండుమాసాల వ్యవధి తీసుకున్నది ఐక్యరాజ్యసమితి సర్వసభ్యసమావేశం సైనికోపసంహరణపై ఆఖరు తీర్మానం చేసిన తరువాత నెల రోజులకు ఇజ్రేల్ ఆ తీర్మానాన్ని అంగీకరించినట్లు ప్రకటించినది ఇంత కాలానికైనా ఇజ్రేల్ వైఖరిలో ఈ మార్పు రావడానికి అమెరికా అధ్యక్షుని దాత్యమే ప్రధానకారణం గాజా, అకాబాలనుంచి ఇజ్రేల్ వైదొలగడానికి సమ్మతించి యుండని పక్షంలో ఐక్యరాజ్య సమితి ఆంక్షల తీర్మానాన్ని అమోదించవలసిన విపత్కరస్థితి ఏర్పడేది ఇజ్రేల్ పై ఆంక్షలను ప్రయోగించడంవల్ల ప్రమాదకరమైనపరిస్థితులు ఏర్పడవచ్చునని సమితి కార్యదర్శి హెచ్చరించారు కాని సైనికోపసంహరణను సాధించడానికి కొన్ని ప్రచార్యలు తీసుకోవలసి ఉంటుందని స్పష్టం చేశారు. ఇజ్రేల్ ఇప్పటికైనా నిర్నిబంధంగా, బేషరతుగా సేనలను ఉపసంహరించుకొనడానికి అంగీకరించడంవల్ల ఒక సంకటస్థితి తొలగిపోయినది

అమెరికా ప్రభుత్వం కూడా ఇజ్రేల్‌కు ఏవిధమైన హామీలు ఇచ్చివుండలేదని విదేశాంగ శాఖా కార్యదర్శి శ్రీ డల్లెస్ స్పష్టంచేశారు. సైనికోపసంహరణకు సమ్మతించిన తరువాత ఇజ్రేల్ ఆ కార్యక్రమాన్ని శీఘ్రంగా, సాఫీగా అమలు చేయడానికి తోడ్పడగలదని, తిరిగి మరొక ప్రతిష్టంభన ఏర్పడదనే ఆశాభావాన్ని భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ కృష్ణమీనన్ వెల్లడించారు.

ఇజ్రేల్ ఐక్యరాజ్య సమితి తీర్మానాన్ని అంగీకరించి, పూర్తిగా అమలు జరిపిన తరువాత, పశ్చిమ ఆసియాకు సంబంధించిన వివిధ సమస్యల పరిష్కారానికి ఉన్నతస్థాయిలో సమితి అధ్వర్యాన సంప్రతింపులు ప్రారంభం కావచ్చును అరబ్ - ఇజ్రేల్ తగాదా పరిష్కారం అయ్యేవరకూ పశ్చిమాసియాలో సుస్థిర శాంతి ఏర్పడేందుకు అవకాశం లేదు. అరబ్-ఇజ్రేల్ సరిహద్దుల సర్దుబాటును సమితి ప్రత్యేకంగా విచారింపవలసివుంటుంది. సంఘర్షణలకు సావకాశం లేనివిధంగా సరిహద్దుల సర్దుబాటు జరుగవలసివుంటుంది

అరబ్ రాజ్యాలు కొంత వరకు పూర్వపువైఖరిని మార్చుకొనవలసివుంటుంది ఇజ్రేల్ రాజ్యం స్థిరపడిపోయినదని, ఆ రాజ్యానికి స్వసిద్ధపడం సాధ్యంగాదని యీ రాజ్యాలు గుర్తించాలి. పాలస్తీనా విభజన పథకాన్ని గడచిన ఏడాది మిది సంవత్సరాల అనుభవంతో పునర్విమర్శించడం అవసరం సూయజ్ కాల్వ విషయంలో బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రేల్‌ల దురాక్రమణ చర్యలతో సంబంధంలేకుండా యీ వ్యవహారాన్ని సమగ్రంగా పరిశీలించడం అవసరం అట్టి పరిశీలనకు ఇజ్రేల్ సత్వర ఉపసంహరణ తోడ్పడగలదు.

ఇజ్రేల్ ప్రకటనపై అరబ్‌ల సందేహం

సహనం చూపమని ఈజిప్టుకు అమెరికా సలహా

న్యూయార్క్, మార్చి 1 ఈజిప్టు భూభాగంనుండి ఇజ్రేల్ సైన్యాలు వైదొలుగుతాయని ఇజ్రేల్ విదేశాంగ మంత్రి శ్రీమతి గోల్డామీర్ ప్రకటనపై భారత అరబ్ రాజ్యాల ప్రతినిధులకు కొన్ని అనుమానాలు కలిగాయి ఈ ఉపసంహరణను చేమరతుగా జరుపుతారో, జరపరో విరికి తెలియడంలేదు శ్రీమతి గోల్డామీర్ ప్రకటనపై సోమవారం వరకూ ఏమీ చెప్పలేని సమితిలోని భారతజక శాశ్వత ప్రతినిధి శ్రీ ఆర్థర్ లాల్ అన్నారు

ఇజ్రేల్ విదేశాంగమంత్రి ప్రకటన తరువాత భారత అమెరికా ఈజిప్టు ప్రతినిధులు మాట్లాడారు అరబ్ రాజ్యాలలో ఒక్క ఈజిప్టు ప్రతినిధి డాక్టర్ ఫాజీ మినహా ఎవ్వరూ మాట్లాడలేదు ఇజ్రేల్ బేషరతుగా వైదొలగాలని సమితి తీర్మానించిందనీ, దీనికి ఎవ్వరూ ఎలాంటి అడ్డుమాట చెప్పలేదనీ గుర్తుచేస్తూ, అకాబా, గాజా ప్రాంతాలపై ఈజిప్టు పూర్వభావాధికారాన్ని సమితి గుర్తించిందని ఈయన మరో మాట హెచ్చరించారు

ఇజ్రేల్ తన సైన్యాలను తక్షణమే, బేషరతుగా ఉపసంహరిస్తుందనే తమ ప్రభుత్వం భావిస్తోందని అమెరికా ప్రతినిధి శ్రీ లాడ్జి ప్రకటించారు సామరస్యపథకంకోసం ఇన్నాళ్ళూ చేసిన ప్రయత్నాల సమయంలో, ఈజిప్టు ఎంతో సహనంగా వ్యవహరించిందనీ, ఇకముందు కూడా ఇలాగే వ్యవహరిస్తుందని విశ్వసిస్తున్నామనీకూడా ఆయన అన్నారు

భారతదేశ శాశ్వత ప్రతినిధి శ్రీ ఆర్థర్ లాల్ ఇజ్రేల్ ప్రకటనను పరిశీలించవలసి ఉన్నదనీ, ఈ ఉపసంహరణ బేషరతుగా జరిగేదీ, లేనిదీ చూడవలసి ఉన్నదనీ, అందువల్ల ఈ విషయమై సోమవారం వరకూ ఏమీ చెప్పలేనని అన్నారు సమితి సమావేశంలో శ్రీ కృష్ణమీనన్ భారత ప్రభుత్వ విధానాన్ని స్థూలంగా వివరించారని గుర్తుచేస్తూ, ఈ పథకాన్ని భారత ప్రతినిధి వర్గం పరిశీలిస్తోందన్నారు

బేషరతుగా వైదొలగితే మంచిదేనని అరబ్ ఊహ

కైరో, మార్చి 1 ఇక్కడ సమావేశం కొనసాగుతున్నాలుగుఅరబ్ రాజ్యాల అధిపతుల సమావేశానికి ఇజ్రేల్ ప్రకటన విషయమూరకటమని అరబ్ రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు ఈ ఉపసంహరణ నిజంగా బేషరతుగా జరిగితే మంచిదేనని వీరు అన్నారు. బహే, ఇజ్రేల్ ప్రకటనపై అరబ్ రాజ్యాలు అధికారపూర్వకంగా ఏమీ వ్యాఖ్యానం చేయలేదు.

ఇజ్రేల్ అంగీకారం

(1 వ పేజీ తరువాయి)

రాజ్యాల నౌకలకూ, ఇజ్రేల్ తన రేవులలో అన్ని పదుపాయాలూ చేస్తుంది"

ప్రముఖ దేశాలు హామీ ఇచ్చాయట

"ఆకాబా అఖాతంలో సమస్త రాజ్యాలనౌకలూ స్వేచ్ఛగా ప్రయాణం చేసే అవకాశం ఉంటుందని ప్రముఖ వాణిజ్య దేశాలు ఇజ్రేల్‌కు వాగ్దానం చేశాయి ఇందుకు ఆనౌకలకు ఇజ్రేల్ కృతజ్ఞత ఆరబ్ రేవులకుగాని, ఇతరతోట్లకుగాని ప్రయాణం చేసే ఆరబ్ రాజ్యాల నౌకలకుగాని, ఇతర ఖోట్లకు గాని ప్రయాణంచేసే ఆరబ్ రాజ్యాల నౌకలకు ఇజ్రేల్ ఎలాంటి అడ్డంకులూ కలుగచేయదు స్వేచ్ఛా నౌకాయానానికి సంబంధించిన హక్కు ప్రపంచమన్నన పొందడానికి చేసే యత్నాలలో ఇతరులతో ఇజ్రేల్ కలుస్తుంది ఈ హక్కుతో సముద్ర యానాలుచేసే తన నౌకలను ఇజ్రేల్ రక్షించుకొంటుంది ఆకాబా అఖాతం, తిరాన్ జల సంధులలో పై హక్కు ప్రకారం ప్రయాణంచేసే ఇజ్రేల్ నౌకలను ఆయుధశక్తితో ఎదుర్కొనడం, ఇజ్రేల్ స్వయం రక్షణ హక్కును ఎదుర్కొనడమేనని, ఇది సమితి ప్రణాళిక 51 వ అంశాన్ని ధిక్కరించడమేనని ఇజ్రేల్ భావిస్తుంది ఇందువల్ల ఈప్రాంతాలలో తమనౌకల స్వేచ్ఛాయానానికి అవసరమైన చర్యలన్నిటినీ ఇజ్రేల్ తీసికొంటుంది. అంతర్జాతీయ న్యాయ సూత్రాల ప్రకారమే ఇజ్రేల్ ఈవిధంగా ప్రకటిస్తోంది ఇతే, ఈ సంఘటనలు కలుగవనే ఇజ్రేల్ ఆశిస్తోంది "అన్నారామె

ఉపసంహరణకు ఐక్ ప్రకటనే కారణం

ఈజిప్టు భూభాగం నుండి ఇజ్రేల్ వైదొలిగితే, సూయజ్ కాలువ, అకాబా అఖాతాలలో ఇజ్రేల్ నౌకల స్వేచ్ఛాయానానికి ఈజిప్టు అభ్యంతరం వేస్తుందని అనుకోరాదని ఫిబ్రవరి 20 వ అమెరికా అధ్యక్షుడు చేసిన బహిరంగ ప్రకటనవల్ల నే, తన సైన్యాలను ఉపసంహరించాలని ఇజ్రేల్ ప్రభుత్వం నిర్ణయించడానికి ముఖ్యకారణమని కూడా ఇజ్రేల్ విదేశాంగమంత్రిస్పష్టం చేశారు

హామీలేమీ ఈయలేదని డలెస్ ప్రకటన

వాషింగ్టన్, మార్చి 1 : గాజా అకాబా ప్రాంతాలనుండి ఇజ్రేల్ సైన్యాలను ఉపసంహరించడంలో, ఆదేశానికి అమెరికా ఎలాంటి వాగ్దానాలనుగాని, హామీలనుగాని ఈయలేదని అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డల్లెస్ అరబ్ రాజ్యాల ప్రతినిధులకు తెలిపారని అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించింది. తమ సైన్యాలను ఉపసంహరిస్తామని ఇజ్రేల్ విదేశాంగ మంత్రి ప్రకటనచేసిన అతి స్వల్ప వ్యవధిలోనే ఈప్రకటన వెలువడింది

అమెరికా, ఇజ్రేల్ దేశాలు ఏవో కొన్ని రహస్య ఒప్పందాలు చేసికొన్నారని కమ్యూనిస్టులు అరబ్ రాజ్యాలలో ప్రచారం చేస్తున్నారనీ, ఇది ఎంతమాత్రం యథార్థం కాదని డలెస్ అన్నారు బేషరతుగా ఇజ్రేల్ తన సైన్యాలను ఉపసంహరించడం సమితి కృషికీ, సమితి సిద్ధాంతాలకు మహత్తర విజయం అన్నారు కూడా

సమితి సేనాధిపతికి హామర్‌షెల్డ్ ఉత్తర్వు

న్యూయార్క్, మార్చి 1 గాజా, అకాబా ప్రాంతాలను అధీనం చేసికొనే విషయాన్ని ఇజ్రేల్ సేనాధిపతితో చేయగానే, సాధ్యమైనంతశీఘ్రంగానాని సంప్రదింపులు జరపమని సమితి సేనాధిపతి శ్రీ బర్న్స్‌కు ఉత్తర్వు పంపానని సమితి సమావేశం ముగిసేముందు కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్ తెలిపారు

శ్రీ హామర్‌షెల్డ్ ఈ విధంగా ప్రకటించిన అనంతరం, సమితి సమావేశాన్ని సోమవారానికి వాయిదా వేసినట్లు అధ్యక్షుడు శ్రీ వాన్ ప్రకటించారు మొదట అనుకొన్నారు కాని అరబ్, ఆసియారాజ్యాల ప్రతినిధులలో చాలామంది ఇజ్రేల్ ప్రకటనను సరిగా పరిశీలించి మాట్లాడవలసి ఉన్నదని తెలిపారు అందువల్ల సమావేశాన్ని సోమవారానికి వాయిదా వేశారు

ఈజిప్టు హెచ్చరిక

శ్రీ హామర్‌షెల్డ్ ప్రకటించగానే, ఈజిప్టు విదేశాంగమంత్రి డాక్టర్ ఫాజీ ఒక విషయాన్ని మరోమారు స్పష్టం చేశారు ఈజిప్టు భూభాగంనుండి ఇజ్రేల్ సైన్యాలు తక్షణం బేషరతుగా వైదొలగాలని సమితి తీర్మానించిందనీ, ఈవిషయానికి అఖాతం కలిగే రీతిని ఎవ్వరూ, ఎక్కడా ఏమీ చెప్పలేదనీ, పైగా గాజాపై ఈజిప్టు ప్రభుత్వ హక్కును ఈ తీర్మానాలు ఎంతమాత్రం కించపరచేదిగా లేవనీ, ఈ తీర్మానానికి అనుగుణంగా మాత్రమే సమితి వ్యవహరించవలసి ఉంటుందనీ అయన హెచ్చరించారు

బొంబాయి మార్కెట్

బొంబాయి, మార్చి 2

నిండి	రు 177-12-0
బంగారం	105-2-0
పసరము	69-0-0

పాశ్చాత్యుల కూటతంత్రాలు

(1 వ పేజీ తరువాయి

భారత ప్రభుత్వం ఏకాదూ ఒప్పుకోదని శ్రీ మీనన్ స్పష్టపరిచారు

గాజాలో సమితిసైన్యానికి ఇప్పుడున్నంతకంటే ఎక్కువ అధికారాలివ్వవచ్చునని సమితిలో కొందరంటున్నారు ఇందుకు భారతప్రభుత్వం ఎంతమాత్రం ఒప్పుకోదని శ్రీ మీనన్ స్పష్టపరిచారు సమితిసైన్యం ఎన్నడూ ఆక్రమణ సైన్యంగా వ్యవహరించడానికి వీలులేదు దురాక్రమణపరుల వద్దనుంచి ఏ ప్రాంతాన్నీ ఈ సైన్యం స్వాధీనం చేసుకొని తన అధీనంలో ఉంచుకోడానికి వీలులేదు

ఈజిప్టు అనుమతితోనే సమితిసైన్యం ఈజిప్టు భూభాగంలో ఎక్కడైనా ఉండడానికి వీలున్నది

మొట్టమొదట జరగవలసిన పని ఏమిటంటే ఇజ్రేల్ ఈజిప్టు భూభాగం నుంచి తరలిపోవాలి

నిర్దోషిపై దోషం ఆరోపించే అలవాటు

దురాక్రమణకు గురైనవారిని దురాక్రమణ పరులని ఆరోపించడం సమితికి అలవాటు అవుతున్నదని శ్రీ మీనన్ అన్నారు.

తమపై దౌర్జన్యం జరుగుతున్నదని ఎవరు సమితికి ఫిర్యాదుచేస్తూ వచ్చినా, వారే చివరికి దురాక్రమణపరులవే నిందారోపణ భరించవలసి వచ్చేలా కనపడుతున్నది

"అలా జరిగినది కనీసం ఒక ఘట్టమైనా మాకు తెలుసు. మళ్ళీ అటువంటిది జరగకూడదని మా కోరిక" అని శ్రీ మీనన్ అన్నారు

(ఇది కాశ్మీరును గురించే అని తెలుస్తూనే వుంది)

సమితి చర్చిస్తున్న విషయం ఈజిప్టుపై జరిగిన దురాక్రమణకు సంబంధించినదే దీనికి ముందున్న పరిస్థితినే తిరిగి నెలకొల్పడానికి దురాక్రమణ జరిపినవారు ఆక్రమించుకొన్న ప్రాంతంనుంచి తప్పుకోడమే ఇప్పుడు జరగవలసిన పని

అమెరికా ఇజ్రేల్ ప్రభుత్వాలు అంగీకారానికి వచ్చిన ఏ పరతులుసైనా ఈజిప్టు నిరాకరించే పక్షంలో సమితి సైన్యంనుంచి భారత పటాలాలను ఉపసంహరిస్తారని దీనికి అర్థమా అని రాయిటర్స్ విలేఖరి భారత ప్రతినిధి వర్గానికి చెందిన ఒకరిని ప్రశ్నించగా శ్రీ మీనన్ ప్రకటన స్పష్టంగా బోధపడుతూనే ఉన్నదనీ వివరించవలసినదేమీ లేదనీ జవాబిచ్చారు

సమితిసైన్యం రెండుంతాలకు లోబడి వ్యవహరిస్తున్నదని మార్చి పోతూడిదని శ్రీ మీనన్ అన్నారు 1 సమితి సైన్యానికి అధికారాలు ఇవ్వగలిగేది ఉపసంహరించేది సమితి ఒక్కటే 2 సమితిసైన్యం ఏ మేరకు ఈజిప్టు రాజ్యాధికారాన్ని గుర్తించి మరీ వ్యవహరించాలి

సమితిసైన్యం అధికారాలను పెంచాలన్నా, తగ్గించాలన్నా ఈ రెండు అంశాలూ లోబడే చెయ్యాలి, అని శ్రీ మీనన్ అన్నారు

యుద్ధవిరామ ఒప్పందాన్ని అమలుజరిపే సైన్యాలను ఉపసంహరించవేళ అవసరాలకు మాత్రమే సమితిసైన్యాన్ని నిర్మించారనే సంగతి మరిచిపోకూడదు

ఇజ్రేలీసేనల ఉపసంహరణ సమస్య పరిష్కారమౌతుందనే ఆశతో తమ స్వదేశప్రయాణం సాగించేస్తూ వచ్చారని శ్రీ మీనన్ చెప్పారు కాని ఆ ఆశ ఫలించలేదు.

కాని భారతప్రభుత్వ అభిప్రాయాన్ని అసందిగ్ధంగా వివరించడం అవసరం అనుకున్నందువల్ల ఇవాళ మాట్లాడుతున్నా రన్నారు.

ప్రస్తుతం సమితి చర్చిస్తున్నది ఈజిప్టుపై దురాక్రమణ సమస్య మాత్రమే, ఇజ్రేల్ ఈజిప్టులమధ్య వివాదాలూ, సమస్యలను కాదు

ప్రస్తుత సమస్యను మూల వివాదాల నుంచి విడగొట్టవచ్చునని చెప్పడం లేదని శ్రీ మీనన్ అన్నారు కాని సమితిచేసే నిర్ణయం మాత్రం దురాక్రమణకు సంబంధించినదే అయుండాలి ఇతర అంశాలకు సంబంధించినంతవరకూ పద్ధతిబాట్లు, ఇంకా ఆలోచనలు అవసరమౌతాయి

ఇజ్రేల్ అమెరికాల మధ్య ఇటీవల జరిగిన సమాలోచనలు, పత్రికల్లో ప్రచురితమైన వార్తలను గురించి శ్రీ మీనన్ ఇలా అన్నారు.

"పరిష్కారం కుదిరిపోతుందనిమనకు హామీలిస్తున్నారు ఈ పరిష్కారం ఏమిటో మందు ఊహించడం సాధ్యపడదని స్పష్టంగా చెప్పేశాన్నాను"

కాని ఈ పరిష్కారం గురించి పోలేదు ఊహాగానాలు ప్రచురితమైనందువల్ల కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డు నివేదికలో వారు ఉటంకించిన కొన్ని అంశాలవల్లా, ఫ్రెంచి ప్రధాని చేసిన ప్రకటనలవల్లా, దురాక్రమణకు గురైనవారి మనస్సులలో కొన్ని సంశయాలు ఉత్పన్నమైనందువల్ల, భారతప్రభుత్వం అభిప్రాయాన్ని స్పష్టంగా వివరించడం అవసరం అని శ్రీ మీనన్ భావిస్తున్నారన్నారు

ఇజ్రేల్ ఈజిప్టుల మధ్య సరిహద్దులు పూర్వ యుద్ధ విరామసంధిలో నిర్ణయమైనవే కాని అవి మారలేదని సమితి గుర్తించాలి సమితి సైన్యాలు కేవలం ఈజిప్టుకు చెందిన భూభాగాన్ని మాత్రమే ఆక్రమించుకొని కూచోవాలనే ప్రసక్తికి తావులేదని అర్థం చేసుకోవాలి అని శ్రీ మీనన్ అన్నారు

గాజాకు సంబంధించిన ఈపరిస్థితిని స్పష్టపరిచిన తరువాత టిరాన్ జలసంధి విషయంలో, "యుద్ధస్థితి" ప్రసక్తిని శ్రీ హామర్‌షెల్డు నివేదికలో తీసుకు వచ్చినందుకు శ్రీ మీనన్ విచారం ప్రకటించారు.

పూర్వయుద్ధవిరామ సంధిని తుంగలో తొక్కి చదివిచూసినా "యుద్ధస్థితి" అనేమాట అందులోకనపడలేదన్నారు

ఇజ్రేల్ ఈజిప్టులు పరస్పర విరోధాలతో దుర్ప్రవర్తనలకు దిగేపక్షంలో అప్పుడు అది యుద్ధస్థితికి సంబంధించిన విషయం అనుకోవచ్చు

కాని అంతదూరం పోకుండా, ఈజిప్టు ఇతరులకు సవ్యంగా కనపడని చర్యలకు దిగినట్లయితే, అంతమాత్రంతో అది యుద్ధస్థితి అనడం పొరపాటు.

టిరాన్ జలసంధిలో నిరాక్షేపణ కరమైన నౌకారవాణా గురించి న్యాయశాస్త్రరీత్యా వివాదం ఉన్నదని శ్రీ హామర్‌షెల్డ్ నివేదికలో అనడంతో, అటువంటి వివాదం ఉన్నదో లేదో నిర్ణయించవలసిన సమితి హక్కును కార్యదర్శే స్వయంగా చలాయిస్తున్నారనుకోవాలి, అని శ్రీ మీనన్ విమర్శించారు

మీనన్ లండన్ ప్రయాణం

న్యూయార్క్, మార్చి 1: భారతి మంత్రి, సమితిలో ముఖ్య భారతి ప్రతినిధి అయిన శ్రీ వి కృష్ణమీనన్ ఇవాళ న్యూయార్క్‌నుంచి లండన్ మీదుగా స్వదేశానికి ప్రయాణమై బయలుదేరారు

శ్రీ మీనన్ లండన్‌లో బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్‌ను రేపు ఉదయం కలుసుకోగలరని విలేకరులతో చెప్పారు.

కాశ్మీర్ సమస్య

బ్రిటిష్ ప్రధానితో చర్చలు

లండన్, మార్చి 1 బ్రిటిష్ భారతదేశ వ్యవహారాలను గురించీ, కాశ్మీరు సమస్య సందర్భంలో బ్రిటన్ పట్ల భారతదేశంలో ఏర్పడిన అభిప్రాయాలను గురించీ, ఇటీవలనే ఢిల్లీనుంచి వెళ్ళిన బ్రిటిష్ హైకమిషనరు శ్రీ మాక్లీన్ మాక్డోనాల్డ్ ఇవాళ బ్రిటిష్ ప్రధాన మంత్రి శ్రీ మాక్మిలన్‌కు నివేదించారు

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ ఫిరోజ్ ఖాన్ నూన్ బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్, విదేశాంగ మంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్‌లను విడివిడిగా కలుసుకుని కాశ్మీరు సమస్యను గురించి ఇతర అంతర్జాతీయ సమస్యలను గురించీ మాట్లాడారు

పాక్ భారత లీనం వద్దు

(1 వ పేజీ తరువాయి)

మనకు ఎటువంటి దురభిప్రాయం లేదు ఎటువంటి దురాశలేదు ఆదేశం మీద మనం ఎన్నడూ దాడిచెయ్యం అక్కడ జరుగుతున్నది ఏమిటో, అందరికళ్లకు కనిపిస్తూనేవుంది ఇక్కడ మనదేశం అభివృద్ధిపోసం నిరంతర కృషిచేస్తున్నాము మనబలాన్ని ధనాన్ని, పంచవర్ష ప్రణాళికలను జయప్రదం చేసుకోడానికి వినియోగిస్తున్నాము సమాజ వికాస కార్యక్రమాలను అమలుపరుచుకుంటున్నాము ఇటువంటి పరిస్థితిలో యుద్ధాన్ని గురించి పిచ్చివాడుగాని ఆలోచించడు యుద్ధానికి, అభివృద్ధికి, పూర్తిగా చుక్కెదురు అవికలిసి పడవు"

మనవైఖరేమిటో ప్రపంచానికితెలుసు

"పాకిస్తాన్‌తో మనకు కాశ్మీర్‌ను గురించి, కాల్వనీళ్ళను గురించి కొన్ని తగాదాలు వున్నాయి ఈ తగాదాలలో మనవైఖరి, అభిప్రాయం, విధానం, ఎమిటో ప్రపంచం అంతకూ, స్పష్టంగా తెలియజేశాము. ఇక ఇంగులో అర్థాలకు తావులేదు"

పాకిస్తాన్ నిర్మాణానికి ఆమోదించాము

"మనం, అన్ని దేశాలతోను సహవాసం చెయ్యడం విధానంగా పెట్టుకున్నాము పాకిస్తాన్ పట్లకూడా మన విధానం అదే అందువల్లనే అఖండభారత నిర్మాణాలు చెయ్యడం తగదు అది పట్టి పీచ్చి నిర్మాణాలు అందులో పాకిస్తాన్‌కు తప్పనుకు ఏమీ లాభంలేదు భారతదేశం పాకిస్తాన్‌మీద దాడి చెయ్యడానికి చూస్తున్నదనీ, ఈ నిరాధారాలను పట్టుకొని, వాళ్లు ప్రచారం చేస్తున్నారు పాకిస్తాన్ నిర్మాణానికి అంగీకరించి, ఇప్పుడు దాన్ని నాశనం చెయ్యడానికి భారతదేశం ప్రయత్నిస్తున్నదని చెబుతున్నారు పాకిస్తాన్ నిర్మాణానికి మనం అంగీకరించాము సంతోషంతో అంగీకరించామని అనకుగాని, కష్టంతో మీద అంగీకరించాము దేశంలో అంతర్యుద్ధం రాకుండా చెయ్యడానికి దాన్ని అంగీకరించాము దేశం స్వాతంత్ర్యం కోసం, ఈ బలిని అంగీకరించాము

కొరవితో తలగోక్కోడమే

పాకిస్తానుకు ఆమోదించకుండా, బ్రిటన్‌కు ఈ దేశంనుంచి వెళ్లగొట్టడం, పెద్ద కష్టమైనపని ఏమీకాదు కాని పాకిస్తాన్ నిర్మాణానికి ఆమోదించకపోతే, దేశం అంతర్యుద్ధంలోపడి దెబ్బతినిపోయేది అందుచేతనే దేశ విభజనకు ఆమోదించాము మన అందరి ఆమోదంతోనే పాకిస్తాన్ ఏర్పడింది ఇప్పుడు దాన్ని కాదనడం, కూలిపని కెచ్చుకొని తలను గోక్కోడంగా వుంటుంది

ఏదో సందర్భం వచ్చి, పాకిస్తాన్ భారతదేశంలో తిరిగి కలిసే పరిస్థితి ఏర్పడ్డాదాన్ని, మనం కలుపుకోము ఇదంతా సాధ్యమై పోతుంది.

రాష్ట్రసభలకు నెగ్గిన అభ్యర్థులు

రాష్ట్రం	స్థానాలు	కాం,	కమ్యూ	పీ ఎస్ పీ	జనసం	సో	స్వ	ఇతరులు	మొత్తం
ఆంధ్రప్రదేశ్	301	151	18	1	—	—	2	31	198
అస్సాం	108	17	2	2	—	—	4	2	27
బీహారు	330	2	—	1	—	—	—	—	3
బొంబాయి	396	6	—	—	—	—	1	—	7
కేరళ	126	—	—	1	—	—	1	—	2
మధ్యప్రదేశ్	288	57	—	2	2	8	4	8	71
మద్రాసు	205	8	—	—	—	—	—	—	8
మైసూరు	208	14	—	—	—	—	1	—	15
ఒరిస్సా	140	1	—	—	—	—	—	2	3
పంజాబు	154	27	2	1	1	—	2	—	33
రాజస్థాన్	176	12	—	—	—	—	—	—	12
ఉత్తరప్రదేశ్	430	26	—	2	—	—	6	—	34
బెంగాల్	238	—	—	—	—	—	—	—	—

ఆంధ్రప్రదేశ్‌లో పోలింగు

చాలాచోట్ల ఓటర్లలో స్త్రీలే ఎక్కువ

బందరు

బందరు శాసనసభ నియోజకవర్గంలో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలు ఇవాళ సమాప్తమయ్యాయి మొత్తం ఓటర్లలో దాదాపు నూటికి 55 మంది ఓటింగులో పాల్గొన్నారు ఈ రోజు మధ్యాహ్నం ముఖ్యంగా స్త్రీలు ఎక్కువమంది ఓట్లు వేశారు తెప్పతు పేర్లతో వచ్చి ఓటింగులో పాల్గొన్న కొందరు వ్యక్తులను అధికారులు గుర్తించి పోలీసులకు అప్పగించారు కాంగ్రెసు కార్యకర్తలు కొందరు గుడివాడనుంచి వచ్చి వివిధ పోలింగు ప్రాంతాలదగ్గర హాజరయ్యారు పట్టణంలో ఇంచుమించు దుకాణాలన్నీ మూసివేశారు పోలయిన ఓట్లలో అధిక భాగం కాంగ్రెసు అభ్యర్థికే లభించినట్టు తెలుస్తోంది

నూజివీడు

విజయవాడ పార్లమెంటు స్థానానికి నూజివీడు శాసనసభ నియోజకవర్గంలో జరుగుతున్న పోలింగు ప్రశాంతంగా సాగిపోతోంది పోలింగు ప్రారంభ దశలో కొద్ది మందికొడిగా ఉన్నప్పటికీ తరువాతి కొంతసేపటికి నూటికి 50 ఓట్లు పడేరని తెలుస్తోంది కాంగ్రెసు అభ్యర్థికి ఎక్కువ ఓట్లు పడ్డాయని భావిస్తున్నారు

గుంటూరు

గుంటూరు లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ కొత్తి రఘురామయ్య ఆయన ప్రత్యర్థి శ్రీ ఎస్ బి ఎల్ నరసింహంకంటే అత్యధిక సంఖ్య ఓట్లు సంపాదించారని తెలుస్తోంది మంగళగిరి శాసనసభ నియోజకవర్గంలో గుంటూరు లోక్‌సభ స్థానానికి ప్రారంభమైన ఎన్నికలు ఉదయం మందంగా సాగాయి పదిగంటల తరువాత మాత్రం జనం బారులుతీరి పోలింగుకేంద్రాలనుండు చేరి ఓట్లు వేశారు. ముఖ్యంగా స్త్రీలు ఎక్కువమంది ఓటింగులో పాల్గొన్నారు. కమ్యూనిస్టులకు ఇక్కడా, పత్తేపల్లి శాసనసభ నియోజక వర్గంలోను కూడా పరిస్థితులు ప్రోత్సాహకరంగా లేవని తెలుస్తోంది ఇంతవరకూ దాదాపు నూటికి 65 మంది ఓటర్లు ఓటింగులో పాల్గొన్నారు. నంబూరు, మంగళగిరి, పెదవడ్లపూడి, నూతక్కి మొదలైన కేంద్రాలలోను, చిర్రావూరు మరెంపూడి గ్రామాలలోను కాంగ్రెసు అభ్యర్థికి అత్యధిక వోట్లు లభించాయని భావిస్తున్నారు

పింగోలు

పింగోలు పార్లమెంటు స్థానానికి అద్దంకి ప్రాంతంలో ఈ రోజు ఎన్నికలు ప్రారంభమయ్యాయి పోలింగు చురుకుగానూ ప్రశాంతంగానూ జరిగింది మొత్తం ఓటర్లలో నూటికి 50, 60 మంది ఓటింగులో పాల్గొన్నారు పురుషులకంటే స్త్రీలే ఎక్కువమంది ఓట్లు వేశారు. దుద్దుకూరు ప్రాంతంలో మాత్రం ఉదయం పోలింగు మందకొడిగా సాగింది. మధ్యాహ్నం మళ్లీ చురుకుగానే ఉన్నది. పోలైనఓట్లలో ఎక్కువభాగం కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వారపరెడ్డికే లభించాయని తెలుస్తోంది నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థికీ కమ్యూనిస్టు అభ్యర్థికీ ముఖాముఖి పోటీ జరుగుతోంది.

మార్కాపురం

మార్కాపురం పార్లమెంటు స్థానానికి గురజాల, మార్కాపురం శాసనసభ నియోజకవర్గాలలో

ఆంధ్ర పత్రిక
సారస్వతానుబంధం

1957 సం॥ మార్చి 3-వ తేదీ ఆదివారం



తమిళనాటకరంగ పితామహ శ్రీ సంబంధం ముదలియారుకు గతవారం మద్రాసురాష్ట్ర సంగీత నాటక సంఘం సత్కారం చేశారు గవర్నరు శ్రీ ఎ జె జాన్ అధ్యక్షోపన్యాసం ఇస్తున్నారు. వారి ప్రక్కన కూర్చుని ఉన్న వృద్ధులు శ్రీ ముదలియారు.

హిందూ ధర్మశాస్త్ర క్రోడీకరణ:

దత్తస్వీకార, మనోవర్తి చట్టాల పరిశీలన

శ్రీ ఎ. రఘుపతిరావు

ఈ శాసనము యావద్భారత దేశమున (జమ్మూ - కాశ్మీర దేశము తప్ప)- 31-12-1956 నుండి అమలులోనికి వచ్చినది. ఈ శాసనముతో హిందూ ధర్మశాస్త్ర క్రోడీకరణము పూర్తి అయినది. అట్టి ప్రయత్నములో ఇది నాలుగవ ఘట్టము. హిందూ వివాహ చట్టము 18-5-1955 నుండియు, హిందూ వారసత్వ చట్టము 17-6 1956 నుండియు, హిందూ మైనారిటీ-గార్డియన్ షిప్ చట్టము 25-8-1956 నుండియు అమలులోనికి వచ్చినవి.

ఇది అమలులోనికి వచ్చిన తేదీ నుండియు, దత్తస్వీకారము, శాసనములో నుదహరింపబడిన పద్ధతి ప్రకారము జరుపవలెను. ఆ తేదీకి ముందు జరిగిన దత్తస్వీకారములకు ఈ చట్టము వర్తించదు. అట్టివి చెల్లునా, చెల్లవా అనునవియములను నిర్ణయించుటలో కూడ ఈ శాసన నిబంధనలు వర్తించవు. పిల్లవానిగానిగాని, ఆడపిల్లనుగాని దత్తుచేసుకొనవచ్చును.

దత్తస్వీకారము చేయువాడు, ఇచ్చువారు, అట్లుచేయుటకు తగిన హక్కు కలిగియుండవలెను.

దత్తస్వీకారము చేయువారు బుద్ధి కుశలత కలవారై వుండవలెను. మైనరు అయి ఉండకూడదు. వారు భార్య అనుమతిని ముందుగా పొందవలెను. కాని ఆమె మతిచెడినను, హిందూ మతము వదలినను, సన్యాసిని అయినను, అట్టి అనుమతి అవసరము లేదు. ఇద్దరుకాని మరెందరుగాని భార్యలున్న యెడల, అందరి అనుమతీ కావలెను.

స్త్రీ, దత్తస్వీకారము చేయునెడల, బుద్ధికుశలతకలిగియు, మైనరు కాకుండాను ఉండవలెను. వితంతువు, అవివాహితయు, విడాకులు పొందినదియు, భర్త సన్యాసాశ్రమము స్వీకరించినను, లేక, హిందూమతము వీడినను, పిచ్చివాడైననూ, దత్తస్వీకారము చేయవచ్చును. ఎవరి అధికారమునూ వారలు పొందనవసరము లేదు.

జనో తల్లిదండ్రులు, గార్డియను మాత్రమే దత్తువీయ అర్హులు. తండ్రి బ్రతికివుండగా, తల్లి అనుమతితో దత్తు నీయవలెను. తండ్రిలేనిఎడలను, హిందూ మతము వీడినను, పిచ్చివాడైననూ, తల్లి ఇవ్వవచ్చును. తల్లితండ్రులు లేనిచో, వారిచే విల్లునామాద్వారా నియమింపబడిన, లేక, కోర్టువారిచే నిర్ణయింపబడిన, గార్డియను, ముందుగా జిల్లా కోర్టువారి అనుమతిపొంది దత్తు నియవలెను. కోర్టువారు, దత్తుబోవువారికి క్షేమ, లాభకరము లున్నయెడలను వారి అగును ఒకరికన్న ఎక్కువమంది భార్యలున్న యెడల, ప్రథమ భార్యా అట్టి తల్లిగాను, మిగిలినవారు సవతి తల్లులుగను నుందురు. భార్యా మరణించిన పురుషుడు గాని, బ్రహ్మచారి గాని, దత్తస్వీకారము చేసినయెడల, దరిమిలా వివాహము చేసుకొన్నచో, ఆమె సవతితల్లిగా మాత్రమే పరిగణింపబడును. వితంతువు గాని, బ్రహ్మచారిణిగాని దత్తస్వీకారము చేసిన యెడల దరిమిలా వివాహమాడినయెడల, ఆమె భర్త సవతి తండ్రిగా మాత్రమే పరిగణింపబడును.

సక్రమమైన దత్తు జరిగిన తరువాత, దత్తు తల్లి తండ్రులుగాని, దత్తు వెళ్ళిన వారుగాని మరి ఇతరులెవ్వరైనా గాని, దత్తును రద్దుచేయించుటకు వీలు లేదు.

దత్తస్వీకారము జరిగినట్లుగా, ఏ దస్తావేజు అయినను వ్రాయబడి దత్తు ఇచ్చువారు, పుచ్చుకొనువారలచే సంతకములు చేయబడి, రిజిస్టరు అయినయెడల, అటువంటి దస్తావేజు దత్తతను రుజువుచేయుటకై కోర్టులో దాఖలు చేసిన యెడల, ఈ చట్టము ప్రకారము, దత్తత సక్రమముగా జరిగినట్లుగా (—దీనిని, ఎదటి పక్షమువారు అట్లు జరుగలేదని నిరూపించువరకూ)—కోర్టు వారు భావించవలెను. ఇది చాలా ముఖ్యమైన విషయము.

దత్తత విషయములో ఎవరైనను ప్రతిఫలమును స్వీకరించుటగాని, లేక అట్లు స్వీకరించుటకు అగ్రిమెంటు వ్రాసుకొనుటగాని చేసినఎడల, అట్టి వారు 6 మాసములవరకూ జైలుశిక్షగాని, జుల్మానాగాని, లేక రెండుగాని అనుభవించవలసివచ్చును.

మనోవర్తి

ఒక స్త్రీ, తన వివాహము, ఈ చట్టమునకు పూర్వము జరిగినా లేక దరిమిలా జరిగినా, కొన్ని పరిస్థితులలో, భర్తవద్దనుండి మనోవర్తిని పొందుటకును, ప్రత్యేక నివాసమేర్పరుచుకొనుటకును అర్హురాలు. సరియైన కారణము లేనిదే, ఆమె అనుమతి లేకయే, ఆమె ఇష్టమునకు వ్యతిరేకముగా భర్త ఆమెను వదలివేసినను, బుద్ధిపూర్వకముగా ఆమెను సరిగా చూడక నిర్లక్ష్యముగా నున్ననూ, భర్తతో కాపురము చేయుటలో, అతనివల్ల తనకు హాని కలుగునని ఉద్దేశ్యము ఆమెకు ఏర్పడునట్లుగా, అతడు క్రూరముగా ప్రవర్తించుచున్ననూ, తీవ్రమైన ఘట్టు వ్యాధితో అతడు బాధపడుచున్ననూ, మరొక భార్య ఉన్ననూ, వివాహసమయములో వ్యభిచారిణిని తీసుకొనివచ్చి ఉంచినను, లేక సహజముగా ఆమెతో నివశించుచున్ననూ, భర్త అన్యమతస్థుడైననూ, ప్రత్యేకముగా నివశించుటకు తగిన ఇతర కారణమేదైనా ఉన్ననూ, హక్కుకలుగును ప్రత్యేకనివాసమును, మనోవర్తిని కోరుటకు హక్కురాలు. కాని ఆమె పతితే అయినను (unchaste), లేక, హిందూ మతము వీడినను అట్టి హక్కు నశించును.

వితంతువుఅయిన కోడలు, మామగారినుండి మనోవర్తిని కోరవచ్చును. ఆమెకు తన తాలూకుగాని, భర్త తాలూకుగాని ఆస్తి లేనిఎడలను, ఆమె సంతానము, ఆమెను పోషింపలేని పరిస్థితులలో నున్నఎడలను, మామగారికి జాయింటు ఆస్తిలో భాగము వచ్చి ఆమెకు రానిఎడలను, ఆమె పునర్వివాహము చేసుకొనినిఎడలను, మాత్రమే, అట్లు కోరుటకు హక్కురాలు. ఒక స్త్రీ కాని, పురుషుడు కాని, తమ జీవిత కాలములో, తమ తల్లితండ్రులను, సవతితల్లిని, అక్రమ, సక్రమ సంతానమును, పోషింపవలసిన బాధ్యత వారిపైనగలదు. చనిపోయినవారి వారసులు, చనిపోయినవారి తల్లిని, తండ్రిని, వితంతువును, కుమారుని, మనుమని, మనుమరాలిని, అవివాహ కుమార్తెను, చనిపోయిన కొడుకుకు పున్న అవివాహ కుమార్తెను, వితంతుకోడలను, చనిపోయిన మనుమని భార్యను, మైనరు అక్రమ సంతానమును, మొదలువారిని వారసత్వరీత్యా వచ్చిన ఆస్తులనుండి, వాటి విలువనుబట్టి, పోషింపవలెను.

పిల్లలకు, వయోవృద్ధులైన తల్లితండ్రులకు, కోర్టువారు, మనోవర్తి ఏర్పాటు చేయుటలో, పార్టీల హోదా నుబట్టియు, వారి అవసర కోరికలను బట్టియు, వారికున్న సొంత ఆస్తిపాస్తులను, వాటివల్ల వచ్చు ఆదాయమును బట్టియు, ఈ చట్టము ప్రకారము మనోవర్తి కోరగలవారి సంఖ్యనుబట్టియు, నిర్ధారణ చేయవలెను. అట్లుచేయుటలో కోర్టువారికి సర్వాధికారము గలదు.

మనోవర్తి కోరు ఇతరులకు, మనోవర్తి ఏర్పాటుచేయుటలో, కోరువారు, చనిపోయినవారి నికర ఆస్తిని, వీరి ఉభయులకున్న సంబంధ బాంధవ్యములను, వారిఅవసరములను, వగైరా విషయములనుబట్టి, ఏర్పాటు చేయవలెను.

మనోవర్తి కోరువారు హిందువుగా వుండవలెను. పరిస్థితుల మార్పులను అనుసరించి మనోవర్తి మొత్తమును మార్చవచ్చును. చనిపోయినవారు చేసిన ఋణములు, మనోవర్తి దారుల హక్కుల కన్న ఎక్కువ ప్రాముఖ్యత వహించును.

మనోవర్తి హక్కు ఆస్తిపై "ప్రథమ చార్జీగా" వుండవలెననిన, చనిపోయిన వారి విల్లుద్వారా గాని, కోర్టు డిక్రీ ప్రకారము గాని, ఎగ్రిమెంటు ప్రకారముగా గాని, మాత్రమే, ఏర్పాటు చేయవలెను.

మనోవర్తి హక్కుగల ఆస్తి, అన్యాక్రాంతముగాని లేక విక్రయము చేయబడినఎడల ట్రాన్సుఫరు పొందినవారి అటువంటి మనోవర్తి హక్కు కలదని, ట్రాన్సఫరుకు పూర్వమే తెలిసిన ఎడల, ప్రతిఫలము లేని ట్రాన్సఫరు అయినచో, అట్టి హక్కును వారిపై అమలు జరుపవచ్చును.

1946 సంవత్సరములో అమలులోనికి వచ్చిన "హిందూ వివాహ స్త్రీల ప్రత్యేక నివాస, మనోవర్తి చట్టము" రద్దు చేయబడినది.

సరళ సంస్కృతం

పాఠము 9

క్రియలు

1

	ఏకవచనము	బహువచనము
ప్ర	(సః) ఆగచ్ఛతి=వచ్చుచున్నాడు	(తే) ఆగచ్ఛన్తి
మ	(త్వమ్) ఆగచ్ఛసి	(యూయమ్) ఆగచ్ఛథ
ఉ	(అహమ్) ఆగచ్ఛామి	(వయమ్) ఆగచ్ఛామః

2

	(సః) కరోతి=చేయుచున్నాడు	(తే) కుర్వన్తి
	(త్వమ్) కరోషి	(యూయమ్) కురుథ
	(అహమ్) కరోమి	(వయమ్) కుర్మః

3

	(సః) పతతి=పడుచున్నాడు	(తే) పతన్తి
	(త్వమ్) పతసి	(యూయమ్) పతథ
	(అహమ్) పతామి	(వయమ్) పతామః

4

	(సః) ధావతి=ఉరుకుచున్నాడు	(తే) ధావన్తి
	(త్వమ్) ధావసి	(యూయమ్) ధావథ
	(అహమ్) ధావామి	(వయమ్) ధావామః

5

	(సః) లిఖతి=వ్రాయుచున్నాడు	(తే) లిఖన్తి
	(త్వమ్) లిఖసి	(యూయమ్) లిఖథ
	(అహమ్) లిఖామి	(వయమ్) లిఖామః

6

	(సః) ఖాదతి=తినుచున్నాడు.	(తే) ఖాదన్తి
	(త్వమ్) ఖాదసి	(యూయమ్) ఖాదథ
	(అహమ్) ఖాదామి	(వయమ్) ఖాదామః

7

	(సః) తిష్ఠతి=కూర్చుంటున్నాడు	(తే) తిష్ఠన్తి
	(త్వమ్) తిష్ఠసి	(యూయమ్) తిష్ఠథ
	(అహమ్) తిష్ఠామి	(వయమ్) తిష్ఠామః

8

	(సః) అస్తి=ఉంటున్నాడు	(తే) సన్తి
	(త్వమ్) అసి	(యూయమ్) స్థ
	(అహమ్) అస్మి	(వయమ్) స్మః

9

	(సః) భవతి=ఉంటున్నాడు	(తే) భవన్తి
	(త్వమ్) భవసి	(యూయమ్) భవథ
	(అహమ్) భవామి	(వయమ్) భవామః

సూచన —సంస్కృతభాషలో క్రియలకు ధాతువులని కూడ పేరు గలదు. వెనుకటి ధాతువుల ననుసరించి పై వానికి తెలుగున అర్థములు వ్రాసికొనుడు. ఈ భాషలో ద్వివచనము కూడ కలదు. రాబోవు పాఠములలో క్రమముగా ద్వివచన ప్రయోగములనుగూర్చి కూడ తెలిసికొనగలరు—

[సంస్కృత పరిషత్తు నిర్వహిస్తున్న పరీక్షలకోసం భారతీయ విద్యాభవన్ ప్రచురించిన పాఠాలకు అనుగుణంగా శ్రీ తొయ్యేటి భానుమూర్తి, శ్రీ నుదురుపాటి వెంకటరమణ శర్మ (సంయుక్త కార్యదర్శులు-ఆంధ్రప్రదేశ విద్యాపరిషత్తు సూర్యారావుపేట, విజయవాడ-2) వ్రాసిన పాఠాలు]

హైదరాబాదు వివేకవర్ధని కళాశాలలో గతవారం జరిగిన ఆంధ్ర సంగీత మహాసభకు శ్రీ ఓ పుల్లారెడ్డి ప్రారంభోత్సవం చేశారు



గ్రంథ పఠనం

ఎందరో సోమావధానుల్లు- అందరికీ వందనాలు!

సోమావధానులు సంస్కృతం కలిసిన తెలుగు మాట్లాడుడు వేడనేకులు ఇంగ్లీషు కలిసిన తెలుగు (తెలుగు కలిసిన ఇంగ్లీషు) వాడుతూ ఉంటారు. భాషాల దోషంమూలంగా అలాటి భాష పుట్టుకొస్తుందనాలి. అనలు సోమావధానుల వచనామృతంచదువుతే నకిలీ సోమావధానుల్ల ముచ్చట బోధపడ్తుంది.

సోమావధానులు ఒకగృహస్థు (అంటే ఇల్లుగలవాడు?) మరి ఆయనగారికి "మనయింటిలో పట్టునకు మహాలక్ష్మి సమానలక్ష, గంగాభాగీరథీసమానలక్ష ధేదమున్నమాట వాణెనిని పడిగూడదు ఆ! వాఘటములో బ్రాణమున్నంతవర కానిష్ఠమాత్రము నిల్పుకొనగలను అట్లు పైన ప్రవహ్మస్త్రీలు గంగాభాగీరథీ సమానలైనసరే, గంగాభాగీరథీసమానలు సౌభాగ్యవతులైనను సరే"—అనేదే ముఖ్యవుతం.

సోమావధానులుగారి వచనామృతం అతిచిత్రమైనది. వారు అరుసున్నాలతో పాటు అచ్ఛంశం మాట్లాడగలగడమే గాక, "సంకల్పచ్ఛర్థి" (అనగా సంకల్ప సిద్ధి!) గల కర్మ ప్రధాని.

నేటి రాజకీయవాదులు, పండితులు నాగరికులు (నాగరికులు?) ఇంగ్లీషు ముక్కను వాడేస్తున్నంత అవలీలగా, అర్థరహితంగా, సంస్కృతాన్ని వాడేసేయగల ఘటం సోమావధానులు మరీ విడమర్చి చెప్పాలంటే సోమావధానులుగారు వచ్చి, నేటి నాగరికులలో తన అంశను వ్యాప్తం చేసుకున్నాడు అనాలి.

సోమావధానులుగారు 'సర్కసు' శబ్దానికి అర్థం చెప్పమనగా, ఇలా చెప్పారు: శబ్ద సంబంధమైన రహస్యమొక్కటి చెప్పెదవినుము. కరినశబ్దమేదైనను సరే, సంస్కృతమని నిశ్చయింపవలసినది ఒక్కటే మాత్రము. దీనికి తిరుగు లేదు.

"కఠిన శబ్దమో, బేకఠిన శబ్దమో! శబ్దాలు ఇంగ్లీషులో తప్ప తెలుగులో ఎక్కడేడిశాయి" అంటారు నేటి నాగరికులు.

అయితే సోమావధానులుగారు చివరకు ఆ 'సర్కసు' ను 'తిరకాసు' అన్నారు. అదూటే నేటి ఆంగ్లమానస పుత్రులకు 'మంత్రం' రాజకీయవాదులు, విద్వాంసులు, పట్టాలు ఎరిగిన పల్లెటూరివారు, నాగరికులు, ఈసోమావధానులుగారి చరిత్రను తప్పక చదవాలని విన్నపం. వీలుంటేనే!

ఎందుకంటే - సోమావధానులుగారు చదవరు. సర్కసు వేడుకల వివరాలు వేసిన పెద్దకాగితాలను చూసి, సోమావధానులుగారు, "కాగితంపు గొప్ప మరి వరియొద్దనైన జెప్పుము గాని, నాయొద్ద మాత్రము చెప్పకేమి! ఈ దిక్కుమాలిన కాగితాలలో గ్రంథాలు చేయుటచేతనే సదాచారమునకు జరుపునకు దూరమని యతీర శ్రీకారమునే (అక్షరస్వీకారం!) పరిత్యజించినాన్న కాగితము మీదిది జరుపుటకు నేనంగీరింపను నా ఘటముండగా నట్టి కార్యభిననము (అకార్యకరణం!) జరుగకూడదు" అని సెలవిచ్చారు.

ఆయన వంశం "ఒక్కటి మాత్రమీ కర్మభూమి కంతకును మేటి కిరీటములవలె నిలిచియున్నది"

ఎందుకంటే ఆయన కర్మవిషయం వచ్చినప్పుడు, రాజకీయ వాదిలాగా హోదాదాడులాగా నిర్దాక్షిణ్యంగా ప్రవర్తించగలడట్ట "మాయింటి యేర్పాటు వేరు అది చక్కగా - శుద్ధముగా, శుచిగా, ఎక్కడికక్కడకు దగినయంగుతో, చిన్నకు చిన్నకాకుండ, పెద్దకు పెద్దకాకుండ గట్టించినాను దానిలో నగ్నిహోత్రగృహము వేరు - స్నానపు గదివేరు - పాయఖ్చిత్తాది మీ మాంసములు (ప్రాయశ్చిత్తాది మీ మాంస!) వచ్చినప్పుడు ధర్మశాస్త్రమను చదువకుండ శ్రద్ధాంత పూర్వ భక్ష్యములు (సిద్ధాంత పూర్వపక్షములు!) చేయుట కొక పావడి - ఇంకేగాక - పదిమంది పిల్లలుగలవాడను గదా! ఎక్కడ కష్టములు వచ్చునో మానవ వికృతి (వ్రకృతి!) గదా యని ప్రహించి — ఏమో, ఎటు పోయి ఎటువచ్చునో యని రోగగృహం మెట్టకట్టి యింటికి గొంతదూరమునుగా గట్టించినాను — పిల్లలకేమి, పెద్దలకేమి! మాలో జన్న పెద్ద తాత్పర్యములు (తారతమ్యాలు!) లేవు. ఇదిగాక — ఇంటికి నలుమూలల కోడంత్రం, నలుగురాడుపడుచు లున్నారా? వీరిలో నెవరికైన దలనెక్కుట సిద్ధించునెడల నా పరామర్శంపుదినములలో తలదాచుకొనుటకుగాను, బ్రచ్ఛన్నముగ గూరుచుండి చీకాపులేకుండ సావకాశముగా నోదార్పు మాటలు వినుటకుగాను, నెనమండ్రకు నెనిమిది చిన్నకొట్టులును, నెవరిపేరుమీదుగా వారికి - దరువాత దగవులేకుండ — గట్టించినాను"

[అందరకు సొక్కసారికే వైధవ్యము వచ్చునా' అని అడగ్గా 'జంషు మరణములని (సంఘమరణాలంట!) వినలేదా' అని అవధానులుగారి ప్రశ్న]

సోమావధానులుగారి గృహస్తుహోదా అది — దానికొక సిద్ధాంతంకూడా చేసిపెట్టారు. మామిడితోరణము కట్టుకొనుట కెవ్వరైన నిల్లిచ్చెదరుగాని, దర్భశయ్య కెవరైన నిచ్చెదరా?

అదీ 'గృహస్తు' పద్ధతి అంటే. సోమావధానులుగారు ఎంత దొడ్డ గృహస్తో ఇంకా చూడండి.

వారు ఇలా సెలవిచ్చినాక మాయింటి దానికి మాంగళ్యవ్యత్యత్తి (విచ్ఛిత్తి కాబోలు!) లేదని మా తండ్రిగారు సెలవిచ్చినారు అది నా చేతిమీదుగా జెల్లవలసినదే. అత్యద్భుతవంతులరాలు. ఆమెకు పరామర్శపు గది లేక పోయినప్పటికినీ, దానికి ప్రతినిధిగ మరియొక పంజీలో పేరొక చిన్నకొట్టు కట్టించియే యుంచినానుగాని యుంటేతప్ప మాత్ర మూరకుండతేదు. మనుష్యులు బుద్ధులు కేవలము చపలము అంటు లో స్త్రీలబుద్ధులు పొత్తిగా జపలములు. ఇంతికాలము నాభార్య నాతో గాత్రమను చేకిపడి గదా ఇకముందు మాత్ర మెందులకు జేయదు అని ధైర్యముగానుండుట కవకాశము లేదు. ఏమో! ఉన్నట్లేయుండి చల్లచల్లగ మాయింటిది యిట్లు విడిచి లేచిపోగూడదా? (నిజంగానే ఆమె వెళ్ళింది-సర్కసు చూడడానికి!) దొంగలువచ్చి ఎత్తుకొని పోగూడదా? (నిజంగానే - ఆమె దోడ తప్పిపోయింది!) అందు కొరకొక పాక - దొడ్డిలో గోంచెము దూరము గ - వేయించి దాని కొక చిన్న తలుపు తాళంపుటంగు చేయించినాను. ఇక నిశ్చింత ఆవిడ యట్టె పైకి గాలుపెట్టు

(6 వ పుట చూడుడు)

నోటికి రుచికరమైనది.

బి టి వనస్పతి, "ఏ" విటమిను కలిగియుండునట్లు శ్రేష్ఠమగు స్వచ్ఛమైన శాకా సంబంధమగు మానెల నుండి తయారు కావింపబడినది. చేతితో తాకబడక సీలుకావింపబడిన డబ్బాలలో అందజేయబడును కాబట్టి ఎట్టి చెడుపు, కలితీ ఉండదు.

వంటలకు వాడడం ప్రారంభించండి

బ్రహ్మప్ప తవనప్పనవర్ ప్రైవేట్ లిమిటెడ్.
దావనగిరి (మైసూరు స్టేట్)

ఆంధ్రపత్రిక
సచిత్ర వారపత్రిక

6-3-57 బుధవారం | 60 పేజీలు వెల 4 అణాలు

ఈ వారం మధ్య పుటలలో:

"చూడామణి"

[ప్రాచీనగాథ]

★

కయా సైసా నాంది (వ్యంగ్య రచన)	శ్రీకంఠం కృష్ణమూర్తి
గారాబం (కథ)	మాగాపు సత్యానందరావు
పెరపేరిన పరోపకారం (కథ)	జమ్మి సుశీలారాణి
పెరుగుబాటు (కథ)	వి ఎస్ అవధాని
రాధారాణి (కథ)	ఆర్ వి జి కృష్ణమూర్తి
అపరబుద్ధి	డిటెక్టివ్ సీరియల్
గడుత్కారి దారి (నాటిక)	సుబ్బారావుశాస్త్రి
నీలి తెరలు	సీరియల్ నాటిక
బురుగు, చిమ్నీల పరుగు	బొమ్మలకథ సీరియల్
కీర్తి, అపకీర్తి (కథ)	పాలంకి వెంకటరామచంద్రమూర్తి
పెద్దపులా, చిన్నపులా	పనితాలోకం

ఇంకా 'వజ్రాలు - మన్మకాలు,' న్యూఢిల్లీ లేఖ, సినిమా, బాలసాహితి వగైరా

గాలియూతగ్రంథకర్తగారి
యోగచూర్ణం (REGD.)
అత్యద్భుత నిదర్శక అహారము

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మొదలగు వారిచే గాలియూత యోగియని కొనియాడబడినట్టియు, డాక్టర్ ఎస్. రాధాకృష్ణయ్య ప్రభృతులచేత శ్లాఘింపబడిన "గాలియూత" గ్రంథమును రచించిన యోగి యస్. వి. ఆచార్య గారిచే యోగశాస్త్ర రీత్యా తయారు చేయబడిన ప్రాచీన యోగీశ్వరులు ఆరోగ్యమునకు, బలమునకు, దీర్ఘాయుర్దాయమునకు వాడుచూ వచ్చిన అత్యధిక పోషక పదార్థములతో నిండియున్న ఆహారవిశేషము మీ ఆరోగ్యము బలము లేమి కారణమువల్ల నశించినప్పటికి దీనిని సేవించుట వలన మరల మీరు బలారోగ్యములను పొందవచ్చును

వి. మల్లిఖార్జునరావుగారు, అప్పన్నపాలెంనుండి ఇట్లు వ్రాయుచున్నారు "అయ్యా మీ యోగచూర్ణం వాడుటవల్ల నాకున్న అజీర్ణం పగలే రాత్రి మొండి వ్యాధులు నశించి పరిశుభ్రమైన రక్తము కలిగినది"

40 రోజుల ప్యాకెట్టు రు 4/-లు 20 రోజు॥ ప్యా॥ రు 2-4-0 పోస్టేజి ప్యాకింగు రు 1-4-0 "గాలియూత" గ్రంథం వెల రు 2/-లు పోస్టేజి 1 1-0 అణా రు 6/ లకు తగ్గకుండా ఒకేడజా ఆర్డరు ఇచ్చువారికి పోస్టేజి యిచ్చాం "దివ్యమూర్ఛాలు" కేటలాగుకు వ్రాయుడు

యోగి. యస్. వి. ఆచార్య
సింగరాయకొండసెర్జాపురము

ఏ జంట్లు కావలయును
డబ్బు సంపాదనకు ప్రతివారికి సదవకాశము వివరములకు ఈ దిగువ వారికి వ్రాయుడు - India Button Co, Bara Bazar, Calcutta 7

శూలహారిణి
పరిణామ శూలలకు లేకడుపునొప్పులకు ప్రసిద్ధిగాంచిన దివ్యౌషధము పైవ్యాధి ఎన్ని సంవత్సరముల నుంచి యున్నను, యెంత సోడావుప్పు సేవించి యున్నను, ఏ వయస్సులో యున్నను గ్యారంటీగా శాశ్వతముగా నివారణ చేయబడును అపకేడు అవసరము లేదు
15 రోజుల మందు ఖరీదు రు 20/- ముందుగా రు 8/- అడ్వాన్సుపంపాలి
అనుభవ వైద్యశాల
నెల్లూరు
బ్రాంచి:- 177 గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు - 1

AT LESS THAN HALF PRICE
ONLY FOR 15 DAYS MORE
ALL WATCHES MADE BY
FAMOUS FACTORIES
EACH GTD. 10 YEARS
FREE—One Wrist Watch on purchase of 3 Wrist Watches at a time one Pocket Watch on 2 Wrist Watches & one Fountain pen on purchase of one Wrist Watch.



POCKET WATCH 24/ 13/-
REDIUM POCKET WATCH 32/ 15/-
GERMANY TIME PEACE 32/ 15/
SUPERIOR ALARM 36/ 17/



NO 994 SIZE 9¾"
21 JLS WATER PROOF CHROME 80/ 39/-
21 JEWELS " ROLD GOLD 86/ 42/-
15 JEWELS WATER PROOF 75/ 38/-
NO 995 SIZE 8¾"
21 JLS. WATER PROOF CHROME 88/ 42/-
21 JEWELS " ROLD GOLD 95/ 45/-
17 JEWELS WATER PROOF 78/ 37/-
NO 996 SIZE 7¾"
15 JEWELS ROLD GOLD 73/ 35/-
15 JEWELS " 10 MICRONS 75/ 38/-
NO 500 SIZE 7¾"
15 JEWELS ROLD GOLD 75/ 36/-
15 JEWELS " 10 MICRONS 80/ 39/-
NO 196 SIZE 10½"
5 JEWELS ROLD GOLD 50/ 24/-
15 JEWELS ROLD GOLD 68/ 32/-
PIONEER WATCH Co.
POST BOX NO 1142 CALCUTTA

కథానిక

దూరదృష్టి

శ్రీ ఓగేటి శివరామకృష్ణ

ఆ వుదయం ఏడున్నర గంటలవేళ కాలకృత్యాలు పూర్తి కావించుకొని, కాఫీసేవించి తనగదిలోకిపోతున్న వెంకటరాయుడి తండ్రి వెంకట్రాయనింగారు, "ఒక మాట" — అంటూ తమ గదిలోకి చేరి చేయెత్తి పిలవారు

పదిహేడు సంవత్సరాల పడుచు కుఱ్ఱవాడు, వెంకటరాయుడు, తండ్రిగారి గదిలో ప్రవేశించి, "ఏం నాయనగారూ"-అన్నాడు! "ఆ"—వెంకట్రాయనింగారు చిన్నగా సకిలించి, "నిన్న మనం చూచివచ్చిన సంబంధంపై నీ అభిప్రాయం ఏమిటి? అంగీకరించాం కనుక తొందులాలు పుచ్చుకోటానికి సాధ్యమైనంత త్వరలో తరలి రాగలమంటూ—మేం ఉత్తరం వ్రాద్దామనుకుంటున్నాం"—అన్నారు! వెంకటరాయుడి వదనం వెలవెలబోయింది! తండ్రిగారు ఆవిధంగా అంటారని కూడా అతడు ఇంత క్రితం వూహించి వుండలేదు అతడు చాలా సేపటివరకూ యేమీ మాటాడలేదు

"ఏమయ్యా ఏమంటావ్?"—వెంకట్రాయనింగారు రెట్టించారు —ఇంతవరకూ తండ్రిమాటలకు యెదురుపల్కని వెంకటరాయుడు తలదించుకొని "ఈ సందర్భంలో మీరు మమ్మల్ని క్షమించాలి నాన్నగారూ! ఆ స్పోటకమచ్చల పిల్లను మేం వివాహం చేసుకోలేం! పైగా ఆరోగ్యవతటకూడా!"— అన్నాడు! — వెంకట్రాయనింగారు కుమారుని నివంకచిత్రంగా చూసి, స్పోటకపు మచ్చలపిల్లా? ఏం మాటలయ్యా అని? సాకళ్ళకు ఆ అమ్మాయి లక్ష్మీదేవిలా లోచిందిగా ఆమె యెంత అదృష్టవంతురాలో నీకేం తెలుసురా? అయిదువందల యెకరాలకు హక్కుదారుడైన గజపతిరాయనింగారి ఏకైక పుత్రిక, రాయనింగారికి యీమె తప్ప మరి వేరు సంతానమే లేదు! ఆసంగతి నీకు తెలుసా?—అంటూంటే, తెలుసున్నట్లుగా వెంకటరాయుడు తలనూపాడు

"ఇక ఆరోగ్యం సంగతి మనుషులు మయిపుట్టినతర్వాత రోగాలు రాకుండా వుంటాయా? పోకుండా వుంటాయా?"

"అవునునుకోండి"—వెంకటరాయుడు ఏలాగో అన్నాడు!

"మరయితే యికనేం-ఆ అమ్మాయి అయిదు వందల యెకరాలతో మన ఇంటికి వస్తుంది అంతకంటే కలసివచ్చే అదృష్టం యేం వుంటుంది కనుక?—వెంకట రాయనింగారు విరక్తదృష్టితో మాట్లాడుతూంటే, కుమారుడు వాటిని మరో విధంగా అర్థచేసుకొని "అయితే నాన్నగారూ! ఆస్థికోసం—అనాకారి అనారోగ్యవతి అయిన ఆ అమ్మాయిని మేం వివాహం చేసుకోవాలా"—అని ఆయనవంక జాలిగా చూశాడు రాయనింగారు నవ్వుతూ ఆ మాటలు మేం అనం కానీ ఆ అమ్మాయిముఖంమీద పుచ్చులున్నంత మాత్రాన ఆనాకారి అవుతుందంటే—మేంయేకీభవించలేం ఆమచ్చలు కొద్దిగా ఆమె అందాన్ని పాడుచేశాయి ఏమైనా—పెండ్లిచేసుకోనేది అమ్మాయి అందంచూచా గుణాలను చూచా? అమ్మాయి గుణాలుచాలా మంచివట బోలెడులక్షి కలిసివస్తూంది అందాన్ని కొరక్కుతినం కదా"— అంటూంటే వెంకటరాయుడు "నాయనగారు యీ విధంగా—పిల్లను చూచి కూడా మాట్లాడుతారని మేం యింతవరకూ తలబోయలేదు ఈ మాటలు మీ హృదయంనుంచి వస్తున్నాయని మేం వప్పుకోం మీ వెనకయెవరోవుండి అనిపిస్తున్నట్లుగా మాకుతోస్తూంది ఆస్థి మనకు మాత్రం లేదా నాయనగారూ? ఈ ఆస్థి అనుభవించటానికి, తినివంతమంది జనం అయినా-మనకుటుంబంలో లేరే! అటువంటప్పుడు ఆస్థిమీద ఆశపెట్టుకొని - ఆ అనాకారి పిల్లను ఆపస్కీరించుకుంటూ మేం పెండ్లిచేసుకొని - అమెకు అన్యాయం చేయమంటారా? మనసుఖభోగాలకు - మన ఆస్థిచాలదూ? వివాహానికి మనస్సు ప్రధానమని - ఆ మనస్సు అంగీకరించనప్పుడు- బలవంతపెట్టకూడదనీ విజ్ఞానులైన మీకు తెలుసు అటువంటి మీరే యీవిధంగా మాట్లాడుతున్నారంటే - మీ అభ్యాయికి మీరు చెసేఅపకారం మరే మయినా వుంటుందా?" - అని వెంకటరాయుడు వుద్రేకంతో అన్నాడు!

వెంకట్రాయనింగారి కళ్లు యెందుకో చమర్చాయి ఆయన వాటిని తుండుతో వత్తుకుంటూ "నీబాధ మేం గుర్తించాం పోటకపు మచ్చులుగల, అనారోగ్యవతియైన ఆ అమ్మాయిని వివాహం మీకు చేయటం మాకూ సుతిలమాయిష్టం లేదు కానీ మేం కేలుబొమ్మలం ప్రయోజకత్వం మాలో లేదు ప్రయోజకులైన వారిమాటలే మేం నీతో మనవి చేసుకున్నాం ఆయన యిష్టప్రకారం మేమూ నువ్వూ నడచి తీరాలి"- అంటూంటే వెంకటరాయుడికి అసలు పరిస్థితి అర్థమయింది.

గజపతిరాయనింగారి పోటకపు మచ్చల - అనారోగ్యవతియైన కుమార్తెను తాను పెండ్లిచేసుకోవాలనే తలంపు తండ్రిగారికి మహమ్మారిగా లేదు ఆయన తండ్రీ, తమ తాతగారయిన నారాయణింగారి వుద్దేశమది! మూడు కాళ్ళ ముసలియై ఆయన ప్రస్తుతం మంచాన్ని అంటిపెట్టుకొని వుంటున్నా పట్టుదలమాత్రం ఆయన్నింకా వదలలేదు తమ మాటప్రకారం జరిగి తీరాలి అంటారాయన నిజానికి గజపతి రాయనింగారి కుమార్తెను తాత నారాయణింగారు చూడలేదు కూడా! కానీ ఆమెనే పెండ్లి చేసుకోవాలని అయన పట్టుదలచూపిస్తున్నారు!

వెంకటరాయుడు కొంచెం దూరం యోచించి అన్నాడు!"అయితే నాన్నగారూ! వివాహంచేసుకోవేది మేమూ? లేక కాటికి కాళ్లుచాచుకు కూర్చున్న వాళ్ళా? మా వివాహాన్ని గురించి వారంతా పట్టుదలచూపటం యేమిటికి? మా యిష్టప్రకారం మేం చేసుకుంటాం"

"అది కాదు నాయనా—నాన్నగారితో మేమూ చెప్పి చూశాం! వారు మంకు పట్టు పడుతున్నారు ఈ వివాహం - ఏది ఏమైనా జరిగి తీరాలట" వెంకటరాయుడి యువకరక్తంలో వుడుకు ప్రవేశించింది అతడు కోపంతో అనసాగాడు "వివాహం చేసుకోనేది మేం అయినప్పుడు మధ్య ఆయన భయం మాకేటికి? నాన్నగారూ- మీరు వారపక్షవుంటే అదే చాలు! మీ యిష్టప్రకారం మాకువచ్చినపిల్లను మేం వివాహం చేసుకుంటాం"

అంటూంటే—

"నాయనా! అటువంటిమాట అనకయ్యా! మేం వారి అజ్ఞలను పాలించవలసిందే"- అన్నారు వెంకట్రాయనింగారు!

"అయితే మీకు స్వంతి అభిప్రాయాలు లేవా నాన్నగారూ?"

"లేకేం-బోలెడు"

"మరి-"

"మా నాయనగారు ప్రయోజకులు, దూరదృష్టికలవారు! ఆయన తెలివి తేటలు ప్రతీవొక్కరూ మెచ్చుకుంటూంటారు ఆయన దూరదృష్టికలవాడని అందరూ అభినందించుతూంటారు ఆయన శ్రమఫలితమే మనకు లభించిన యీఆయిశ్వర్యమంతా! మేం వున్నాం! కానీ మావుపయోగం మీకేమీ వుండదు మేం దేవాలయాల్లోని ఉత్సవవిగ్రహాల్లాంటివాళ్ళం! మాకూ యేవో తలపులు వుంటూంటాయి కానీ వాటిని ఆచరించటం మా సాధ్యం కాదు"— అన్నారు వెంకట్రాయనింగారు

ఆ మాటలతో వెంకటరాయుడు తగ్గిపోయాడు! పదనంగల వెలతో తూంచే, అతిజేలగో అన్నాడు "అయితే నాన్నగారూ! తాతగారి ఆజ్ఞననుసరించి ఆస్థికోసం - ఆ అనాకారి - అనారోగ్యవతి అయిన అమ్మాయిని మేం వివాహం చేసుకోవలసిందేనా? అన్యోన్యతలేకుండా - ఆమె మెడలో తాళికట్టి-అన్యాయం చేయవలసిందేనా? మీరు తండ్రిఅయి కూడా కనుకరుడి యిస్తాన్ని గుర్తించకుండా- మాకు స్వంతిఅభిప్రాయం లేదంటూ సెలవిస్తే మేం యేంకావాలి?"

-వెంకట్రాయనింగారికి కుమారుడి మీద జాలికలిగింది "నాయనా! ఈ వివాహం జరగటం మాకు మనస్ఫూర్తిగా యిష్టంలేదు కానీ - వారి వారసులం, తాయనగారి యిష్టాన్ననుసరించి మసలక తప్పదు మేం మాశక్తి వంతా వుపయోగించినా - తాయనగారి నిశ్చయాన్ని మార్చలేం కానీ ఒక్క సలహామాత్రం యిస్తున్నాం తాతగారిని కలుసుకొని, తిమ నిశ్చయాన్ని మార్చుకోమని ప్రార్థించు వారి నిశ్చయం- మనుమడు-కోరినందువల్ల మారితే మారవచ్చు-మారిందా మనంఅంతా అదృష్టవంతులమైపోతాం"

వెంకటరాముడుకూడా ఒక నిశ్చయానికివచ్చి "సరే వారి సేకనుకుంటాం"- అన్నాడు

వెంకట్రాయనింగారికి మరోసంగతి జ్ఞాపకంవచ్చింది "ఇప్పుడు తాయనగారు కోపంమీద వున్నారు మధ్యాహ్నకాలంలో భోజనమయినాక, వారిని కలుసుకొని, మెత్తగా మాట్లాడి ఆయన అనురాగం పొంది, మనస్సు మార్పుచేయించుకో"

"సరే"నన్నాడు వెంకటరాయుడు

"మరి వెళ్ళవచ్చు"

వెంకటరాయుడు ఆలోచిస్తూ, తన గదిలోకి నడిచాడు

* * *

ఆ మధ్యాహ్నమే మూడుగంటల వేళ-

వెంకటరాయుడు,తాత నారాయణింగారి గదిలో ప్రవేశించాడు ఏడవపదిలో నాలుగుసంవత్సరాలక్రితం ప్రవేశించిన నారాయణింగారి ముఖవర్చస్సు నలవెల పోతూ నీరసించివున్నా- తెచ్చుకొన్న "ఓపికమాత్రం ఆయనకు దూరంఅవటంలేదు! మంచంమీద పడుకొన్న ఆయన మనుమడ్ని చూసి మందహాసంతో, సెరసిన బుగ్గమీపాలమీద చెయివేసి, కూచోవలసిందని, వెంకటరాయుడికి చెసాంజ్ఞ చేశారు

తండ్రిదగ్గర యేదో మాటలన్న వెంకటరాయుడు- తాతముందు-పిల్లిమూసి అయిపోయాడు! అతడు కూర్చున్నాడు

"ఏం యిటువచ్చారు" - పడుకొని వున్న నారాయణింగారు మెటికలు విరుచుకొన్నారు.

"మీతో మాటాడుదామని "— అన్నారు వెంకటరాయుడు!

"ఏం మాట్లాడాలి?"—నారాయణింగారు విసురుగా అన్నారు

వెంకటరాయుడు జాలిగొలిపేలా ఆయనవంక చూసాడు "మా వివాహం గురించి తాతయ్యగారూ!"

"ఆసంగతేమో మీ నాయన గారికి చెప్పి స్థిరంగా మనవి చేశామే."

"నాయనగారే మిమ్మల్ని బ్రతిమాలుకోమన్నారు" — గత్యంతరంలేని పరిస్థితిలో వున్నట్లుగా, వెంకటరాయుడు అన్నాడు

నారాయణింగారికి నవ్వు వచ్చింది "అసలేమిటయ్యా గొడవ? చెప్పు"— అన్నారాయన

వెంకటరాయుడు బ్రహ్మాండంగా పొందాడు తాతగారి అనుగ్రహం పొంద దలచి బయలుదేరి వచ్చిన వ్యక్తి రోజులకే చుట్టుప్రక్కల వూళ్లవాళ్లు జంతికలకోసం మనయింటికి వస్తూంటే వారు

ఈ విధంగా మూడు సంవత్సరాల కాలంగడిచేసరికి - మార్కెమఫలించింది ఎనిమిదివందల రూపాయలు మూటకట్టాం! డబ్బు సంపాదించామని మా కార్యక్రమంలో యెటువంటి మార్పూ లేదు ఆ మొత్తానికి యేంచూపం యివ్వటమా అనిమేం ఆలోచిస్తూండగా-అవకాశం దానంతట అకస్మాత్తుగా వచ్చింది చిన్న జమీందారుగారు (అప్పట్లో మేం వారిదగ్గర పాలేరుగా వుండేవాళ్ళం) ఒకరోజున "అడ్డమయిన పశువులూ ఆ కాలీబిల్లిను మేసపోతున్నాయ్ పెరగటానికి ఒక చెట్టయినా అందులో లేదు! నీటిపారుదల లేదు కనుక పండించే అవకాశం కూడా లేదు ఎకరా పాతికరూపాయలిచ్చినా అమ్మిపారేద్దును, వాటిపీడ విరగడవటమే కాకుండా, చేతులో కాస్తో, కూస్తో పొమ్ముపడి, అక్షరాలకు కలసివస్తుంది" అన్నాడు ఆ మాటలువిన్న మేం అమాయకంగా "ఏ బీళ్ళుబాబయ్యా"-అని అడిగాం! "ఊరిబయటి పసిరిక బీళ్ళురా, నీకేమయినా కావాలేమిటి? ఏకో మూటకట్టావుటగా"- అంటూంటే మేం, ఒక నిశ్చయానికి వచ్చాం ఆ సమయంలో అటువంటి మధురమైన తిలింపు మాకెందుకు కలిగిందో మేం యిప్పటికీ చెప్పలేం! "నాకో ఏకైక ఎకరాలిప్పించండి బాబయ్యా ఈ ఎటికి కొంతయినుచ్చుకుంటాను మిగిలింది వచ్చేసంవత్సరంతప్పకుండా యిస్తాను"— అన్నాం చిన్న జమీందారు గారికాభూములు ఎందుకూ పనికిరాకుండా వున్నట్లుగా తోచాయి తిసిన అకమాయిషీకూడా వారు వానిమీద చేయటంలేదు, అందువల్ల మేం కోరటం తడవుగా వారు 'సరే' అన్నారు

కాళీ పసిరిక బీళ్ళనుకొన్నందుకు అంతామమ్మల్ని శేకలు వేశారు మమ్మల్ని మూర్ఖుడన్నారు ఎవరికీ మా దూరదృష్టి అర్థంకాలేదు ఆ మరుసటి సంవత్సరంన్నరకు మరోపాతిక యెకరాలు- కష్టించి సంపాదించిన మొత్తంతో పుచ్చుకొన్నాం అంతే! దురదృష్టవంతులైన చిన్న జమీందారుగారు భూములమ్మిన కొద్ది సంవత్సరాలకే అనృష్టం మా బోట్టి వాళ్ళ దయింది! సర్కారువాళ్ళు గోదావరినుంచి యీ పూరిమీదుగా పెద్దకాలువ పైవూళ్ళకు త్రవ్వించారు అంతకుముందు మేమంతా వర్షధారపు దెరువునీళ్ళమీద బ్రతికేవాళ్ళం ఆ కాలువతో, చిన్న జమీందారుగారు యెందుకూ పనికిరానుకొన్న పచ్చిక బయళ్ళల్లో మేం జరిగారు పండించుకోలేగాం! ఈలా జరిగినందుకు చిన్న జమీందారుగారే తెల్లబోయారు! మేం కష్టించి, పనిచేసి- అడక్కైబ్బలయిందు యెకరాల పొలాన్నీ యీ వయస్సు వచ్చేసరికి రెండువందల యేళ్లై ఎకరాల పొలంచేసాం మొదట్లో వేళాకోళం చేసినవాళ్ళంతా మా దూరదృష్టికి మమ్మల్నెంతగానో మెచ్చుకొన్నారు "దూరదృష్టి కలవాళ్ళు"ని అభినందించారు

మేం యీ పొలంకొన్న సంవత్సరమే మాకు వివాహమయింది అడిగిమంతి పెద్దయెత్తు సంబంధంకాదు వివాహమయింతర్వాత మా నాన్నగారు మా తాతగారి ఆజ్ఞ ప్రకారం మా కోడలిని ఏకైక పుత్రిక, రాయనింగారికి యీమె తప్ప మరి వేరు సంతానమే లేదు! ఆసంగతి నీకు తెలుసా?—అంటూంటే, తెలుసున్నట్లుగా వెంకటరాయుడు తలనూపాడు

"ఇక ఆరోగ్యం సంగతి మనుషులు మయిపుట్టినతర్వాత రోగాలు రాకుండా వుంటాయా? పోకుండా వుంటాయా?"

"అవునునుకోండి"—వెంకటరాయుడు ఏలాగో అన్నాడు!

"మరయితే యికనేం-ఆ అమ్మాయి అయిదు వందల యెకరాలతో మన ఇంటికి వస్తుంది అంతకంటే కలసివచ్చే అదృష్టం యేం వుంటుంది కనుక?—వెంకట రాయనింగారు విరక్తదృష్టితో మాట్లాడుతూంటే, కుమారుడు వాటిని మరో విధంగా అర్థచేసుకొని "అయితే నాన్నగారూ! ఆస్థికోసం—అనాకారి అనారోగ్యవతి అయిన ఆ అమ్మాయిని మేం వివాహం చేసుకోవాలా"—అని ఆయనవంక జాలిగా చూశాడు రాయనింగారు నవ్వుతూ ఆ మాటలు మేం అనం కానీ ఆ అమ్మాయిముఖంమీద పుచ్చులున్నంత మాత్రాన ఆనాకారి అవుతుందంటే—మేంయేకీభవించలేం ఆమచ్చలు కొద్దిగా ఆమె అందాన్ని పాడుచేశాయి ఏమైనా—పెండ్లిచేసుకోనేది అమ్మాయి అందంచూచా గుణాలను చూచా? అమ్మాయి గుణాలుచాలా మంచివట బోలెడులక్షి కలిసివస్తూంది అందాన్ని కొరక్కుతినం కదా"— అంటూంటే వెంకటరాయుడు "నాయనగారు యీ విధంగా—పిల్లను చూచి కూడా మాట్లాడుతారని మేం యింతవరకూ తలబోయలేదు ఈ మాటలు మీ హృదయంనుంచి వస్తున్నాయని మేం వప్పుకోం మీ వెనకయెవరోవుండి అనిపిస్తున్నట్లుగా మాకుతోస్తూంది ఆస్థి మనకు మాత్రం లేదా నాయనగారూ? ఈ ఆస్థి అనుభవించటానికి, తినివంతమంది జనం అయినా-మనకుటుంబంలో లేరే! అటువంటప్పుడు ఆస్థిమీద ఆశపెట్టుకొని - ఆ అనాకారి పిల్లను ఆపస్కీరించుకుంటూ మేం పెండ్లిచేసుకొని - అమెకు అన్యాయం చేయమంటారా? మనసుఖభోగాలకు - మన ఆస్థిచాలదూ? వివాహానికి మనస్సు ప్రధానమని - ఆ మనస్సు అంగీకరించనప్పుడు- బలవంతపెట్టకూడదనీ విజ్ఞానులైన మీకు తెలుసు అటువంటి మీరే యీవిధంగా మాట్లాడుతున్నారంటే - మీ అభ్యాయికి మీరు చెసేఅపకారం మరే మయినా వుంటుందా?" - అని వెంకటరాయుడు వుద్రేకంతో అన్నాడు!

వెంకట్రాయనింగారి కళ్లు యెందుకో చమర్చాయి ఆయన వాటిని తుండుతో వత్తుకుంటూ "నీబాధ మేం గుర్తించాం పోటకపు మచ్చులుగల, అనారోగ్యవతియైన ఆ అమ్మాయిని వివాహం మీకు చేయటం మాకూ సుతిలమాయిష్టం లేదు కానీ మేం కేలుబొమ్మలం ప్రయోజకత్వం మాలో లేదు ప్రయోజకులైన వారిమాటలే మేం నీతో మనవి చేసుకున్నాం ఆయన యిష్టప్రకారం మేమూ నువ్వూ నడచి తీరాలి"- అంటూంటే వెంకటరాయుడికి అసలు పరిస్థితి అర్థమయింది.

గజపతిరాయనింగారి పోటకపు మచ్చల - అనారోగ్యవతియైన కుమార్తెను తాను పెండ్లిచేసుకోవాలనే తలంపు తండ్రిగారికి మహమ్మారిగా లేదు ఆయన తండ్రీ, తమ తాతగారయిన నారాయణింగారి వుద్దేశమది! మూడు కాళ్ళ ముసలియై ఆయన ప్రస్తుతం మంచాన్ని అంటిపెట్టుకొని వుంటున్నా పట్టుదలమాత్రం ఆయన్నింకా వదలలేదు తమ మాటప్రకారం జరిగి తీరాలి అంటారాయన నిజానికి గజపతి రాయనింగారి కుమార్తెను తాత నారాయణింగారు చూడలేదు కూడా! కానీ ఆమెనే పెండ్లి చేసుకోవాలని అయన పట్టుదలచూపిస్తున్నారు!

వెంకటరాయుడు కొంచెం దూరం యోచించి అన్నాడు!"అయితే నాన్నగారూ! వివాహంచేసుకోవేది మేమూ? లేక కాటికి కాళ్లుచాచుకు కూర్చున్న వాళ్ళా? మా వివాహాన్ని గురించి వారంతా పట్టుదలచూపటం యేమిటికి? మా యిష్టప్రకారం మేం చేసుకుంటాం"

"అది కాదు నాయనా—నాన్నగారితో మేమూ చెప్పి చూశాం! వారు మంకు పట్టు పడుతున్నారు ఈ వివాహం - ఏది ఏమైనా జరిగి తీరాలట" వెంకటరాయుడి యువకరక్తంలో వుడుకు ప్రవేశించింది అతడు కోపంతో అనసాగాడు "వివాహం చేసుకోనేది మేం అయినప్పుడు మధ్య ఆయన భయం మాకేటికి? నాన్నగారూ- మీరు వారపక్షవుంటే అదే చాలు! మీ యిష్టప్రకారం మాకువచ్చినపిల్లను మేం వివాహం చేసుకుంటాం"

అంటూంటే—

"నాయనా! అటువంటిమాట అనకయ్యా! మేం వారి అజ్ఞలను పాలించవలసిందే"- అన్నారు వెంకట్రాయనింగారు!

"అయితే మీకు స్వంతి అభిప్రాయాలు లేవా నాన్నగారూ?"

"లేకేం-బోలెడు"

"మరి-"

"మా నాయనగారు ప్రయోజకులు, దూరదృష్టికలవారు! ఆయన తెలివి తేటలు ప్రతీవొక్కరూ మెచ్చుకుంటూంటారు ఆయన దూరదృష్టికలవాడని అందరూ అభినందించుతూంటారు ఆయన శ్రమఫలితమే మనకు లభించిన యీఆయిశ్వర్యమంతా! మేం వున్నాం! కానీ మావుపయోగం మీకేమీ వుండదు మేం దేవాలయాల్లోని ఉత్సవవిగ్రహాల్లాంటివాళ్ళం! మాకూ యేవో తలపులు వుంటూంటాయి కానీ వాటిని ఆచరించటం మా సాధ్యం కాదు"— అన్నారు వెంకట్రాయనింగారు

ఆ మాటలతో వెంకటరాయుడు తగ్గిపోయాడు! వదనంపై వెలవెలబోతూంటే, అతిజేలగో అన్నాడు "అయితే నాన్నగారూ! తాతగారి ఆజ్ఞననుసరించి ఆస్థికోసం - ఆ అనాకారి - అనారోగ్యవతి అయిన అమ్మాయిని మేం వివాహం చేసుకోవలసిందేనా? అన్యోన్యతలేకుండా - ఆమె మెడలో తాళికట్టి-అన్యాయం చేయవలసిందేనా? మీరు తండ్రిఅయి కూడా కనుకరుడి యిస్తాన్ని గుర్తించకుండా- మాకు స్వంతిఅభిప్రాయం లేదంటూ సెలవిస్తే మేం యేంకావాలి?"

-వెంకట్రాయనింగారికి కుమారుడి మీద జాలికలిగింది "నాయనా! ఈ వివాహం జరగటం మాకు మనస్ఫూర్తిగా యిష్టంలేదు కానీ - వారి వారసులం, తాయనగారి యిష్టాన్ననుసరించి మసలక తప్పదు మేం మాశక్తి వంతా వుపయోగించినా - తాయనగారి నిశ్చయాన్ని మార్చలేం కానీ ఒక్క సలహామాత్రం యిస్తున్నాం తాతగారిని కలుసుకొని, తిమ నిశ్చయాన్ని మార్చుకోమని ప్రార్థించు వారి నిశ్చయం- మనుమడు-కోరినందువల్ల మారితే మారవచ్చు-మారిందా మనంఅంతా అదృష్టవంతులమైపోతాం"

వెంకటరాముడుకూడా ఒక నిశ్చయానికివచ్చి "సరే వారి సేకనుకుంటాం"- అన్నాడు

వెంకట్రాయనింగారికి మరోసంగతి జ్ఞాపకంవచ్చింది "ఇప్పుడు తాయనగారు కోపంమీద వున్నారు మధ్యాహ్నకాలంలో భోజనమయినాక, వారిని కలుసుకొని, మెత్తగా మాట్లాడి ఆయన అనురాగం పొంది, మనస్సు మార్పుచేయించుకో"

"సరే"నన్నాడు వెంకటరాయుడు

"మరి వెళ్ళవచ్చు"

వెంకటరాయుడు ఆలోచిస్తూ, తన గదిలోకి నడిచాడు

* * *

ఆ మధ్యాహ్నమే మూడుగంటల వేళ-

వెంకటరాయుడు,తాత నారాయణింగారి గదిలో ప్రవేశించాడు ఏడవపదిలో నాలుగుసంవత్సరాలక్రితం ప్రవేశించిన నారాయణింగారి ముఖవర్చస్సు నలవెల పోతూ నీరసించివున్నా- తెచ్చుకొన్న "ఓపికమాత్రం ఆయనకు దూరంఅవటంలేదు! మంచంమీద పడుకొన్న ఆయన మనుమడ్ని చూసి మందహాసంతో, సెరసిన బుగ్గమీపాలమీద చెయివేసి, కూచోవలసిందని, వెంకటరాయుడికి చెసాంజ్ఞ చేశారు

తండ్రిదగ్గర యేదో మాటలన్న వెంకటరాయుడు- తాతముందు-పిల్లిమూసి అయిపోయాడు! అతడు కూర్చున్నాడు

"ఏం యిటువచ్చారు" - పడుకొని వున్న నారాయణింగారు మెటికలు విరుచుకొన్నారు.

"మీతో మాటాడుదామని "— అన్నారు వెంకటరాయుడు!

"ఏం మాట్లాడాలి?"—నారాయణింగారు విసురుగా అన్నారు

వెంకటరాయుడు జాలిగొలిపేలా ఆయనవంక చూసాడు "మా వివాహం గురించి తాతయ్యగారూ!"

"ఆసంగతేమో మీ నాయన గారికి చెప్పి స్థిరంగా మనవి చేశామే."

"నాయనగారే మిమ్మల్ని బ్రతిమాలుకోమన్నారు" — గత్యంతరంలేని పరిస్థితిలో వున్నట్లుగా, వెంకటరాయుడు అన్నాడు

నారాయణింగారికి నవ్వు వచ్చింది "అసలేమిటయ్యా గొడవ? చెప్పు"— అన్నారాయన

వెంకటరాయుడు బ్రహ్మాండంగా పొందాడు తాతగారి అనుగ్రహం పొంద దలచి బయలుదేరి వచ్చిన వ్యక్తి రోజులకే చుట్టుప్రక్కల వూళ్లవాళ్లు జంతికలకోసం మనయింటికి వస్తూంటే వారు

ఈ విధంగా మూడు సంవత్సరాల కాలంగడిచేసరికి - మార్కెమఫలించింది ఎనిమిదివందల రూపాయలు మూటకట్టాం! డబ్బు సంపాదించామని మా కార్యక్రమంలో యెటువంటి మార్పూ లేదు ఆ మొత్తానికి యేంచూపం యివ్వటమా అనిమేం ఆలోచిస్తూండగా-అవకాశం దానంతట అకస్మాత్తుగా వచ్చింది చిన్న జమీందారుగారు (అప్పట్లో మేం వారిదగ్గర పాలేరుగా వుండేవాళ్ళం) ఒకరోజున "అడ్డమయిన పశువులూ ఆ కాలీబిల్లిను మేసపోతున్నాయ్ పెరగటానికి ఒక చెట్టయినా అందులో లేదు! నీటిపారుదల లేదు కనుక పండించే అవకాశం కూడా లేదు ఎకరా పాతికరూపాయలిచ్చినా అమ్మిపారేద్దును, వాటిపీడ విరగడవటమే కాకుండా, చేతులో కాస్తో, కూస్తో పొమ్ముపడి, అక్షరాలకు కలసివస్తుంది" అన్నాడు ఆ మాటలువిన్న మేం అమాయకంగా "ఏ బీళ్ళుబాబయ్యా"-అని అడిగాం! "ఊరిబయటి పసిరిక బీళ్ళురా, నీకేమయినా కావాలేమిటి? ఏకో మూటకట్టావుటగా"- అంటూంటే మేం, ఒక నిశ్చయానికి వచ్చాం ఆ సమయంలో అటువంటి మధురమైన తిలింపు మాకెందుకు కలిగిందో మేం యిప్పటికీ చెప్పలేం! "నాకో ఏకైక ఎకరాలిప్పించండి బాబయ్యా ఈ ఎటికి కొంతయినుచ్చుకుంటాను మిగిలింది వచ్చేసంవత్సరంతప్పకుండా యిస్తాను"— అన్నాం చిన్న జమీందారు గారికాభూములు ఎందుకూ పనికిరాకుండా వున్నట్లుగా తోచాయి తిసిన అకమాయిషీకూడా వారు వానిమీద చేయటంలేదు, అందువల్ల మేం కోరటం తడవుగా వారు 'సరే' అన్నారు

కాళీ పసిరిక బీళ్ళనుకొన్నందుకు అంతామమ్మల్ని శేకలు వేశారు మమ్మల్ని మూర్ఖుడన్నారు ఎవరికీ మా దూరదృష్టి అర్థంకాలేదు ఆ మరుసటి సంవత్సరంన్నరకు మరోపాతిక యెకరాలు- కష్టించి సంపాదించిన మొత్తంతో పుచ్చుకొన్నాం అంతే! దురదృష్టవంతులైన చిన్న జమీందారుగారు భూములమ్మిన కొద్ది సంవత్సరాలకే అదృష్టం మా బోట్టి వాళ్ళ దయింది! సర్కారువాళ్ళు గోదావరినుంచి యీ పూరిమీదుగా పెద్దకాలువ పైవూళ్ళకు త్రవ్వించారు అంతకుముందు మేమంతా వర్షధారపు దెరువునీళ్ళమీద బ్రతికేవాళ్ళం ఆ కాలువతో, చిన్న జమీందారుగారు యెందుకూ పనికిరానుకొన్న పచ్చిక బయళ్ళల్లో మేం జరిగారు పండించుకోలేగాం! ఈలా జరిగినందుకు చిన్న జమీందారుగారే తెల్లబోయారు! మేం కష్టించి, పనిచేసి- అడక్కైబ్బలయిందు యెకరాల పొలాన్నీ యీ వయస్సు వచ్చేసరికి రెండువందల యేళ్లై ఎకరాల పొలంచేసాం మొదట్లో వేళాకోళం చేసినవాళ

గ్రంథసమీక్ష

"కవిత"

[రచన: శ్రీ నారపరెడ్డి రామిరెడ్డి ప్రతులకు కవికోకిల గ్రంథమాల, పెమ్మారెడ్డిపాలెం - ఎల్లాయపాలెం పోస్టు, నెల్లూరుజిల్లా మూల్యం రూపాయిన్నర]

కవికోకిల దువ్వూరి రామిరెడ్డిగారి "పండితప్రతిజ్ఞ"ను అనుసరించి వ్రాసినట్టు రామిరెడ్డిగారు ముందుకుమాట అన్నారు

ఇందులో పండితుడు అభివృద్ధి నిరోధకమైన ఛాందసత్వభావానికి ప్రతినిధి

అభివృద్ధి విధ్వంసకమైన రాజకీయ నియంతృత్వపు ప్రచారక భావానికి ప్రతినిధి కంకాళకవి దీనికి వేదుల సత్యనారాయణ శాస్త్రిగారు 'పరిచయము' వ్రాశారు

దీనిపై సమీక్ష వ్రాయడం ఒక విధంగా ఛాందసం, ఒకవిధంగా కంకాళత్వమున్నూ అవుతుంది ఎవరిభావాలు వారు వెలిబుచ్చుకొన్నారు రచయిత, పరిచయకారులున్నూ—

ఇరువురూ సుప్రసిద్ధులూ, లబ్ధప్రతిష్ఠులున్నూ

విన్నపము పేరులో రచయిత పరిచయమతో తమ పాండిత్య వెలిబుచ్చుకొన్నారు వేదులవారు 'కవిత'కు సమీక్ష వ్రాస్తే స్వర్గీయ దువ్వూరి రామిరెడ్డిగారి 'పండిత ప్రతిజ్ఞ'కు సమీక్ష వ్రాసినట్టే ఔతుంది అదీ యిది దగ్గర ఉంచుకొని చదివితే పాఠకునికి కొంత హృదయభారం తగుతుంది

రచనాధికారం పండితునికి శూన్యమైనట్టే పాండిత్యాధికారం కవికి శూన్యమైన అవస్థ ఏనాడూ ఉంది

కవి, పండితుడూ ఒకరే అయితే కవి ప్రజ్ఞాధుర్వీణుడయిన వ్యక్తి రచయిత అయినంతే సౌభాగ్యం ఏనేళలోనివానికీ యింతవరకూ సాకల్యంగా పట్టినట్టు కనబడదు సాహిత్య సృష్ట్యా ఉభయాధికారంకల కావ్యాల సంస్కృతి భాషను విడిచిపెట్టితే ఇంకో దేశభాషలో పలువడలేదని సుప్రసిద్ధులూ, పరిణతిబుద్ధులూ అయిన విమర్శకులు నిశితంగా విమర్శించి కావ్యశ్రేణిని నిరూపించి పోయినారు అలాట దృష్టితో కావ్యాన్ని విమర్శించ బూనుకుంటే ఏకపక్ష రెండు కావ్యాలో తెలుగులో కావ్యత్వి ప్రయోజనాన్ని బాధించేటి విమర్శకుని ధాటికి నిలుస్తాయి మిగిలినవి లెక్కలో మిగలని వే ఉద్దేశాలు ఈరకి కలగవు ప్రయోజన మనుద్దిశ్య కవుండాలి ప్రవర్తే—

ఈ 'కవిత' లో

కవిత పండితునితో అంటుంది:

'గ్రామికులయందున్న
సహజ సౌందర్యంబు
నిక్కములమ హృదయంబు
నెనెంతో ప్రేమింతు
ప్రజ నెపుడు విడజాడి
పారిపోదు కవిత
అటు పారిపోయిన అది
కవిత కాదోరు' అని'—

అలాటి కవిత సంస్కృతి కావ్యాలలో చాలా ఉంది

తెలుగులో వస్తుయాదుల కావ్యాలలో కొంత కనబడుతుంది ఆధునికులలో లేకపోలేదు

పవ్యయుగంలో శ్రీదూర్వూరివారిని గురుపీఠంగా భావించి ఇల్లా అనుసరించిన నారపరెడ్డిగారు అలాటి కావ్యం ఒక్కటి వ్రాసినా వారి భావన సన్యమాతుంది వారు వ్రాయగలరని యీ రచన పాత్యం ఇస్తుంది

* * *

"విస్తృత ఆంధ్రనాయకుల చరిత్ర"

[గ్రంథకర్త శ్రీ కొడాలి లక్ష్మీనారాయణ ప్రతులకు శ్రీ కె ఎల్ నరసింహారావు, ఇతిహాస పరిశోధకమండలి, మోపర్రు, తెనాలి పోస్టు వెల 1-4-0]

ఉత్తర భారతవర్షమునుండి దక్షిణాపథమునకు వలసవచ్చిన ఆర్యులలో ఒక తెగ హూర్యులు; వారు రాజ్యపాలనచేత క్షత్రియులైనవారి వంశీయులుకూడ అనగా రెడ్డి, కాపు, తెలగ, కమ్మలు క్షత్రియులే—

ఇది అనేకములైన శాసనాల చరిత్రలు, పురాణాలూ పరిశోధించి, ప్రాచీన చరిత్రకారుల వ్రాతలలో వి విపరీతభావాలను, వింత నిర్ణయాన్నీ పోపత్తికంగాఖండించి,సప్రమాణంగా ముందు పద్ధతిలో తన వాదాన్ని ఋజువులు చేసుకొని కమ్మవారి పుట్టుపూర్వోత్పత్తిలను సమగ్రంగా, ఉదారంగా తెలిపే చరిత్ర గ్రంథం ఈగ్రంథ రచనలో లక్ష్మీనారాయణగారి చారిత్రక విషయ విశేషప్రతిభ సర్వవిధాల శ్లాఘ్యమై ఉంది అడుగడుగునా శాసనాలూ, చరిత్రలూ, ప్రమాణాలూ వచ్చి లక్ష్మీనారాయణగారి వాదాన్నీ, పరిశోధనా పటిమనూ మనచేత బోధపరిచి ఒప్పించుతూ మనచేత మెప్పించుతాయి కాదనడానికి వీలులేని ప్రాతి దినివల్ల ఆంధ్రదేశంలో కమ్మవారి ప్రాచీనత, ప్రాభవం ఎల్లాఉండేదో నిర్దుష్టంగా తెలుసుకోవచ్చు ఉత్తమమైన కృషి

* * *

ఆంధ్ర-హిందీ నిఘంటువు

[రచయిత శ్రీ కొమాండూరి శివకోటయ్య ప్రతులకు రచయిత చిరునామా, కాకినాడ లేక ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసంఘం, విజయవాడ-3 వెల: రు 4-0-0]

స్వతంత్ర భారతదేశమునకు హిందీ రాజకీయ భాష అయి దేశానికంతకూ సమన్వయ సంబంధ సౌకర్యాలు కలిగించి జాతి ఒక్కటే అని అనిపించాలని తాపత్రయపడుతూ ఉన్నారు అది కాదు ఇది అని చెప్పడానికి దక్షిణోత్తర భారతీయులకు సమరసభావంగా నచ్చజెప్పడానికి సుగమమయిన మార్గం ఇంకొటి లేదని చాలా మంది వాదిస్తున్నారు వాదోపవాదాలు యెలా ఉన్నా భాషన తనినీ నిందించి ప్రయోజనం ఉపలబ్ధం కాదని వివేకం కలవాడు గ్రహింపగలడు కొన్ని సంవత్సరాలు హిందీ సర్వతోముఖంగా వ్యాప్తిచెంది జాతీయ భాష కాకతప్పదనే సూచనలు దృఢంగా కనబడుతున్నాయి

ఆంధ్ర మహారాష్ట్ర కర్ణాటక మలియాళ భాషలకు బలేనే హిందీకి కూడా సంస్కృతిభాషా సౌష్ఠవం ఎక్కువ అనుభవమే అయిఉన్నటు తద్భాషా పితృలకు విదితచరమే సంస్కృతం తల్లి తింలో ఐక్యభావంపొందిన తెలుగువారు హిందీని అవలీలగా అభ్యసించగలరు

జాతీయ భాష కాబోతున్న హిందీ భాషను అభ్యసించడం అందరికీ విధి అని చెప్పి చెప్పనక్కరలేదు

హిందీని అభ్యసించగోరే ఆంధ్రులకు తత్పదజాలాన్ని ఆంధ్రంలో వాడుకలో ఉన్న పదాలద్వారా తెలుసుకోడానికి తగినట్టు శతకోపంగారు ఈ నిఘంటువును సమకూర్చారు

దీనిలో దేశీయాలు, విదేశీయాలు, తత్సమ తద్భవాలు అయిన పదాలు, వానికి హిందీపదాలు ఎదురెదురుగా ఇచ్చారు

రెండు అనుబంధాలు ఉన్నాయి

ఒకటి తెలుగు లోకోక్తులు - వానికి హిందీ అనుసరణ- ఉదాహరణకు

'అభ్యాసం కూచువిద్య!
కాకుహికారీ గరీ సిఖాతాహై'

'ఆడలేక మద్దెల ఓడన్నట్లు
నాచ్ నజానే శ్రాంగన్ టేఢా'—

ఇటువంటివికూడా ఉన్నాయి

రెండవది సంస్కృతి సుభాషితములు వీటినీ అకారాదిక్రమంలోనే సమకూర్చారు

'అతివినయం ధూర్తలక్షణం' అస్థిరం జీవితం లోకే'—ఇల్లాటివి

అయితే యీ నిఘంటువులో శతకోపంగారు కూర్చిన పదాలలో,

కాంక్రీటు, లాంతరు, లాటిక్రర, సర్టిఫికెట్, జడ్జిమెంటు ఇలాటి పదాలు చాలా ఉన్నాయి ముందుముందువచ్చే జనాళా వీటిని అచ్చాంధ్రపదాలు అని పొరబడే అవస్థ పడుతుంటేమో అని విచారించవలసివస్తుంది ఆయా పదాలకు ఎదురుగా అన్యదేశ్యం అని తెలియచేసే గుర్తు ఉంచితే బాగుండు నేమో అనిమా ఊహ కృషి సమగ్రము, సలక్షణం కాకపోయినా ప్రాథమికం కనుక హిందీ పిపాసువులకు ఆదర్శమయి ఉంది

* * *

"కృతజ్ఞత"

[రచయిత శ్రీ బులుసు వీరాస్వామిశాస్త్రి, రాజమండ్రి, వెల 1/4]

చరిత్రతిక్కమయిన నవల

సుమారు రెండు వందల సంవత్సరాల క్రిందట పెద్దాపురసంస్థానానికి చెందిన రాజ్యప్రాప్తి కథను తెలిపే నవల. ఆనాడు జరిగిన చరిత్ర అక్కడక్కడ సరసము లూ, సహజములూ అయిన మార్పులు చేసి చరిత్ర స్థాయికి భిన్నంకాని విధాన రచించారు పెద్దాపుర సంస్థానాధిపతులు జగపతులు కళింగ విజయవర్మాధీనులు గజపతులు ఆనాడు గజపతి శ్రీ విజయరామరాజుగారు, బాలుడై శిక్షుపంజరమున చిక్కియున్న శ్రీ రాయ జగపతిని రక్షించి పెద్దాపుర రాజ్యసింహాసనము కెక్కించుట ప్రధానకథ—

ఆంధ్రదేశానికి సంబంధించిన యీ లాటి చరిత్ర గ్రంథాలు ఈనాటి పాఠకుల విద్యార్థులు తెలుసుకోవలసి ఉంది విద్యాభ్యాధికారులు ఆదరం దీనికి లభిస్తే విద్యార్థులు తమ జాతికి జీవగఱ్ఱలైన పూర్వ రాజన్యుల చరిత్రలను, వారు గురువులయిన చూపిన కృతజ్ఞతాపూర్వక సత్కారాదికమూ గుర్తించిన వారవుతారు రచయిత కృషి సార్థకమౌతుంది

* * *

"కిసా గౌతమి"

(బౌద్ధజాతక కథలు)

[సంపాదకులు: శ్రీ బోలుసాని శ్రీధర్ ప్రాప్తిస్థానం శంకర్ బ్రదర్స్, 21-66 లాలా పెంపుల్ స్ట్రీట్, సికింద్రాబాద్, వెల 0-8-0]

బుద్ధజాతక కథలు తత్పధ్య చాలా వెలువడుతున్నాయి ఇవి పాళీభాషలో 550 కథలున్నాయని చరిత్రకారులు చెబుతున్నారు ఇప్పటికి తెలుగులోనికి వచ్చినవి ఏభై అరవై కి మించి ఉండవని అనవచ్చు అలాటివాటిలో ఇది ఎని మిదికథలు

ఇవి చదవడానికి చాలా రుచిగా ఉంటాయి యథేచ్ఛగా, రసికత్రిప్తి స్థానాలూ, వాటికి ఇంగ్లీషు పలుకుబడి క్రమంగా హిందీలో చిన్న చిన్న పదాలూ, వాటికి ఆంగ్లానువాదం, క్రమముగా చిన్న వాక్యాలూ, వాటికి ఆంగ్లానువాదం అభ్యాసక్రమం ఇచ్చి బహు ముద్రణగ తయారుచేశారీ గ్రంథాన్ని.

ఆజ్ అనే మాట జాగరిలిపిలో ఇచ్చి దాని ఉచ్చారణని (ఆజ్) అని తెలుగులిపిలోనూ, దానికి ఇంగ్లీషు అర్థం 'టుడే' అని ఆంగ్లలిపిలోనూ ఇచ్చారు ఇలాగే అన్ని పదాలూ వాక్యాలున్నూ

ఇలా ఉంటుంది దీని అభ్యాసపద్ధతి బహుళప్రయోగిరై ఉన్న గ్రంథం

* * *

'వ్యయసాయ సామెతలు'

[సంకలన కర్త శ్రీ కె దు సూరి గంగాధరం, ప్రాప్తిస్థానం విశ్వసాహిత్యమాల, రాజమండ్రి. వెల 0-12 0]

వాజ్మయానికి సంబంధించిన లోకోక్తులు ఎంతో ఆహ్లాదకములూ, లోకజ్ఞాన ప్రకాశకములూ అయి ఉంటాయనా ఇవి అలాగే ఉన్నాయి

ఈ సామెతలు చాలా భాగాలుగా ఉన్నాయి విషయసూచికలో అరబ్బీ సామెతలు, ఇటలీ సామెతలు, చీనా సామెతలు, జపాన్ సామెతలు-ఇంకా చాలా దేశాలకు సంబంధించిన సామెతలు ఇచ్చి ఉన్నారు

ఇందులో కొన్ని సామెతలు సాహిత్య గ్రంథాల్లో కూడా ఉపయోగిస్తూండడం ప్రాచీన కాలంనుండీ చూస్తున్నాము ఆలాటివాటిని ప్రత్యేకించి వ్యవసాయ సామెతల పట్టీలో గంగాధరగారు చేర్చారు

ఉదాహరణకు, 'అవ్వా కావాలి బువ్వా కావాలి'

'అలూ లేగు - చూలూ లేదు' యీ సామెతకు ఇంకా శేషం ఉంది 'కొడుకు పేరు పోతులింగం' అన్నది చేర్చలేదు

'కాటికి పోయినా కరణాన్ని నమ్మరాదు'

ఇలాటివి చాలా ఉన్నాయి

ఆంగ్లేయ సామెతలు -

'ఎంత పెద్దగెడ్డెటున కంత పెద్దపాటు' దీనిని తెలుగులో 'ఎంత చెట్టుకు అంత గాలి' అంటారు.

ఇటలీ సామెతలు -

'అరిచే కుక్క కేటకు పనికిరాదు' దీనిని తెలుగువారు 'అరిచేకుక్క కరవదు' అని వాడుతారు

కర్ణాటక సామెతలు -

'అధికమాసం కరువులో వచ్చినట్టు' దీనిని తెలుగువారు 'కరువులో అధికమాసం' అని ధారాళంగా వాడుతారు

'చెరకు వంకరైన తీపి ఉండదా'- దీనిని మేమున్న తన నీతిపద్యంలో చక్కగా ఇమిడ్చారు

చెట్టయి వంగనిది గ్రుడ్డై వంగునా'

కాబట్టి గ్రామాకి భేదం ఏమిటో గుర్తించకుండానే దీనిని కర్ణాటక సామెతగా గంగాధరంగారు ఒప్పుకున్నారు దీనిని తెలుగులో 'మెలకై వంగకపోతే గుడ్డై వంగుతుందా' అని వాడుతారు అయినా వ్యవసాయానికిగాను చేర్చినవి లేకపోలేదు చాలా ఉన్నాయి గంగాధరంగారి వ్యవసాయం బాగానే వుంది

—యామిజాల పద్మనాభస్వామి

శ్రీవసిష్ఠగీత

[ప్రథమభాగం]

అనువాదకులు శ్రీ విద్యాప్రకాశానందగిరిస్వాములవారు ప్రకాశకులు శ్రీ కుక్క బ్రహ్మశ్రీ మము, కాళహస్తి మూల్యం రూ 8

యోగవాసిష్ఠము 32 వేల శ్లోకాలున్న గ్రంథం—వసిష్ఠ ముని రాముల వారికి చేసిన ఉపదేశం ఈవసిష్ఠగీత, ఆఉద్గ్రంథానికి సంగ్రహం, స్వాములవారు ఆధ్యాత్మిక ప్రబోధానికి అనువుగా ఎన్నికచేసిన ఎనిమిది వేల శ్లోకాల గ్రంథం-తాత్పర్య సహితం వేల కాబట్టి అనేకులకు అందుబాటులోనికి వచ్చే గ్రంథం

భారతీయతత్వానికి మకుటభారతం, రామాయణం, హరివంశం, యోగవాసిష్ఠం-శాలుగు స్తంభాలవంటివని పెద్దలమాట

పత్కర్మాచరణకు ఇహపరసుఖాలకు జ్ఞానసమపార్జనమే ఏకైకమార్గమనే లక్ష్యంతో వీటిని కథలుగా, సంభాషణలుగా, ప్రబోధాలుగా తీర్చారు మహాపురుషులు.

జ్ఞానంఏబక్కరిసొత్తూకాదు అందరి దీనూ ఎవరు ఎంత కృషిచేసుకుంటే వారికి అంతప్రయోజనం

జ్ఞానంఅంటే ఏమిటి-అది ఎన్ని విధాలు-దానికి ఎన్నిరంగులు-అని అనేకులు తిర్జనభర్జనలు చేశారు రంగురంగుల జ్ఞానులే పుట్టకొచ్చారు అల్లాజాలెన్ని ఉన్నాయో అన్నిజ్ఞానాలూ కల్పించారు కానీయోగవాసిష్ఠం మాత్రం కేవలం జ్ఞానం ముఖ్యంఅంది జ్ఞానం అఖండమయింది

గజానుశేకవర్ణానాం
క్షీరస్యాప్యేకవర్ణతా
క్షీరవత్ప్రత్యయో జ్ఞానం
లింగినస్తుగజాన్యథా

అనేకరంగుల ఆవులుంటాయి పాలు మాత్రం ఒకరంగు. అలాగే మనుష్యుల రంగులు మారవచ్చు-పాలలాగా జ్ఞానం, అందరిలోనూ, ఒకటే.

మహాపురుషులు మనుష్యుల రంగులు చూసి వారివారి జ్ఞానమను పౌర్ణమాధికారాన్ని నిర్ణయించలేరు. జ్ఞానమను పౌర్ణజాతీనిబట్టి వారివారి అధికారాన్ని నిర్ణయించారు ఇదే భారతీయ తత్వవిశిష్టత

అయితే—

కింకలబ్ధారి మాసాం
పశూనాంచ విశేషతః
కృషత్యేకే పశవో రజ్జ్వా
మనసా మూఢచేతసః

పశువులకు, మానవులకూ భేదం ఏమిటి? పశువులను తాడుపెట్టి ఈడుస్తారు. మానవులను కూడా అలాగేనా? అంతేభేదం—మానవుడు పశువులాగా ఉండరాదు

పశుత్వం అనేకవిధాలు అజ్ఞానంలో! ఈడ్చుకొచ్చే తాళ్లు అనేకాలు

కృతోతిగుణభేదత్వాం
మాస్తపాదాది మానవాః
ఇతిభావానురూపేణ
వ్యవహారేణ బధ్యతే

నేను కృశించినవాడను-దుఃఖవంతుడను-నాకు అనేక లంపటాలున్నాయి-తాళ్లు చేరుకుని ఉన్నాయి కాబట్టి, ఏదో చేయకతప్పదాయిరి—

ఇలాటి అవారుమైన - లీడ అరువులు-మనిషికి మంచి లక్షణాలు కావు నాహాందుఃఖీ నమేదేహో
బన్ధః కస్యాత్మనఃక్షితిః
ఇతిభావానురూపేణ
వ్యవహారేణ ముచ్యతే

నేను దుఃఖినిగాను - నేను కేవలం నా శరీరంకంటే అడ్డమైనట్లల్లా ప్రవర్తించను-నాకు లంపటాల సంకటం లేదు—

అని తెగబడి ప్రవర్తించినవాడే జ్ఞాని-పురుషుడు

చియ్యబట్టిన మాధుడూ ఇలాగే ప్రవర్తిస్తాడేమో!

కానీ ఇది జ్ఞానం కావాలనుకునే మానవుని విషయం జ్ఞాన విపరీతమైన కృషి చేసే మానవుల విషయం కష్టకష్టాంతుల చర్యలకు సంబంధించినది కాదు

విషూచికావ్యాధి పేరిట జ్ఞానికి అజ్ఞానికి, జీవనంలోగల తారతమ్యాన్ని వివరించారు

విషూచి ఈ క్రిందివారిని ఆశ్రయిస్తుందట

దుర్గోజనా దురాచారమ్భ
మూర్ఖాదుఃఖితియచ్చిరోః
దుర్దేశవాసిశోదుష్టాస్తేషాం
హింసాం కరిష్యసి

చెడు ఆహారం తినేవారిని, చెడు పనులు చేసేవారిని, మూర్ఖులను,అశాస్త్రీయంగా నడిచేవారినో, చెడుపోట్ల నివసించేవారిని—

అయితే విషూచి బాధ పొరపాటున సజ్జనులకూ సంక్రమించవచ్చు

వారికోసం దైవస్తుతి, మంత్రాలు ఉన్నాయి

సత్పురుషులుగా బతక సంకల్పించిన వారికి ఇది ప్రబోధం పుట్టుకతో వచ్చిన జ్ఞానాన్ని వాడుకోదల్చుకున్నవారికోసమే ఈగీత

స్వాములవారి కృషి అభినందనీయమైనది కానీ అనువాదం మరింత సరళంగా ఉండడానికి అవకాశం ఉన్న దనవలసి వస్తున్నది ఉదాహరణకు806వ పుటలోని 25వ శ్లోకార్థం

"పూర్వ గ్రంథమును పఠించుటచే తెలియని విషయములు, పాఠకుడు భేదయుక్తుడై పఠించుటనుండి విరమింపకున్నచో, ఈ తిర్జగ్రంథము వలన నెఱుగగలను మఱియు పద పదార్థములను బాగుగ తెలిసికొనగలను" అని వ్రాశారు ఇట్లాగే అనేకం ఉన్నాయి అనువాదం, సంస్కృతంలాని తెలుగు వారి కోసంకదా

ముద్రణం బాగుంది గ్రంథరూపం ముచ్చటగా ఉంది

పశ్చాత్తాపము

రచయిత శ్రీ పిడపర్తి ఎఱ్ఱా. పిడపర్తి, తెనాలి తాలూకా, గుంటూరు జిల్లా మూల్యం రూ 0-12-0.

సాంఘిక నాటకాలు కవలలూ కావ్యాలూ వ్రాసేవారికి సంఘంమీద అట్లా విరుచుకొని పడిపోవాలని మనుసు మూఢాచారాలకు విరుగుడు మూఢ విమర్శకాదు భారతీయ సమాజం అంతా ఒకటే అనుకుంటే, అంతకంటే సాహిత్యోపజీవి చేయగల ఘనకార్యం వేరే ఉండదు మన సమాజం ఆర్థికంగా, సాంఘికంగా, మత విషయికంగా, విద్యా విషయికంగా, ఒడగని పొరలుగా రూపొందింది, ఎంత గాలి విచినా ఆకుఆకు తాకని రక్షకవలాగా తయారైంది కానీ అదంతా ఒకటేనా! ఒకటేనా ఎందుబట్టి? అది ఇంతవరకూ సరిగా ప్రచారంకాని సంగతి దాన్ని విడమర్చి చెప్పడమే లక్ష్యంగా నాటకాలు నవలలూ కావ్యాలూ సృష్టి అవుతే, సమాజానికి సాహిత్యం చేకూర్చుకల ప్రయోజనం సిద్ధిస్తుంది

మాల మాదిగల కంటే కూడులకు ఎక్కువ దక్కువ వచ్చునని, కూడులు కంటే వైశ్యులు మెరుగనీ, వారిని మించినవారు క్షత్రియులనీ, ఈ అందరికంటే విస్తారులు బ్రాహ్మణులనీ అనుకొనడం ఒక చారిత్రికం పైకి (!) కాబాలని కులంపేరు మార్చుకొనడం 'మరొక చర్రి పై (?) కులంవాడికి ఎక్కువ తెలిసి ఉండాలి అని అనుకొనడమే మూఢనమ్మకం—ఆ నమ్మకాన్ని ఆధారం చేసుకొని ఏమి చెప్పినా ఏమి వ్రాసినా, అది పార్శ్వజనీనమైన సంతృప్తి నివ్వదు, కొద్దిమందికి నచ్చవచ్చు

కుల సమస్యకు సంబంధించినంతవరకూ తక్కువ వారము అనుకొనడం ఎంత అనాగరకలక్షణమో ఎక్కువ వారము అనుకొనడం కూడా అంతే అనాగరక లక్షణం

ఈ సత్యం ఈనాటి విద్యావంతులకు బోధపడనిదే, ఈ హయాంలో జరిగే సమాజసేవ ఉత్కృష్టమయినదే కాబోదు

ఇక ప్రస్తుత విషయము ఎఱ్ఱాగారి 'పశ్చాత్తాపం' ముందు తమ సంఘం (హరిజన క్రైస్తవ) లో వున్న మూఢాచారాల నిర్మూలనం మంచి పుచ్చుకున్నా మూలలు మూడిగలుగా నే ఉండిపోదాము అనేవారికోసం ప్రబోధప్రేరితంగా వ్రాసిన నాటకం చదువుకున్న యువతీ యువకులు అంతర్జాతీయ వివాహాలు చేసుకొనడంద్వారా యీ హరిజన క్రైస్తవులలో కలయికతప్పనిసరి అవుతుంది ఆ చదువుకున్న యువతీ యువకులకు ప్రభుత్వోద్యోగాల జోరికి, వారు తమ తమ గ్రామాలకు ఇళ్ళస్థలాలు వగైరాలు లభింపజేయడంలో తోడ్పడతారు. అడ్డమైన నాయకమ్మన్యుల చుట్టూ తిరిగేబదులు ఇలా పనులు చేయించుకోవాలని చెప్పడం మేలే. సుబోధకమైన ఇతివృత్తంగా కూడా చెప్పుకోవచ్చు

కానీ ఏదుపూలేని కొంతమ్మ పాత్ర హృదయంగా ఉంది ఇలాంటి గృహిణులు మనదేశంలో అనేకులున్నారు ఆమెచేత ఉపన్యాసాలు లిప్పించలేదు రచయిత ఆమె పాత్ర కల్పితమైనా సహజమైనది అయితే ఎఱ్ఱాగారు అనేకులచేత ఉపన్యాసాలు కొంచెం వింత కలిగిస్తుంది. సూర్యుడు, చుక్కలు, భావము, దేశపటము, దేవుడు ప్రపంచం, సూర్యకాంతి, కారాగృహం, మార్చబడి, ఉత్తర క్రియలు, రెండు గడియల కాలం, విషం, జీర్ణకోశం—ఇలా ఒకటేమిటి - సవాలక్ష సర్వసాధారణమైన పదాలకు ఇంగ్లీషు తిర్జుమా తెలుగుకో పైగా పరమాత్మకు, పరమాత్మ అని ఆంగ్లంలో కుండలీకరణ పెందుకో తెలుగు పదాలకి తెలుగు అర్థాలిస్తూ వ్రాసివేస్తూ, ఈ అధునాతన నీర్వాణ మహామంత్రాతత్వరాలు ఎవరికోసం వ్రాసినట్లుకి ఏపరమార్థం ఆశించి వ్రాసినట్లుకి ఆంగ్ల భాషా సహాయం లేనిదే సంధ్యావందనం అర్థంకాదూ?

సైనిక సమాచార్

(తెలుగు)

1957 రిపబ్లిక్ దిన సంచిక ప్రకాశకులు సైనిక సమాచార్, 'బి' బ్లాక్, న్యూఢిల్లీ

దీనిలో అనేకులు ఆంధ్ర కథా రచయితలుకూడా వ్రాశారు-సైనిక శాఖలో పనిచేసేవారు చేసిన చిత్రాలలో బహుమతి పందుకున్న బొమ్మలను తేశారు సైనికుల ఆనందంకోసం, (వారిని నవ్వులాటకు పట్టించుచూపే) చేసిన వ్యంగ్య చిత్రాలున్నాయి [జి. కె.]

అమృతగడియలు

రచయిత యడ్లపల్లి కుటుంబరావు, తెలుగుపండితులు, మునిసిపల్ హైస్కూల్, తెనాలి వెల రిఅణాలు

భారతదేశం మొగలుల దండయాత్రలతో బాధపడ్డున్నప్పుడు వాటి నెదుర్కొనడానికి ఎందరో వీర పురుషులు నిజాహారాలు సైతం త్యజించి పోరాడారు అలాటి మహనీయులలో రాణా ప్రతాపుడొకడు

అడవిలో ప్రతాపుని భార్య లక్ష్మీబాయి ఆతిథ్యం స్వీకరించి భారతీయుల మర్యాద తెలాటివో గ్రంహించాడు అక్బరు తాను వచ్చినపని దాస్యచింతితో-లభించినది అతిథి సత్కారం

కుటుంబరావుగారు ఈ వీరవరితాన్ని ఏకాంకికగా వ్రాశారు.

—గోపాలరావు

దైవసహాయం నమ్ము: పాడుకో

అశోకవనం (రామాయణ సుందరకాండ 150 పద్యము 11½ (రామచంద్రకవి కుటీరం, బ్రాడీపేట 1/15 గుంటూరు.)

యాత్రామార్గదర్శి: యాత్రికుల కల్పతరువు 2 భాగములు భా రు. 4/- పుటలు 1026 బ్లాకులు 800. శ్రీ రామనామక్షేత్రము, గుంటూరు-1

ఉత్తమ గ్రంథములు

శ్రీ భద్రాచలక్షేత్ర చరిత్ర	1-8-0
ఆంధ్రుల చరిత్ర	1-8-0
యాదుల చరిత్ర	1-8-0
ఛాయ-రేడియో నాటికలు	2-0-0
టాల్‌స్టాయి జీవితం	1-0-0
వ్యవసాయ సామెతలు	0-12-0

విశ్వ సాహిత్యమాల, రాజమండ్రి

శ్రీ బృహత్స్తోత్ర రత్నాకరం

దివ్యజ్ఞానులగు మహనీయులు రచించిన 264 పవిత్రస్తోత్రరత్నములు, కావ్యదాయకములు విశాయకి 5, మహాలక్ష్మి 70, శివ 68, శ్రీరామ 24, కంగాదిదేవర 20, శ్రీదేవి 27, నవగ్రహ 86, పేజాం 611 564 పేజీలు ధరరు 6-0 0 పోస్టేజి 1-6-0.

మంత్ర రత్నాకరము

దేవతల మూల మంత్రములు 271, ధ్యానచిత్రాలు 85, యంత్రములు 88, కవచము యు వ్యాఖ్య, యంత్రోద్ధారము, జీవపూజ, నిత్యార్చన, మంత్ర సిద్ధి, షట్కర్మ నిరూపణాదులు, పాత పూర్పు ధర రు. 12 పోస్టేజి 1-8-0

M G Subbaraya Sastri & Sons
18 Krishna Agraharam Madras-1

"అమ్మకము - 1946 Ford V 8, మంచి రన్నింగు కండిషనులో అద్భుతముకుగాని, చిన్నకారుతో మార్చుకుగాని సిద్ధముగా వున్నది - వివరములకు కాట్ర పాటిలక్ష్మి నరశింహం అడ్వకేటు అరండలుపేట 1వ లైను, గుంటూరు."

New Arrivals From The Soviet Union

How The Soviet Union Is Governed by—V Karpinsky (Hindi)	0	2	0
He came back by Boris Polevi (A Novel)	0	4	0
The Rout by A Fadeyev (A Novel)	1	10	0
The Cherry Orchard by Anton Chekhov	0	9	0
Mumu by I S Turgenev	0	5	0
Five Plays by Maxim Gorky	2	9	0
The Ionosphere And Its Riddles by F I Chestnov	0	5	0
Soviet Turkmenistan by P Skosyrev	2	3	0
On Marx's Capital by F Engels	0	2	0
The Origin Of The Earth And Planets by Boris Levin	0	9	0
Soviet Women Enjoy Equal Rights With Men Report by K P Gorshenin	0	1	0
Women s Right To Education In The U S S R by L Dubrovina	0	1	0
Public Health And Maternity And Child Care Protection In the U S S R. by M D Kovrigna	0	1	0
Equality Of Women In The Economic Sphere by N Popova	0	1	0
Soviet Women Have Equal Political Rights With Men And Take An Active Part In Government by Academician A M Pacratova	0	1	0
Soviet Women In Science, Culture And Art by T M Zuyeva	0	1	0
Social Security In The U S S R by N A Muravyova	0	1	0

Postage Extra

చందాలు దిగువపోట్ల తీసుకొనబడును:

న్యూ సెంచరీ బుక్ హౌస్, 199, మౌంట్ రోడ్డు, మద్రాసు; విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, బర్కింగ్ హాంపేట, విజయవాడ; పీపుల్స్ బుక్ హౌస్, నిజాంపాగా రోడ్డు, హైదరాబాద్, పీపుల్స్ బుక్ హౌస్, కాట్రగడ్డ రోడ్డు, సికింద్రాబాద్, నవయుగ బుక్ హౌస్, బ్రాడీపేట, గుంటూరు

V/O MEZDUNARODNAYA KNIGA, Moscow 200, U.S.S.R.

ఎక్కువ ఎంట్రీలు పంపినవారికి ప్రత్యేక బహుమతి రు 1,000.

రిజిష్టర్డ్ నెం 57 **గెల్వడ్డి** రూ. 75,000 పోటీ నెం 116 D.

మొదటి బహుమతి (ఆల్ కరక్టుకు) రు 65,000 రెండవ బహుమతి (మొదటి 8 నెంబర్లు కరక్టుకు) రు 10,000 ప్రతి ఎంట్రీ రు 1, 6 ఎంట్రీలకు రూ 5 మించు లేదు

16-8-57 ఫలితములు లేదు 26-8-57 4 నుండి 8 వరకుగల అంకెలను వాడిన అంకెను వాడకుండ మొత్తము చెప్పినచో 30 రాశులను బహుమతులు వసూలునుబట్టి మూడు చుండును ఫలితము అక్టోబరు తొలిముగింపు ఎంట్రీలు చేసిన ఎంట్రీ ఫీజు రూపాయ ఎం ఒ రశీదు లేక అన్‌రిజిస్టర్డ్ ఐపిఓ లో పంపవలెను ఇంగ్లీషులో వ్రాయండి

GOVIND PUBLICATION, (A. P.) Vepery, MADRAS-7.

నెం 114 ఫలితం 29-6-8-10-7; 1వ బహుమతి రు 912-4-0 (24 మందికి) 2వ బహుమతి రు 246-8-0 (27 మందికి)

రుతుక్రమం ఆలస్యమైతే?
వివాహపడినట్టు పుట్టబోయేబిడ్డ
దేవి పిల్లు వాడండి
"దేవి పిల్లు, ముఖ్యంగా ఆలస్యమైన క్రమంగాకాక తొలుత బాధకలుగుచున్నపుడు తీసికొనినట్లయితే ఇవి ఋతుక్రమమును తిరిగి ప్రవర్తింపజేయును"
SEENU & CO GRAMS 'ORCAS' (ESTD 1948) PHONE 55387
(ADVT PERMITTED UNDER R O NO 108-1121 DEAL M.)
28 THANDAVARAYA GRAMANI STREET MADRAS-31.

శ్రీసూర్యఆయుర్వేదనిలయం, పిఠాపురం
అర్భరిపు - 32 బిళ్లలు రు 4-0-0
మూలవ్యాధులకు, కాలేజుకు త్వరితముగా తగ్గించును
రుజహరి - 32 బిళ్లలు రు 4-0 0
మేహబాధలు, విరిగిన కర్ణములు మత్తులకు తగ్గించును
మా బ్రాంచీలో వివరములు తెలుసుకొనవచ్చును
బ్రాంచీలు: అనకాపల్లి అవ్వవరం, కాకినాడ కిర్లంపూడి, గుడివాడ, చీరాల, చోడవరం వాడేపల్లిగూడెం, తుని, నిడదవోలు, పాలకొల్లు భీమవరం, రాజమండ్రి, విజయవాడ, విశాఖపట్నం
ఎజెంట్స్: ద్రాక్షారం

ప్లా జా - (కు ద్రా కు)
3-3-57 ఆదివారం ఉ॥ 10 గంటలకు
"చిన్న కోడలు" (తెలుగు)
కృష్ణకుమారి, డా॥ సుబ్బారావు

నారసింహ లేహ్యము
ఇంగారుతో చేరినది. మేహము ఎక్కిళ్ళు, విస్తృతిని మొదలగు వాటిని హరించి ఆరోగ్యము కలిగించును 30తు శక్తి రు 3-4 పోస్టేజి రు 1/1
శ్రీ ఏ ఎం కో, "ఆయుర్వేదనమాజం" పెరిడేకి నెల్లూరు జిల్లా

భారత దేశపు విద్యా సమస్య

కె. జి. సయిదీన్

ఈ రోజులలో పత్రికలలో విద్యను గురించి ప్రతివారు ఎన్నో విషయాలు చదువుతూనే వున్నారు ప్లాటు ఫారములు ఉపన్యాసములలో కూడా ఎంతో వింటూనే వున్నారు అందు చేత ఈసమస్యను గురించి సరిగ్రొత్తగా గాని, అపురూపమైనదిగాగాని ఏమైనా చెప్పడం నిజంగా చాలా కష్టమైన విషయమే ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ప్రతివారికి ఈసమస్యతో ఇంతో అంతో సంబంధం ఉంది తీరుతోంది ఎందుచేతనంటే సామాన్య ప్రజానీకానికి సంబంధించిన ఒక నిత్య నైమిత్తిక సమస్య కాబట్టి వైద్యమో, తత్వశాస్త్రమో, భౌతిక శాస్త్రమో అయితే అది ప్రత్యేక శాస్త్రం కాబట్టి సామాన్య మానవుడికి దానిపట్ల కొంత గౌరవం ఉండడం కద్దు కాని విద్య అన్నటువంటిది మొత్తంమీద అలాంటిది కాదు

అందుచేత ప్రతివారున్నూ, తెలిసో తెలియకో, విద్యావిషయాలు గురించి, బ్రహ్మాండమైన విమర్శలు తీర్పులూ యిస్తూ వుండడం నిజానికి క్షంతవ్యమే ఇందులో చమత్కార మేమిటంటే యీ విమర్శకుల విమర్శలు వారివిజ్ఞానికి అనుభవానికి కేవలమున్నూ వ్యతిరేకంగా వుండడం

గోరంత విజ్ఞానమైతే విమర్శ కొండంత అల్లావుంది వ్యవహారం

నిత్యా యీ విద్యావ్యవహారంలో మునిగితేలే ఉపాధ్యాయుడు కిమ్మనడంలేదు విద్యా విధానాన్ని లేదా ప్రత్యేక విద్యా సంస్థలని నిర్వహించే బాధ్యతగల విద్యావేత్త అయినా ఈ విషయాలలో గట్టిగా విమర్శించడానికి జంకుతాడు. కాని సామాన్యులైన విమర్శకాగ్రేసరులు మాత్రము ఎంతో ధీమాతో తమ అమూల్యాభిప్రాయాలు పత్రికలలో వెలారుస్తున్నారు విద్యా విధానాన్ని విమర్శించి గ్రొత్త సూచనలు చేస్తూనే ఉన్నారు

క్లిష్ట సమస్య

నిజానికి ఇదంతా మెచ్చుకోదగ్గదే ఎందువల్ల నంటే ఈ సమస్య పట్ల ప్రజానీకానికి ఎంత శ్రద్ధ ఉన్నదో దీనిని బట్టి తెలుస్తోంది, కాస్తైతే నిర్మాణ యుతంగా ఆలోచించి చిన పక్షంలో, ఇటువంటిది ఏమంత సహాయకారి కాదు అసలు ఈ సమస్య ఎంత క్లిష్టమైనదో, విద్యావిధానాన్ని తిరగ దిద్దడంలో జాతీయావసరాలు, ఆశయాలకి, అనుగుణ్యంగా ఈ విధానాన్ని మార్చడంలో ఇంతవరకు ఏమేమి సాధించారో ఇటువంటి విమర్శకులకు పట్టడంలేదు అందువల్ల ఇట్టి విమర్శ సహాయకారి కాదంటున్నాను

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినదిలగాయితు విద్యావిషయంలో ఎంతో అభివృద్ధి జరిగిందనడం నిస్సందేహం. నేనిప్పుడు ఈ ప్రసంగంలో అంకెలూ అవీ యివ్వ దలుచుకోలేదు కేంద్ర ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖవారూ వివిధ రాష్ట్రాలలో విద్యాశాఖలవారూ ఇందుగురించి ఏటేటా ప్రచురిస్తున్న ప్రచురణలు చూచుకుంటే కాలసిన వారికి అదంతా తెలుస్తుంది ఒకటి మటుకు తప్పక గ్రహించగల్గుతారు ఆర్థికంగా, ఇతరత్రా, ఎన్నో ఇబ్బందులున్నా జాతీయమైన ఇతర ముఖ్యావసరాలు ఇంకెన్నో వుండినా, అన్నీ ఎదుర్కొంటూనే, ఈ కాలంలో విద్యావకాశాలు ఎక్కువచేయడంలోనేమి, కొత్త కార్యక్రమాలపాలు అనేకరంగాలలో ఆరభించటంలోనేమి ఎంతో జరిగిందని తెలుసుకోగలుగుతారు

తృప్తికరమైనఅభ్యుదయం

ఒక దశాబ్ది కిందటి పరిస్థితితో పోల్చిచూస్తే, ఈ మన దేశంవున్న భూగోళ ప్రాంతంలోని యితర దేశాలలో జరుగుతూవున్నదానితో పోల్చిచూసినా, మన మువిద్యావిషయంలో సాధించినపురోభివృద్ధి చాలా తృప్తికరంగానే వుంది కాని మనము ఇంకా ఎంత సాధించాలో, ఎన్నెన్ని లక్ష్యాలు సిద్ధింపచేసుకోవాలో, ఆలోచించుకుంటే, విద్యావిషయంలో మనమింకా-అభివృద్ధి చాలాచాలా దూరమే వెళ్ళాలి. ఏతావాతా, అన్ని విషయాలలోనూ ఆలోచిస్తే పరిస్థితి, నాకు తోస్తున్నంతవరకూ ఆశాజనకంగానే వుంది ఇలా అని భుజాలు ఎగరవేసుకోనూ కూడదు. కుంగిపోనవసరమున్నూ లేదు

అయితే యీ నా తీర్పుకి ఆధారం ఏమిటికి? ఇంతవరకూ విద్యా విధానం విషయంలో నిక్కచ్చిగా సాధించినవి చాలానే వున్నాయి. కానైతే కేవలమూ ఇదుగో ఇంతగా సాధించాము. అంతచేశామూ-అన్న రాశి ప్రమాణం మీద కాదు నేను ఈ అభిప్రాయానికి రావడం మన విద్యా విధానంలో మార్పులు ఎటువంటివి సంకల్పించామో అవి ఏ పద్ధతిలో సాగిస్తున్నామో-అది ఆధారంగా నేను యీ తీర్పు చెప్పుతున్నాను మన విద్యా విధానాన్ని తిరగదిద్ద విషయంలో మనము ఈదేశంలో స్థాపించదలచుకొన్న సాంఘిక ఆర్థిక వ్యవస్థకు అనుగుణ్యంగానూ ఈదేశంలో పౌరుని వ్యక్తిత్వానికి తగురీతిగానూ ఈ ప్రయత్నాన్ని మనసారా ప్రమత్తతతో కృషి చేస్తున్నాము యిప్పుడు జరుగుతూ వున్న ముఖ్యమైన మార్పులు సాకల్యంగా పరికిస్తే నేను నేదేమిటో స్పష్టపడుతుంది

ప్రస్తుతం యీ దేశంలో వున్న సాంఘిక వ్యవస్థ కొంచెం హెచ్చుతగ్గుగా మధ్యయుగపు నాటిది దీని బదులు ఒక సోషలిస్టు సమాజాన్ని ఏర్పరచాలని మన అందోళన ప్రతిపాదుడు యిస్తాపూర్వకంగా సంఘం వ్యవహారాలలో సహకరించ గలిగే వ్యవస్థ సంఘంలో కాపాడు అన్నది కేవలమూ హోదాకు సంబంధించినదే కాక సాంఘికంగా నిర్దుష్టమైన విలువలరీత్యా ఏర్పడగల గౌరవాన్ని బట్టి ఉండేటటువంటి వ్యవస్థ సంఘంలో ఒకరికొకరు పీడించటమన్నది గౌరవించకుండానూ, సమర్థతతో హృదయ పూర్వకంగా సమాజానికి ఉపకరించేటటువంటి కార్యకలాపాలవల్లనే గౌరవమర్యాదలన్నవి ఏర్పడేటట్లున్నూ చేయడానికి మన యత్నము

ఈదేశంలో యిప్పుడు లేనిదే విద్య అంటూ వుంది మన విద్యా విధానానికి ఇది ప్రాతిపదికగా నిర్ణయించాము దీని ఉద్దేశ్యమూ, లక్ష్యమూ సరిగ్గా యిప్పుడు నేను చెప్పినదే ఈ లేనిదే విద్య సాంఘికమైన మార్పులు చేయడానికి ప్రధాన సాధనంగానే గాంధి మహాత్ముడు ఉద్దేశించాడు ఈ విద్యా పద్ధతిలో లక్ష్యంతోకూడిన, ఉపయుక్తమైన కార్యకలాపము అన్నటువంటి విద్యకి ఆది, అంతమూ కూడాను పాఠశాలని నిత్యజీవితంతో కలిపేటటువంటి ఒక నిబంధనగా ఇటువంటి కార్యకలాపాన్ని ఈ లేనిదే విద్యలో చేర్చారు మన విద్యావిధానంవల్ల ఇంతకుముందు నేను చెప్పినటువంటి నిజమైన సాంఘిక నేపథ్యాలను తయారు చేయగలిగామంటే జాతీయాదర్శాన్ని సాధించడంలో చాలా చేసామనే చెప్పకోవచ్చు

బహుళార్థ సాధక పాఠశాలలు

ఒక్క లేనిదే విద్య దశలోనేకాదు సెకండరీ విద్యా విధాన విషయంలో కూడా ఇటువంటిదే ఒక మార్పు జరుగుతోంది. దూరంగా ఆలోచిస్తే దీనివల్ల కూడా ఎంతో ఫలితం వుండబోతోంది ప్రస్తుతము పాఠశాలల్లో విద్యార్థులు కేవలమూ పుస్తకాల శాయుల్లుగా తయారవుతున్నారు. ఈ పద్ధతికి బదులు యీ గ్రామ్మ స్కూళ్ళలో విద్యార్థుల భిన్న భిన్నమైన అభిరుచులకు తగినన్ని ఏర్పాట్లుంటవి ఈ స్కూళ్లలో విద్యా ప్రణాళిక కేవలమూ వివిధ విషయాల పరిజ్ఞానాన్ని పుస్తకాలద్వారా అందించడంతో ఆగడంలేదు. జీవితంలో పనికి వచ్చేటటువంటి వ్యవహారాయను జ్ఞానిజ్ఞము, గృహస్థాశ్రమము, కళలు, చేతి పనులు, ఇత్యాది అనేక విషయాలు కూడా విద్యార్థులు యీ గ్రామ్మ ప్రణాళికద్వారా నేర్చుకోగలుగుతారు. కేవలమూ జీవిక సంపాదించుకోవడానికి తగిన సమర్థత ఏర్పడే యుక్తతీ యుక్తతలను తయారుచేయడము మాత్రమే మన లక్ష్యమనకోడు విద్యార్థులలో శక్తి సామర్థ్యాలు కళ కళలాడుగా ఉంటవి అన్నిరకాలవారూ ఈ గ్రామ్మ పాఠశాలలో తమ అభిరుచులకు అనుగుణమైన రీతిగా సమర్థత సంపాదించడానికి అవకాశాలు ఏర్పడడంకూడా మన ఉద్దేశ్యం

బోధనా పద్ధతులలో ఆధునికమైన మార్పులు

ఒక్క విద్యాప్రణాళికను మార్చడం తోటనే అంతా అవడంలేదు బోధనా పద్ధతులుకూడా ఆధునికం కావాలి విద్య నేర్చుకోవడం అన్నటువంటిది కేవలమూ భట్టీయం కొట్టడము. విషయ గ్రహణ మన్నది కేవలమూ మెదడుతో చరిత్రశాస్త్రము మెదలైనవాటిలో విషయాల గ్రహించుటమాత్రమే కాదనీ, కళలు తరుబడిగా మానవజాతి సాధించుతూ వచ్చిన నిర్మాణయుతమైన అనేక వృత్తుల ద్వారానూ, కార్యకలాపాల ద్వారానూ, సంస్కృతి పరిజ్ఞానము కలిగించవచ్చునని నచ్చ చెప్పడం కష్టమైన విషయమే పాఠశాలలు పట్టుకొని వేలాడే తలితండ్రులూ, ఉపాధ్యాయులూ మాత్రమేకాక విశ్వవిద్యాలయాలవారు కూడా సరిగ్రొత్తఅయిన దృష్టితో ఈ సమస్యను చూడలేకపోతున్నారు అందువల్ల ఎంతో అవసరమైన ఈ మార్పు జరగడంలో కొంత మందకొడితనము వున్నా ఈ మార్పు భాగము వేరుపోకుండాకొంటున్నదని చెప్పడానికి సూచన అన్నవి

కళాశాలలో విద్య

కళాశాలలోనేమి, విశ్వవిద్యాలయాలలోనేమి విద్యార్థులకు ఉండే లోటుపాట్లకు కారణం కొంతవరకూ, అంతకుముందు విద్యాదశలో వారికి ఎదురైన పరిస్థితులు, ఆర్థికాది విషయాలూ, మరికొంత పరీక్షలవల్ల కంటుపడే అసలైన విషయ పరిజ్ఞానమూ

కాలేజీ దశలో కూడా ప్రభుత్వము అనేక చర్యలు తీసుకుంటున్నారు ఆలోచనాశక్తి వృద్ధిపొందడానికి తగు పద్ధతులు, పట్టభద్రులైన తరువాత ఆయా ప్రత్యేక విషయాలలో పరిశోధనకు అవకాశాలు, కేవలమూ ఆయా విద్యార్థుల చదివే ప్రత్యేక విషయాలు నివా మిగతా సబ్జెక్టులలో ఏ మాత్రమూ పరిజ్ఞానము లేకుండా వుంటున్న త్రస్తుత పరిస్థితి పోవడానికిగాను విపులమైన విద్యా ప్రణాళిక ఏర్పర్చడమూ, లైబ్రరీలు, లేబరేటరీలు, హాస్టల్సు, ఇప్పటికన్న ఇంకా ఎక్కువ చెయ్యడం, పరీక్షలు యిప్పటికన్నా యింకా సబబుగా ఉండేటట్లు చేయడమూ—ఇలాంటి వెన్నో చర్యలు తీసుకొంటున్నారు.

సాంకేతిక విద్యకు సంబంధించినంత వరకూ, విద్యావకాశాలు విస్తృతం చేయడంలోనేమి, ప్రమాణాలు ఉచ్చస్థితికి తీసుకు రావడంలోనేమి, జరుగుతున్న కృషి యిక్కడ చెప్పడము చరిత్రచరణము అవుతుంది ఇదంతా జగద్విదితమే

సాంఘిక విద్య

అందరూ ఎరిగిన ఈ విద్యా దశలలో ఇటా సాగుతూవున్న మార్పులేగాక ఇటీవల సంవత్సరాలలో వయోజన సాంఘిక విద్య గురించిన్నీ, సాంఘిక సంక్షేమానికి సంబంధించిన ఎన్నో కార్యక్రమాలపాల గురించిన్నీ, శిశు యువజన సంక్షేమ కార్యక్రమాలగురించిన్నీ, వాఙ్మయ, నాట్య, నాటక, గాన కళాది విషయాలలో ప్రజానీకానికి సంస్కృతి పునరుజ్జీవనము కలగజేయడానికిన్నీ, చాలా కృషి జరుగుతోంది ఒకానొక ప్రభుత్వము అసలు విద్యామంత్రిత్వశాఖకే సంబంధం ఎందుకు ఉండాలన్న ధోరణి ఉండేది!

విద్యా విషయాలలో ప్రమాణాలు పడిపోవుట

ఇంత చెప్పాను కాని, చాలామంది ఒక చిక్కు ప్రశ్న వేస్తున్నారు! అని నాకు తెలుసు! ఇదంతా జరుగుతూంటే, విద్యా విషయాలలో ప్రమాణాలు పడిపోతున్నవని లోకమంతా గోలపెట్టడం దేనికి? విద్యార్థులలో క్రమశిక్షణ లేకపోవడమన్నది చిలికి చిలికి గాలివానగా ఒక బ్రహ్మాండమైన సమస్యగా తయారవుతున్నది ఎందువల్ల? విద్యా విధానపు ఫలితాలనురించి యింత ఆసంతృప్తి నిరుద్యోగసమస్యనీ ఇతర సాంఘిక ఆర్థిక వ్యాధుల్నీ యీ విద్యా విధానము పరిష్కరించలేకపోతున్నదన్న విమర్శ ఎందుకని?

ఇటువంటి చిన్న వ్యాసంలో ఈ ప్రశ్న లన్నింటికీ పూర్తిగా తృప్తికరంగా సమాధానం యివ్వడం జరిగే పనికాదు కాని అనేకమైన జవాబులున్నవి విమర్శకి కాబ్లండవు! అందులోనూ కొన్ని విమర్శలకు అసలుండవు! ఈ విమర్శ లటువంటివే ఉదాహరణకు, ఎంత శ్రేష్ఠమైనదేనా కానీయ్యండి, కేవలమూ విద్యావిధానమే నిరుద్యోగ సమస్యను పరిష్కరించగలదనుకోవడము శుద్ధిపొరపాటు కొంత వరకూ దోడ్పడగలదు అంతమాత్రమే

ఒక ప్రధానవిషయము

ఇటువంటి విమర్శలు ఎంతవరకూ సబబుగావున్నదీ, తేల్చాలంటే ప్రధానంగా ఎన్నదగిన విషయము కాలానికి సంబంధించినది అంతా పైములోవుంది మన జాతీయ జీవనానికి కాధ్యకలు నిర్వహించడానికి మనకు కలిగిన అవకాశం ఒక్క పది సంవత్సరాల పాటిది మాత్రమే అందునా, ఈ దశాబ్దికాలంలోనూ ఈ జాతి ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొనవలసి వచ్చింది ఈ పది సంవత్సరాల కాలంలోనూ మొదటి సంవత్సరాలలో అసలు భారత జాతి మనుగడకే ముప్పు ఏర్పడింది ఈ ప్రాథమిక కాలంలో, శతాబ్దులుకాలగిన కష్టనష్టాలు భరిస్తేనే ఒక పరిణతి విద్యా విధానాన్ని సృష్టించడం, గారడీ వాళ్లు పోర్లించిన బుట్టక్రింద నుంచి మామిడిచెట్టు మెలిపించినట్లు ఇంద్రజాలము చేయడం—అయ్యే పనికాదు

విద్యా విధానమే కానియ్యండి, మనుష్యులలో మార్పులు తేవడానికి ప్రయత్నించే ఆర్థిక సాంఘిక రాజకీయోద్యమాలే కానియ్యండి ఒకరోజులో అయ్యేవి కావు ఎంతో కాలము పుచ్చుకుంటాయి మానవచరిత్రలో అత్యద్భుతమైన ఒక ఉద్యమానికి గాంధీజీ నాయకత్వం వహించారు పల్లెలలో, పట్టణాలలో 30 సంవత్సరాలపాటు కృషిచేశారు నిజాయితీ, మేధాశక్తి, అద్భుతమైన వ్యక్తిత్వమూ ఉన్న దీక్షాపరులైన కార్య నిర్వాహకులతో ఆయన ఈ ఉద్యమాన్ని నడిపించారు అయినా, సంఘంలోనించి కుళ, మతతత్వము, అసహనము, పదవీ వ్యామోహం, లంచగొండితనము, స్వార్థపరత్వము—ఏ దుష్ట లక్షణాలు నిర్మూలించడానికి గాంధిమహాత్ముడు అపూర్వమైన పోరాటాన్ని సాగించారో అవి పోలేదు అయన ఈ విషయంలో నాందీ ప్రస్తావన మాత్రము జరిపారు భరతవాక్యము వినడానికి ఇంకెంతో కాలం పడుతుంది ఆటుపంటప్పుడు గాంధీగారి అమోఘమైన వ్యక్తిత్వం గానీ, ఆయనకి ఉండిన అపూర్వమైన అవకాశాలుగానీ లేని బడిపంతుల్ని, పది, పదిహేను సంవత్సరాలలో విద్యారంగంలో విప్లవాత్మకమైన పరిణామాలు తీసుకురా లేదని ఇప్పుడు దుయ్యపట్టడం ఏమంత సబబు?

విద్యార్థులలో క్రమశిక్షణా లోపము

విద్యార్థులలో క్రమశిక్షణ ఏ మాత్రమూ లేదని వినవస్తోంది విద్యా రంగానికి సంబంధించినవారు నొచ్చుకున్నంతగా ఈ విషయంలో ఇతరులు నిజానికి బాధపడరు కాని ఒకటి అనుకోవాలను ఈ క్రమశిక్షణ లేకపోవడమన్నది—ఈ మాటకి అక్షరాలా ఉన్న అర్థమేగాక లోతుగా ఆలోచించాలని నా కోరిక ఒక్క యువజనులలో మాత్రమేనా? సంఘంలో విస్తరించికొని ఉన్న వ్యాధి గా, ఒకానొక సమస్యగా ఈ క్రమశిక్షణ లేకపోవడమన్నది ఇలా అని నిరుద్యోగులు ఎంతో కాలము పుచ్చుకుంటాయి మానవచరిత్రలో అత్యద్భుతమైన ఒక ఉద్యమానికి గాంధీజీ నాయకత్వం వహించారు పల్లెలలో, పట్టణాలలో 30 సంవత్సరాలపాటు కృషిచేశారు నిజాయితీ, మేధాశక్తి, అద్భుతమైన వ్యక్తిత్వమూ ఉన్న దీక్షాపరులైన కార్య నిర్వాహకులతో ఆయన ఈ ఉద్యమాన్ని నడిపించారు అయినా, సంఘంలోనించి కుళ, మతతత్వము, అసహనము, పదవీ వ్యామోహం, లంచగొండితనము, స్వార్థపరత్వము—ఏ దుష్ట లక్షణాలు నిర్మూలించడానికి గాంధిమహాత్ముడు అపూర్వమైన పోరాటాన్ని సాగించారో అవి పోలేదు అయన ఈ విషయంలో నాందీ ప్రస్తావన మాత్రము జరిపారు భరతవాక్యము వినడానికి ఇంకెంతో కాలం పడుతుంది ఆటుపంటప్పుడు గాంధీగారి అమోఘమైన వ్యక్తిత్వం గానీ, ఆయనకి ఉండిన అపూర్వమైన అవకాశాలుగానీ లేని బడిపంతుల్ని, పది, పదిహేను సంవత్సరాలలో విద్యారంగంలో విప్లవాత్మకమైన పరిణామాలు తీసుకురా లేదని ఇప్పుడు దుయ్యపట్టడం ఏమంత సబబు?

విద్యార్థులలో క్రమశిక్షణా లోపము

విద్యార్థులలో క్రమశిక్షణ ఏ మాత్రమూ లేదని వినవస్తోంది విద్యా రంగానికి సంబంధించినవారు నొచ్చుకున్నంతగా ఈ విషయంలో ఇతరులు నిజానికి బాధపడరు కాని ఒకటి అనుకోవాను ఈ క్రమశిక్షణ లేకపోవడమన్నది—ఈ మాటకి అక్షరాలా ఉన్న అర్థమేగాక లోతుగా ఆలోచించాలని నా కోరిక ఒక్క యువజనులలో మాత్రమేనా? సంఘంలో విస్తరించికొని ఉన్న వ్యాధి గా, ఒకానొక సమస్యగా ఈ క్రమశిక్షణ లేకపోవడమన్నది ఇలా అని నిరుద్యోగులు ఎంతో కాలము పుచ్చుకుంటాయి మానవచరిత్రలో అత్యద్భుతమైన ఒక ఉద్యమానికి గాంధీజీ నాయకత్వం వహించారు పల్లెలలో, పట్టణాలలో 30 సంవత్సరాలపాటు కృషిచేశారు నిజాయితీ, మేధాశక్తి, అద్భుతమైన వ్యక్తిత్వమూ ఉన్న దీక్షాపరులైన కార్య నిర్వాహకులతో ఆయన ఈ ఉద్యమాన్ని నడిపించారు అయినా, సంఘంలోనించి కుళ, మతతత్వము, అసహనము, పదవీ వ్యామోహం, లంచగొండితనము, స్వార్థపరత్వము—ఏ దుష్ట లక్షణాలు నిర్మూలించడానికి గాంధిమహాత్ముడు అపూర్వమైన పోరాటాన్ని సాగించారో అవి పోలేదు అయన ఈ విషయంలో నాందీ ప్రస్తావన మాత్రము జరిపారు భరతవాక్యము వినడానికి ఇంకెంతో కాలం పడుతుంది ఆటుపంటప్పుడు గాంధీగారి అమోఘమైన వ్యక్తిత్వం గానీ, ఆయనకి ఉండిన అపూర్వమైన అవకాశాలుగానీ లేని బడిపంతుల్ని, పది, పదిహేను సంవత్సరాలలో విద్యారంగంలో విప్లవాత్మకమైన పరిణామాలు తీసుకురా లేదని ఇప్పుడు దుయ్యపట్టడం ఏమంత సబబు?

ప్రతిబొట్టు మీ రక్తమును శుభ్రపరచును

శరీరమునకు రక్తమే ప్రాణాధారము రోగక్రిములు రక్తమునందు ప్రవేశించినచో, ఆరోగ్యము చెడును శారీరాదిళ్ళ్ల చాలకాలమునుండి రక్తమును శుభ్రపరచుటలో ప్రపంచఖ్యాతి గడించిన ఔషధము చర్మరోగములు మలేరియా రక్తము చెడిపోవుటచే ఉద్భవించు రోగములనుండి కాపాడి కాపాడుమునకు శక్తి కలిగించి ఆకలి కలిగించి, పరిశుభ్రమైన రక్తమును పుట్టించును రక్తసంబంధమైన రోగములకు, చర్మవ్యాధులకు శారీరాదిళ్ళలో కూడి మణిక్యరస్ తప్పకుండా ఉపయోగించవలెను.

శారిబాదిసల్వ

రక్తమును శుభ్రపరచుటలో ఖ్యాతిగడించినది

సాధన ఔషధాలయ, తక్కా

ఆయుర్వేదమందులు తయారుచేయుటలో ప్రపంచ ఖ్యాతిగడించినది. ప్రపంచములో అన్ని తోట్లా ప్రాంతీలు, ఏజన్సీలు కలవు

ముఖ్యము - డాక్టర్ జోగేష్ చంద్ర ఘోష్, ఎం ఎ, ఆయుర్వేద శాస్త్రి ఎఫ్ సి ఎస్ (లండన్), ఎమ్ ఎస్ ఎస్ (అమెరికా) యిదివరలో బంగాల్ కెమికల్ కెమిస్ట్రీ ప్రొఫెసర్ కలకత్తా సెంటర్ - డాక్టర్ వరేశ్ చంద్రఘోష్ ఎమ్ బి బి ఎస్, ఆయుర్వేద ఆచార్య, 36, గోల్ పారరోడ్డు, కలకత్తా 37

ముఖ్యమైన బ్రాంచి :-17-వి క్రాస్
మైసూరు బ్రాంచి:- 1067, శ్రీరాంపేట బెంగుళూరు 94, సిల్వర్ జూబ్లీ పార్కు రోడ్డు హైదరాబాదు - అబిడ్ రోడ్డు
దక్షిణ ఇండియాలో సోల్ ఏజంట్లు:-
శ్రీనివాస మెడికల్ & ఫాన్సీ మార్ట్, కడప్లా- గుంటూరు జిల్లా
శారిబాదిసల్వ రక్తమును శుభ్రపరచుటలో ఖ్యాతిగడించినది

Statement about ownership and other particulars about
THE ANDHRA PATRIKA (Weekly Edition)
FORM VI
(See Rule 8)
The Registration of Newspapers (Central) Rules 1956

1 Place of Publication — 6 & 7, Thambu Chetty Street, G T Madras
2 Periodicity of its publication — Every Sunday
3 Printer's Name — Sri S RADHAKRISHNA
Nationality: Indian
Address: 6 & 7 Thambu Chetty Street, G T Madras
4 Publisher's Name: Sri S RADHAKRISHNA.
Nationality: Indian
Address: (As above)
5 Editor's Name: Sri S SAMBHU PRASAD
Nationality: Indian
Address: "Deviprabha" 6th Main Road, Raja Annamalaipuram Adyar, Madras.

6 Names and addresses of individuals who own the newspaper and partners or share holders holding more than one per cent of the total capital

Names	Addresses
1 Mrs K Ramayamma	Deviprabha 6th Main Road Raja Annamalaipuram Adyar Madras
2. Mrs S Kamakshamma	Do
3 Mr S Sambhu Prasad	Do
4 Mr S Radhakrishna	6 & 7 Thambu Chetty Street G T Madras

I, S Radhakrishna, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief

S RADHAKRISHNA
Date: 28th February 1957 — Signature of Publisher

వారఫలాలు

1957 మార్చి 3 వ తేదీ నుండి మార్చి 9 వ తేదీ వరకు

గ్రహస్థితి

రవి-బుధ-శుక్రులు (కుంభం) కుజుడు 7 ఉదయం 8 గం 24 నిల నుండి (వృషభం) వక్రగురువు, (కన్య) శని (వృశ్చికం) రాహువు 7 నుండి (తుల) చంద్రుడు (మీన మేష-వృషభాల్లో)

గ్రహరాశ్యాంతర యోగములు

8 గురు-శుక్ర (షడాష్టకం) 8 రవి శని (శ్రేంద్రం) 7 కుజ-శని (యుతి)

అర్థ (వస్తుధారణ) భవిష్యం

ప్రతి-నూలూ-వస్త్రాలూ

ప్రతి ధరలు మరికొంతి పెరుగుతివి వాయిదా వ్యాపార లలో అనుకూలత తగ్గుతుంది

వెండి - బంగారాలు

8, శేష-6, 7 ల్లో మందంలో నిలకడ

నూనెలూ - ఆముదాలూ

వాయిదా వ్యాపారపరిస్థితులు అస్థిరంగా వుంటవి 7, 8 ల్లో గమనించడం అవసరం

వాటాలు

4, 5 ల్లో స్వల్పతేజీ 7, 8, 9 ల్లో మందం - నూలూ - రబ్బరు వాటాలు మరికొంత తగ్గును

మీ లగ్న (రాశి) ఫలం

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1-వపాదం)

ఈ వారంలో రవి - బుధ- శుక్రులు అనుకూలురు గ్రహబలం ఎంతో ప్రోత్సాహకరంగా వున్నందువలన చేపట్టిన ప్రయత్నాలు జయదాయకం అవుతివి ఆరోగ్యం నిలకడగా ఉంటుంది ముఖ్య మిత్రుల సహాయంతో కొన్ని బాధ్యతగల పనులను నిర్వహించ గలుగుతారు కాని తీర్మానించుకొన్న ప్రయాణాలకు, పెట్టుబడులకు, కొంత ఆటంకం రావచ్చు. వ్యవహార సందర్భాలలో మనస్సు కుదుటబరచుకొని స్థిరమయిన అభిప్రాయాలతో మెలగడం అవసరం విద్యార్థి విద్యార్థినులకు తదుపులో ఆసక్తి వుండదు

వృషభం (కృత్తిక 2, 3, 4 రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో రవి-బుధ-గురులు అనుకూలురు. సప్తమ శని రాహుభారం కుటుంబంలో చిన్న ఆరోగ్యాలకు గురి చేయవచ్చు ఇరుగు పొరుగు వాతావరణం సమాధానాన్ని ఇవ్వదు ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా వుంటుంది తలపెట్టిన శుభ పుణ్యకార్యాలు నిర్వఘ్నంగానే నెరవేరుతివి ఒకానొక శుభకార్య సందర్భంలో దూరప్రయాణం కూడా జరుపవలసి వస్తుంది వ్యాపార—ఉద్యోగ రంగంలో ప్రోత్సాహం ఉత్సాహం కలుగుతుంది 4, 5, 6 ల్లో ముఖ్యమయిన వార్తలు వింటారు

మిథునం (మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో శుక్ర-శనులూ 6 వరకు కుజుడూ అనుకూలురు 7 నుండి కుజ రాహు రాశిచలనం ముందు వ్యవహారాలలో జాగ్రత్తను చూపుతుంది వ్యయ కుజ రాశిచలనం తొందర పాటుకూ, అందువల్ల ప్రమాదాలకూ అవకాశం యిస్తుంది పందెం రాహు చలనం ఆసక్త ఆకర్షణలకు గురిచేయవచ్చు ముందు సూచనలను గమనించగల ధీరులు మీరు వ్యాపారవృత్తుల్లో గమనించదగిన మార్పులేమీ వుండవు ఈ రాశి స్త్రీలకు కుటుంబంలో శ్రద్ధాభక్తులు తగ్గువి 5, 6 ల్లో శుభవార్తలు వింటారు

కర్కాటకం (పునర్వసు 4 వ పాదం పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో కుజ-బుధ-శుక్రులు అనుకూలురు మీయోగకారకుడు కుజుడు మిత్రులద్వారా అనేక ప్రయోజనాలు సాధించడానికి అవకాశం యిస్తాడు కాని మీ కోరికలు, ప్రయత్నాలూ కొలదిగానే వుంటవి ఆరోగ్యం నిలకడగా వుంటుంది వ్యాపార వృత్తుల్లో ఆదాయ వృద్ధి అగపడుతుంది ఒక వ్యక్తి అనవసరంగా వ్యవహార సందర్భాలలో జోక్యం కలిగించుకొనడంవల్ల వారికి వచ్చిన కొన్ని సమస్యలు అనుతివి వారాంతంలో సంతోషకరమైన వార్తలు వింటారు

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం)

ఈ వారంలో గురు రవి 7 నుండి కుజుడూ అనుకూలురు. మీ యోగకారకుడు కుజుని రాశిచలనం ఎంతో శుభదాయకమైనది మీ ప్రయత్నాలకు తగిన సాధనసంపత్తి అంతా కుదురుతుంది కాని యీ సంవత్సరంలో (ఆయన శీఘ్ర చారం వల) కొంత ఆలస్యం కలగవచ్చు అంతా మాత్రంతో మీరనిరాశపడ వలసరంవుండదు రాబడీ హోదా పెరుగుతివి ఆరోగ్యం కూడా ప్రోత్సాహకరంగా వుంటుంది వారాంతంలో సంతోషవార్తలు వింటారు

కన్య (ఉత్తర 2, 3, 4, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో రవి బుధ శనులు అనుకూలురు ప్రస్తుతం మీ రదృష్టవంతులు యీ వారంలో 7 నుండి కుజ రాశి చలనం కొన్ని తొందరలనూ బాధ్యతలనూ తగ్గించును స్వల్ప ప్రయత్నంతో పనులు నెరవేరుతివి చేయివదలిన వస్తువాహనాలు మరల లభించే సూచనలు అగపడుతివి కోర్టు వ్యవహార సందర్భాలలో తగిన ముద్దాయి అనుకూలతా ఏర్పడుతుంది యీ రాశి విద్యార్థి విద్యార్థినులకు ప్రయత్నంమీద కొంతచదువు సాగుతుంది 3, 4 శుభవార్తలు

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో శుక్రుడుమాత్రం అనుకూలుడు మీ లగ్నం (రాశి) నుండియే కాక మీ రాశ్యాధిపతి చారంనుండి కూడా చూస్తే పరిస్థితులు అంతా ప్రయోజనకరంగా అగపడవు మీరు మీ ప్రయత్నాలకు ఎంతదూరంలో వున్నారో కూడా తెలియదు మిత్రులెవరో శత్రువులెవరో తెలియక తికమక పడవలసి వస్తుంది అష్టాదశభారం లాంటి విడదీయ వలసిన సమస్యలు తరంగాలు లాగా బయలు దేరుతివి కొంత ఓర్పు అవసరం బుద్ధి మంతులు కాబట్టి-పరిస్థితులను గమనించి పోవడం వల్ల ఎక్కువ మేలు కలుగుతుంది

స్వల్పాదాయకుటుంబాలకు గృహనిర్మాణపథకం

ఆచరణలో అంతరాయాలు

శ్రీ కే. వి. ఆర్. హనుమంతరావు

రాజకీయ స్వాతంత్ర్యాన్ని వినియోగించుకొని మధ్యతరగతి, సామాన్య ప్రజల ఆర్థిక స్థోమతను బాగుపరచేందుకై భారత ప్రభుత్వం జరుపుతున్న కృషి విధానంలో "తక్కువ వాడాయాల ప్రజల గృహనిర్మాణ పథకం ముఖ్యమయినది ఇట్టి గృహనిర్మాణం కొరకు, మొదటి పంచవర్ష ప్రణాళికలో 88 కోట్ల రూపాయలు, ద్వితీయ పంచవర్ష ప్రణాళికయందు 120 కోట్ల రూపాయలు కేటాయించారు మొత్తమునిమీద ఇట్టి గృహనిర్మాణ పథకాలు (1) ప్రభుత్వము సహాయం గల పారిశ్రామికులకు, (2) మధ్య తరగతి - తక్కువవాడాయ ప్రజలకు (3) గ్రామీణులకు మరియు తోట కార్మికులు వగయిరాలకు సంబంధించిన వివిధ అంశములకు సామాన్య ప్రజల గృహవసతి నుద్దేశించి నిర్ణయించబడినవి

మొదటి పంచవర్ష ప్రణాళిక కాలములో, దేశమంతటా, రాష్ట్ర ముఖ్య పట్టణములలోనూ, జిల్లా కేంద్రాలలోనూ యిట్టి గృహాలు సుమారు పదమూడు లక్షలవరకూ నిర్మించబడినవనీ, వీనిలో ఆరులక్షల గృహాలు, ప్రైవేటు రంగమందున్నూ, మిగతా యేడు లక్షల గృహాలూ కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్రప్రభుత్వ శాఖలు, మరియు ఇతర శాఖలచేతనూ నిర్మించబడినవని అంచనా గత 20, 30 సంవత్సరాల చరిత్రను పరిశీలిస్తే, మనదేశంలో నగరాలు, పట్టణాలు జనాభా ప్రతి సంవత్సరము 100కి ముగ్గురునుండి నల్లురు వరకూ పెరుగుతూ వస్తున్నట్లు తెలియుచున్నది. కాగా, సూతన గృహనిర్మాణం మాత్రం 2 నుండి 3 శాతము (శాతము) మాత్రమే పెరిగినది కనుక నగరములు, పట్టణములయందు గూడ గృహవసతికొరత క్రమముగా ఎక్కువ అవుతూవుంది ఇట్టి కొరతను తగ్గించుటకు ప్రభుత్వం ఉద్దేశించినపథకాన్ని మరుసటగా కొనసాగించకపోయినట్లయితే 1961 నాటికి ఈ కొరత బాగాపు రెట్టింపు కాగలదు

ముఖ్యంగా మధ్యతరగతి—తక్కువ వాడాయ సమూహ గృహ నిర్మాణం గత రెండు మూడు సంవత్సరాలుగా అనుకున్నంత త్వరితముగా సాగలేదు (1) కోటి కోటిగా విరివిగా పెరిగిపోతున్న నగరాలు, పట్టణాలు, జిల్లా ముఖ్య పట్టణములయందు, నివేశస్థలాలు కొరకబోవడము, (2) ప్రయివేటు సంస్థలు, వ్యక్తులు పెద్ద విలువచేయగల భవనాల నిర్మాణమునందే శ్రద్ధ వహించి ప్రభుత్వం ఉద్దేశించిన తక్కువవాడాయ గృహాల నిర్మాణ విషయంలో పట్టించుకోక పోవడము, (3) అవసరమయినన్ని గృహ నిర్మాణ సంస్థలు దేశంలో లేకపోవడము, (4) సహకార గృహనిర్మాణం సంస్థల కార్యక్రమం ఆశించినంతగా అభివృద్ధి పొందకపోవడం, మొదలయిన సమస్యలు తలెత్తి ఎన్నో ప్రతిబంధకాలు, అడ్డు వస్తున్నవున్న పని ప్రభుత్వం గూడ గుర్తించిన విషయమే

నిర్మితగృహాల పంపిణీ

ఇక ఇప్పటివరకు నిర్మించిన సుమారు పదమూడు లక్షల గృహముల పంపిణీ విషయంలో ప్రభుత్వ విధానములోగల నిబంధనావళివల్ల మధ్యతరగతి సామాన్య కుటుంబీకుడు, తనకు లభించు పరిమితమైన తక్కువవాడాయమునో గృహాన్ని పొందలేనిస్థితిలో వున్నాడు ప్రస్తుత నిబంధనల ననుసరించి (1) ఒక వ్యక్తి నెలసరి ఆదాయం 125 రూపాయల మించి 300 రూపాయల, వరకు వుండవలెను (2) అట్టి వ్యక్తి తాను ఆక్రమించు యింటి మొత్తం వెలనుంచి 1/6 గాని 1/6 వంతుగాని పైకమును వెంటనే తాను గృహ ప్రవేశమునకు ముందుగా చెల్లించాలి (3) మిగతా మొత్తమును 25 నుంచి 30 సంవత్సరములలో, సమాన నెలసరి వాయిదాలుగా చెల్లించాలి, (4) ఆఖరు వాయిదా చెల్లించువరకు ఇంటిపై యాజమాన్యపు హక్కు సంక్రమించదు

మధ్యతరగతి సామాన్యవ్యక్తి ఒక్కొక్కరి కనీసం రూ॥ 1500 ల నుంచి రూ॥ 2,000 ల వరకు ముందుగా చెల్లించాలి అంటే తనకువచ్చు, పరిమిత, తక్కువవాడాయమునుంచి సేకరించుకొని, చెల్లించాలి అంటే చాలా కష్టమైన విషయము అంతేగాకుండా, అట్టి వ్యక్తికను అఖరు వాయిదాబాపకు పైకం చెల్లించువరకు తను ఆక్రమించు గృహముపై యాజమాన్యపు హక్కు పొందలేడు దురదృష్టవశాత్తూ అట్టి ఇంటి యజమాని ఆకస్మాత్తుగా మరణించినట్లయితే, అతడి తరవాతి వారు (వారసులు) మిగతా నెలసరి వాయిదాలు పూర్తి అగువరకు కట్టవలెను లేనిచో అప్పటివరకు వారు చెల్లించిన పైకం విషయం అటుంచి, గృహాన్ని ఖాళీచేసి వెళ్లవలసిన స్థితికూడా రావచ్చును ఇట్టి దుస్సంఘటనలు తటస్థించడమైతే, ఆగి ప్రభుత్వం వుద్దేశించిన విధానాలకు, కృషికి అంతరాయాన్ని కల్గించాయేమోనన్న ఆందోళన ప్రతి వ్యక్తికి స్ఫురించక మానదు అయితే నెలసరి వాయిదాల్ని గడ్డు సమస్యలేవీ అడ్డుపడకుండా తక్కువవాడాయ గృహ నిర్మాణ పథకాన్ని విజయవంతం చేయుటకు కొన్ని మార్గములు లేక పోలేదు

"భీమా కార్పొరేషన్"

జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాలలో ముఖ్యముగా కేంద్ర ప్రభుత్వము భీమా సంస్థలను జనవరి నెల 1956 సంవత్సరములో జాతీయము చేసినది అప్పటినుంచి ఈ భీమా కంపెనీ లన్నీ నేషనల్ లైఫ్ ఇన్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనే సంస్థగా రూపొంది దేశమంతటా, ముఖ్యనగరాలలోను, పట్టణాలలోనూ, వాడ కార్యాలయాలను నెలకొల్పుకొని పని చురుకుగా సాగిస్తున్నది వీటినిజాతీయం కావడం ద్వారా మధ్య తరగతి ప్రజల ఆర్థికస్థితిని బాగుచేసేందుకై ప్రభుత్వం కృషిసల్పుచున్నదనీ ఆశ్చర్య సఫలం కావడానికి, తద్వారా ప్రభుత్వానికి కూడా లాభం చేకూరే అవకాశాలు ఎన్నో వున్నవి వానిలో ముఖ్యంగా పరిశీలించినట్లయితే ప్రస్తుత గృహనిర్మాణ పథకంలో గల నిబంధనలను మార్చు కోవడానికి, ఇప్పటి వాయిదా ఖరీదు పద్ధతి (Hire Purchase System) మారుగా "జీవిత భీమా పాలసీ" ల ద్వారా గృహ ఖరీదు పద్ధతి (House Purchase through Insurance policy) ప్రవేశపెట్టినట్లయితే ఒక వైపు ప్రభుత్వానికి, మరొక వైపు పౌరసమాజ ప్రజానీకానికి లాభదాయకం కాగలదు. ఈ విధమైన క్రయ విధానాన్ని అవలంబించుటలో ఇప్పటివరకు పూర్తి చేయబడిన సుమారు పదమూడు లక్షల గృహాల విషయంలోను, ఇక ముందు నిర్మించబోయే గృహాల పంపిణీ విషయంలోను, అవలంబించినట్లయితే చాలా వుపయోగకరంగా వుండగలదు ప్రభుత్వ కృషి విధానాలు ఫలించడం ద్వారా పథకం విజయవంతం కాగలదు ఏలనన ఒక వ్యక్తి తాను ఆక్రమించు గృహపు విలువపై జీవిత భీమా పాలసీని పొంది, అట్టి జాబితాపై చెల్లించవలసిన ప్రీమియములు, దఫాలవారీగా నిబంధనల ప్రకారం చెల్లించుచుండాలే, అట్టి వ్యక్తి సలువుగా తనంతే తాను నెలసరి అద్దె యేవిధంగా చెల్లించగలడో అదేమాదిరిగా లైఫ్ ప్రీమియములను చెల్లించగలడు. ఈ పద్ధతిని అవలంబించుటలో వున్న సదవకాశం ఏమంటే ఒకవేళ ఇంటి యజమాని (పాలసీ హోల్డర్) ఆకాల మరణానికి గురిఅయినట్లో, అతని వారసులకు, పాలసీగల పైకంగానికి లేదా ఆక్రమించిన గృహ కైవశంగాని కోరుకొనేహక్కు పొందే లాగున ప్రభుత్వం అవకాశం కల్పించవచ్చు

మరణానంతరాల పాలసీలు

సూచించిన పద్ధతిని సరిపోల్చి చూచుకోవాలంటే, మన దేశంలో మరణానంతరాల క్రింద పన్ను చెల్లించవలసిన వ్యక్తులు, నిబంధనల ప్రకారం తీసుకోవలసిన జీవితభీమా పాలసీలను ప్రభుత్వము అమలులోనికి తెచ్చినది ఇట్టి పాలసీ హోల్డర్ ఒక్కసారిగా పెద్ద మొత్తాన్ని టాక్సుక్రింద చెల్లించవలసి వస్తే అట్టి పన్నుతిడిని తగ్గించుకొని ప్రతి యింటియజమాని అట్టి పాలసీని పొందకుండా వుండడు తద్వారా భీమా కార్పొరేషన్, దేశీయ, సంపూర్ణార్థికవ్యవస్థగా నెలకొల్పబడగలదు.

నిర్మాణ కార్యక్రమం

ఇక ఈ పథకంక్రింద వుద్దేశించిన గృహాలనిర్మాణం, యే విధంగా సాగుతున్నది విచారించవలసి యున్నది. ఇప్పటివరకు ఇట్టి గృహాల్ని నిర్మించుటకై కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలకు కేటాయించిన సొమ్మును, యా రాష్ట్రప్రభుత్వాలు ఇటి నిర్వాహణతోనూటు, (1) మున్సిపల్ కార్పొరేషన్లకు, (2) గృహనిర్మాణ సహకారసంఘాలకు, (3) కొద్ది మొత్తాన్ని మాత్రం స్థలాల అభివృద్ధికి పని కేటాయించుచున్నది

ఇది ఇప్పటివరకు ఆశించినంతగానూ, అనుకున్నంతగానూ, అభివృద్ధి పొందలేకపోయినదని, అందులోనూ ముఖ్యముగా, సహకార గృహనిర్మాణసంస్థలు ఆశించినంతగా అభివృద్ధిని చూపలేకపోయినవనిన్నీ, ప్రభుత్వమే గ్రహించినది దేశములో ఇట్టిసంస్థలు కొన్ని మాత్రమే కార్యక్రమానికి పూనుకున్నవి అథవా, ఇలా తయారయిన సంస్థలు ప్రభుత్వ పథకాన్ని ప్రారంభించుటలో గల ప్రాముఖ్యాన్నిగాని, దాని నిబంధనలనుగాని సరియైన ప్రచారములోనికి తెచ్చి ఆశయాలను ప్రజలకు తెలియజేయలేక పోయినవి.

సహకార గృహనిర్మాణ సంస్థలను ప్రారంభించి ప్రభుత్వం కేటాయించిన మూలధనంనుంచి డబ్బు చేతికి చిక్కువరకుమాత్రం కొద్దిపాటి కృషిసల్పి తమసంస్థకు లభించిన పైకమును, అసలు పనికిగాక తదితరవ్యాపకాలకు వ్యయం చేస్తున్న సందర్భాలుకూడా కోకోలేదు అందువల్లకూడ ఇట్టి సహకారసంస్థల ద్వారాకూడా ప్రభుత్వం ఆశించినంత అభివృద్ధి కనుపించుటలేదు అందుచేత, ఇకముందైనా ఇట్టిసహకార సంఘముల ద్వారానే ప్రభుత్వం అభివృద్ధిని ఆశించినట్లయితే, ఈ సంఘాన్ని సవరదూరేణా డబ్బు కేటాయించడంకన్న, గృహనిర్మాణానికి కావలసిన వస్తువుల రూపంలో సప్లైచేసినట్లయితే బాగుంటుంది. అంతేగాక పనుల అభివృద్ధి తరుచూ తనిఖీచేయటం పరిశీలనకాలను నియమించటంగా చాలా అవసరము

అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తు

[శ్రీ పి. యస్. ప్రకాశదీక్షితులు]

శ్రీ మత్తిరనకయ్య (కనక ప్రవాసి)
(తరుణ సాహితీ సమితి) ఆలమూరు.

సంఘ పరమయిన, జాతి పరమయిన ఒంటిని నిర్మాణం అనే ఊహ ఎంత మహత్తరమయినదో అంత ఉదాత్తమయినది సర్వాంధ్రానికి అవశ్యమయిన అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తు స్థాపన విషయమైన ఆలోచన కూడ ఉదాత్తమైనదే

ఈ భావన ఏ సుముహూర్తమున ఏ మహానీయుని మనసులో పొడమినదో కాని దానికి రూపకల్పన జేయుట సమద్రమునకు-శతయోజన విస్తీర్ణం - వారధి కట్టుటవలెఅయినది వారధి నిర్మాణమే ఆంధ్ర సాహిత్య పరిషన్నిర్మాణము కంటె సులభి మనిపించుచున్నది. సంవత్సరములు గతించుచున్నను క్రమబద్ధమయిన ప్రణాళికతో అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తు ఏర్పడలేదు

రెండు మూడేండ్ల క్రితము శ్రీ నండూరి రామకృష్ణమాచార్య ప్రభృతులు తీవ్రమయిన కృషిచేశారు కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు వ్యాసాలు వ్రాశారు మరి కొందరు కొన్ని ప్రకటనలు చేశారు అంతే

పర్యవసానంగా యింతవరకూ ఏది జరిగినా కరపత్రాలలోనూ, పత్రికలలోనూ మాత్రమే నిలిచిపోయింది ఆవాదు దీనికి సంబంధించిన కరపత్రం వెలువడినా, పత్రికలలో వార్త వచ్చినా సారస్వతోపాసకులకు ఎంతో ఉత్సాహం ఉండేది ఆంధ్ర మహాభారత ఆవిర్భూతినుండి సహ ప్రకర్తల సాహిత్యక్రి గల తెలుగువారికి ఉజ్జ్వలమయిన అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తు ఏర్పడుతున్నదంటే - హృదయం ఉప్పొంగింది.

* * *

నేటివరకూ అది మనసులోని ఊహగానే ఉండిపోయింది. అప్పుడప్పుడు మాత్రం పత్రికలలో ఏవో వార్తలు పడడం తిరిగి ఏమీ జరగకపోవటం ఒక విధమయిన నైరాశ్యానికి దారి తీసింది ఉద్యమం దీనికి ముఖ్యకారణం ఈ పరిషత్తుని నిర్మించ సంకల్పించినవారిలో కృషమయిన కార్యయత్నం లేకపోవటమేమో వనిపిస్తుంది అంతకన్న బలీయమయినది దేశంలోని సారస్వత సంస్థలన్నింటినీ సమీకరించుకోలేకపోవటం ఈ రెండూ సమాకూర్చుకుండా ఏం చేసినా అది ఏ వ్యక్తి సంస్థయో, ప్రభుత్వ ప్రచార సాధనమో మాత్రమే అవుతుంది గాని, వెయ్యి సంవత్సరాల మహోజ్జ్వల సాహిత్య సంపద గల ఆంధ్ర జాతికి సంబంధించిన సంస్థ మాత్రం కాబోదు.

ఈ పరిషత్తులనేవి ఇతర భాషలకు ఈనాడేర్పడినవేమో గాని తెలుగుజాతి సాహిత్యం పుట్టిన నాటినుండీ యిలా ఉన్నవి. నన్నయభట్టారకుని భారత పీఠికలలో "పరమ బుధేక సారథి విభావితి సద్గుణపుంజ వారి కొక్కరు రచించిరము" లైన పద్యాలు ప్రస్తావన యున్నది, శ్రీనాథుడు గొడదేండిమభట్టు నోడించినది కూడ పద్యాలలోనే.

శ్రీ కృష్ణదేవరాయల 'భువన విజయము' ప్రసిద్ధమే నాయక రాజుల కాలమున 'విజయ విలాసము' పట్టిదే.

జాతిని జానిసత్వము, దాస్యభావము పట్టిపీడించినపు డీ సత్సంప్రదాయము తొలగినది సాతవాహనుల నాటి ఆంధ్ర సామ్రాజ్యము-కొంత తిక్కన-తిరిగి ఆంధ్ర ప్రదేశమున నేర్పడిన ఈ సమయమున అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తు స్థాపన యత్నము తలయెత్తుట ముదావహము.

నవంబరులో హైదరాబాదులో దీనికి సంబంధించిన యత్నమేదో సాగినది విశేషించిన వివరములు పారస్వతో పాసకుల కందలేదు మరల మే మధ్య ఆంధ్రపత్రిక హైదరాబాదు ప్రతినిధి శ్రీ కోపాద సుబ్రహ్మణ్యశాస్త్రి గారిలో నేదో మాట్లాడినట్లు పత్రికలో వార్త వచ్చినది అస్పష్టమయిన ఏవో ప్రకటనలు తప్ప యిదమిత్థమయిన కార్యక్రమము కాని ప్రణాళిక కాని ప్రకటితము కాలేదు ఇది యేదో హైదరాబాదు నకే పరిమితమగు సూచనలవలె మాత్రము పారస్వతోపాసకులకు గోచరించుచున్నది, అని అపోహలకుగూడ దారి తీయుచున్నవి ఈ చివరకటి నీడలను పరిషత్తు స్థాపనవేళ నే ప్రసరించుట పరిషదభ్యుదయమునకు సంధి దాయకము గాదని సవినయముగ మనవి చేయుచున్నాము

ఈ సందర్భమున పరిషత్తును నిర్మించ

(10 వ పేజీ చూడుడు)

సాంఘిక సంక్షేమము: స్వచ్ఛంద సేవ

దేశాన్ని అభివృద్ధి చేసే కలాపాలకి సంబంధించిన సమస్యలు ప్రజాస్వామ్య పద్ధతులలో పరిష్కరించడమే రెండో పంచవర్ష ప్రణాళిక ప్రధాన లక్ష్యము అందువల్ల ప్రణాళిక పున్నరకరకాల పథకాలు విజయప్రదం కావడానికి ప్రజాసహకారంమీద ఎంతో ఆధారపడివుంది ప్రజాసహకారాన్ని ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన పథకాలంతోసం ప్రణాళికా రచయితలు కోట్ల రూపాయలు ప్రత్యేకించారంటే ఇది ఎంత ప్రధాన విషయమో వారు గ్రహించారనితెలుస్తోంది ప్రజాసహకారము ప్రణాళికకు సంబంధించిన అన్ని విషయాల్లోను లభించాలి కానయితే సాంఘిక సంక్షేమ, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలలో పేదిగా వున్న ప్రాముఖ్యత మరి ఇతర పథకాలకి లేదనడం అతిశయోక్తికాదు.

సాంఘిక సంక్షేమ కార్యక్రమాల విషయంలో ప్రజాసహకారం ఒక ప్రధాన మూలంమీద ఆధారపడి వుంది కాలిరకంగానేమి, సాంఘిక పరిశీలనల రీత్యానేమి దెబ్బతిని వున్నవారి క్షేమానికిగాను స్వచ్ఛంద సంస్థల మంచిన్నీ అధికారక్రమములనుంచిన్నీ ఈ కార్యక్రమాలలో సహాయ సహకారాలు పొందడమే ఈ మూలమే మొదటి ప్రణాళికలో రెండవ ప్రణాళికలోకూడా ఇదే మూలంమీద పని సాగుతున్నది నిర్దిష్టమైన సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకుగాను మొదటి ప్రణాళికలో పాల్గొన్న కోట్ల రూపాయలు కేటాయించగా, రెండవదాంట్లో 14 కోట్లు ప్రత్యేకించారు కేంద్ర సాంఘిక సంక్షేమసంస్థవారు ఈ సొమ్మును వెచ్చిస్తున్నారు ముఖ్యంగా శిశువులకీ, స్త్రీలకీ, అవిటివారికీ సహాయంచేయడానికిన్నీ సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించే స్వచ్ఛంద సంస్థలకి తోడ్పడడానికిన్నీ ఈ సొమ్ము ఉపయోగిస్తున్నారు

ప్రభుత్వ భాగస్వాములు

మూడున్నర సంవత్సరాలుగా కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థవారు సాగించిన కృషివల్ల స్వచ్ఛంద సాంఘిక సంక్షేమ సంస్థలున్నూ, ఆ కార్యకర్తలున్నూ సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించే విషయంలో, నిజంగా ప్రభుత్వానికి భాగస్వాములయ్యారు కేంద్ర సంస్థ ఈ స్వచ్ఛంద సంస్థలకి ఇచ్చేటటువంటి గ్రాంటులవల్ల ప్రభుత్వసంక్షేమ కార్యకలాపాలకి ఈ స్వచ్ఛంద సంస్థలకిన్నీ ఫలప్రదమైన సహకారము ఏర్పడింది ఒక విధంగా ఆయా స్వచ్ఛంద సంస్థలు, ఇంతకుముందు అని చేస్తున్న సేవ ఇంకా తృప్తికరంగా చేయడానికిన్నీ, ఇంకా పెద్ద ఎత్తున సాధించడానికిన్నీ, వాటికి ప్రభుత్వ సహాయము లభించింది మరోవిధంగా ప్రభుత్వానికి సంక్షేమ రంగంలో ఆయా సంస్థల సహకారము లభించింది

ఈ భాగస్వామిత్వం వల్ల, అవసరంలో ఉన్నవారికి దిక్కు లేనివారికీ, అవిటివారికీ ఎంతో మేలు కలిగినది వివిధ సంక్షేమ సంస్థలలో అనుభవం గడించిన వారినేవ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకి లభ్యమైంది ప్రభుత్వం ఇచ్చిన గ్రాంటులవల్ల ప్రజాసహకారం మరోవిధంగా కూడా ఎక్కువైంది ఈ గ్రాంటులు ఇవ్వడంలో ఒక మరకు వుంది. ఇట్టి సహాయంపొందిన స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలనుంచి తాము పొందుతున్న సహాయానికి ఇంచుమించు అంతగానున్నూ, సొమ్మురూపేణానో, లేదా సేవల రీత్యానో ప్రతిగా సహాయంచేయాలన్న మరకు ఇంతవరకూ కేంద్రసంస్థనుంచి తమారము 3,500 సంక్షేమ సంస్థలకి గ్రాంటులు ముట్టినవి, ఈ సంస్థలద్వారా ఖచ్చితంగా ఎంతమంది సేవచేస్తున్నారో నిక్కచ్చిగా అంచనా చెప్పడం సాధ్యపడదు గాని, కొన్ని లేలుకుంది తమ కాలం పూరిగానో, కొంతగానో వీటి ద్వారా సంక్షేమ కార్యక్రమాలకి వినియోగిస్తున్నారనుకోవచ్చు

గ్రామాలలో స్వచ్ఛందసేవ

పట్టణాలలో ఉన్న సంక్షేమ సంస్థలే హెచ్చు, అయినా, పల్లెపట్టులలో కూడా స్వచ్ఛంద సంక్షేమ సంస్థలవల్ల సమాజంలో లాభం పొందవలసినవారికి ఎంతో సహాయం కలుగుతోంది పదేళ్ల గ్రామాలకి మూడు వందల తొంభై సాంఘిక సంక్షేమ కార్యక్రమాలవల్ల ఈ లాభం చేకూరుతోంది రాష్ట్ర సాంఘిక సంక్షేమ సంస్థలూ, జిల్లా సంస్థలు, ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నవి. జిల్లాసంస్థలలో చాలావరకు స్త్రీలే కార్యకర్తలుగా వున్నారు ఈ కార్యక్రమానికి ప్రాతిపదిక అనధికారకృషి ఈ కార్యక్రమాల పట్ల గ్రామీణ ప్రజానీకంలో కలిగిన ఉత్సాహాతిశయమే ఇది జయప్రదంగా వున్నాయనడానికి తార్కాణం దేశంలో మొత్తంమీద ఈ గ్రామీణ సంక్షేమ కార్యకలాపాలలో సుమారు ఐదువేల మంది స్వచ్ఛందసేవకులుగా పని చేస్తున్నట్లు అంచనా ఆయాప్రాంతాలలో డబ్బుపుచ్చుకుని పనిచేసే గ్రామసేవికలూ, ప్రసూతిసేవికలూ మొదలైనవారు కాకుండా ఈలెఖ్ఖ

సమర్థత హెచ్చినది

స్వచ్ఛంద సంస్థలకీ, ప్రభుత్వానికీ ఈరీత్యా భాగస్వామ్యత్వం ఏర్పడడం వల్ల ఒకమంచికలిగింది ఆయాస్వచ్ఛంద సంస్థల కార్యకలాపాలు పెనకటి కన్న ఎక్కువ సమర్థతతో నిర్వహించుకుంటూనే కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థవారి సహాయాన్ని పొందుతున్న రకూరమి శాలంగు పేల సంస్థలలోనూ నూరింట తొంభైఅయిదు ఇప్పుడు సంస్థవారు విధించిన షరతులన్నింటినీ తీర్చగలుగుతున్నారని తెలుస్తున్నది ఈ సంస్థలు క్రమమైన శిక్షణపొందిన కార్యకర్తల్ని నియమిస్తున్నారు ఏపని కోసమైతే కేంద్ర సంక్షేమసంస్థ గ్రాంటు ఇచ్చారో అపనికి ఆసామ్మ వినియోగిస్తున్నారు ఈ స్వచ్ఛందసంస్థలు నిబంధనలప్రకారం రిజిస్టరుకావడం, మేనేజంగు కమిటీలను ఏర్పర్చడం కూడా జరుగుతోంది అన్నిటికన్నా చెప్పతగ్గది గ్రాంట్లరూపంగా ప్రభుత్వాన్ను ంచి ముట్టుతున్న సొమ్మని సక్రమంగా చిట్టాయాపద్దా లెఖ్ఖ వ్రాసి చూపుతున్నారు ఒకప్పుడు ఈసంస్థలు రిజిస్టరుఅవ్వడం, మేనేజంగు కమిటీలను కలిగివుండడం-అటువంటివి చాలా అరుదు నూరింట తొంభైఅయిదు మాత్రమే ఈషరతులన్నీ తీరుస్తున్నాయని చెప్పాను, కాని తక్కిన ఐదో కంతుకూడా క్రమంగా బాగుపడుతున్నాయి పనకటికన్న ఎంతోమంది దీనులకి ఇవి సాయపడుతున్నవి.

సాంఘిక సంక్షేమ కార్యక్రమము విస్తృతమౌతున్న కొద్దిన్నీ, ప్రభుత్వానికీ స్వచ్ఛందసంస్థలకీ మధ్య సహకారం కూడా ఇంకా ఎక్కువతరంగాలలోవృద్ధి పొందుతున్నది ఒకఉదాహరణ. కేంద్ర రాష్ట్రప్రభుత్వాల తో డ్పాటుతో కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ సాంఘిక, నైతిక ఆరోగ్య కార్యక్రమాలను మాతాశిశు కేంద్రాలనూ నిర్వహించ సంకల్పించారు. ఈ సందర్భంలో పేరు గల స్వచ్ఛంద సంస్థ ఏదన్నా కనక పూనుకొనేట్లయితే మాతా పరిరక్షణ కేంద్రాన్ని కాని అట్టిదే ఒకజిల్లా కేంద్రాన్ని గాని ఆ సంస్థ బాధ్యత మీద నడిపించవచ్చునని కేంద్ర సంక్షేమసంస్థ నిశ్చయించారు స్వచ్ఛంద సంక్షేమ సంస్థలూ, స్వచ్ఛంద సేవకులూ పాయపడుతున్న ఇతర రంగాలేమిటంటే, బాలనేరస్థుల సంస్థలూ, అనాథ శరణాలయాలూ, సంస్కార గృహాలూ, మొదలైనవాటినుంచి విడుదలైనవారికి సంఘంలో మళ్ళీ బ్రతుకు తెరువు కలగచేసే కార్యక్రమాలలో పట్టణాలలో కొన్ని కుటుంబాలు కలిసి సహకార సంఘాలుగా ఏర్పరచి అటువంటి సహకార సంఘాలద్వారా నిప్పుపెట్టెల తయారి వంటి గృహపరిశ్రమలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సేవికలు చాలా చేస్తున్నారు.

ప్రణాళికలో లక్షాల కనుగుణంగా సంక్షేమ కార్యక్రమం

మొత్తంమీద గత మూడు సాలుగు సంవత్సరాలుగానూ, అనేకమైన స్వచ్ఛంద సంక్షేమ సంస్థలేమి, అటువంటి సంస్థలతో సంబంధంవున్న కార్యకర్తలేమి—అఖిలభారత సంస్థలేగాని, లేక ప్రాంతీయ స్థానిక సంస్థలేకాని—రానురాను కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థవారి కార్యక్రమాలలో లీనమైపోయారు. మొదటి పంచవర్ష ప్రణాళికలో ఇలావుంది "ద్రవ్యరూపంగానూ ఉద్యోగులరీత్యానూ ప్రభుత్వము కల్పించిన ఇరవులు సమాజశ్రేయస్సుకీ, స్వచ్ఛంద సేవకీ ఎంతో దోహదము చేయగలవని మొదటి పంచవర్ష ప్రణాళిక అనుభవం సూచిస్తున్నది

మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలో కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థవారు స్థాపించిన కార్యక్రమ పథకం, రెండో ప్రణాళికలో అన్నట్లు ఇంకా విస్తృతమైన సాంఘిక సంక్షేమ కార్యకలాపాలకి సుస్థిరమైన పునాదివేసింది.

క్రొత్త పద్ధతి:

చిన్న చిన్న పారిశ్రామిక సంస్థలను కేంద్రప్రభుత్వమువారు తమ స్టోర్స్ కొనుగోలు కార్యక్రమంలో పాల్గొనవలసి వారు తయారు చేసే వస్తువులను ఒడుదుడుకులులేని ధరకు కొనగలిగేటట్లు ఉపకరించడానికి ఫుమాని ఆఫ్ మినిస్ట్రీ ఆఫ్ సప్లయ్స్ వారైనా క్రొత్త విధానమును ఏర్పాటు చేశారు ఈ విధానము కైకెళ్లేటు ఆఫర్ ఆఫ్ కస్టమ్ & డిస్పోజల్స్ వారిచే అనుసరించబడును

పరిశ్రమల పర్చేస్ ప్రోగ్రాం:

నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ అధికారంతో నడుపబడే కొనుగోలు కార్యక్రమము ప్రభుత్వమువారి అన్ని విభాగములు కొనుటకు వాడుగు రకముగా కేటాయించింది ఈ రకముగా పారిశ్రామికాని, వనము వనముగానాని తయారు కావించబడే పెద చేక చిన్న పారిశ్రామిక సంస్థలను అనుసరించి నిర్వచించబడును.

చిన్న పారిశ్రామిక సంస్థలు:

విద్యుచ్ఛక్తిని ఉపయోగిస్తూ 50 మంది వరకూ పనివాండ్రకు కక్కువక గానుండాను విద్యుచ్ఛక్తిని ఉపయోగించ కుండా 100 మందికి కక్కువగానుండా పనివాండ్రను వినియోగిస్తూ ఒక ప్రత్యేక పారిశ్రామిక సంస్థ చేక కర్మ నిడుయంలో రాబడి మొత్తమును పదకొండేళ్ళు మొత్తము రాబడి 5 లక్షల రూపాయలకు మించకుండా ఉంటే సంస్థ "చిన్న పారిశ్రామిక సంస్థ" అని నిర్వచించబడింది

పాల్గొనే విధానము:

కొనుగోలు కార్యక్రమంలో పాల్గొనడానికి అర్హులగునే చిన్న పారిశ్రామిక సంస్థలు— తిల్లీ, బొంబాయి, కలకత్తా మరియు మద్రాసులో నియమించబడిన డైరెక్టర్స్ ఆఫ్ రీజనల్ స్మాల్ ఇండస్ట్రీస్ వద్దకు ఇవ్వవచ్చును వారికి ప్రతిపాదనలు పంపి తిరిగి స్థానిక ప్రభుత్వపు డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ వారికి ప్రాసుకొనవలెను.

ముఖ్య గమనిక:

తిరిగి కావించబడిన వంటివి మాత్రమే పెండర్ చేస్తే, ఇతర వివరములు గవర్నమెంటు పర్చేసింగ్ ఏజెన్సీల ద్వారా పొందగలరు

చిన్న చిన్న
పరిశ్రమల
తయారీలకు
మంచి
అమ్మకము

ది నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ (ప్రైవేటు) లిమిటెడ్
రాజా ఝాన్సీ రోడ్, పోస్టు బాక్సు నంబరు 349, న్యూ ఢిల్లీ

భారతీయ ప్రభుత్వపు సంస్థ

NSC-1 TG

రీటా కుదుళ్ళకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్ తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు బట్టతల, పేనుకొరకు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును పేనుకు పేలు నాశనము గుణమును పొందియున్నారు. మీరు కూడ నేటినుండి రీటాయే వాడుడు.

రీటా హిందూ దేశమంతటా దొరకును

రీటా హెయిర్ టానిక్

సరికొత్త ఎక్సైడ్ ఏ ఇతర బ్యాటరీకన్న ఉత్తమమైనది పోర్ ఎక్కువ అభివందనములు



మా మాట అరుదు

తయారీ:
ఎక్సైడ్ ఇండియా లిమిటెడ్ (ఈ క్రిస్)

సినిమా

జంటనగరాలలో సినిమాలు

పాలస్టైన్ కమల్	నలదమయంతి (తెలుగు)
రవాత్ కుమార్ - సాహసవీరుడు,,	
కీలర్	తోడికోడళ్లు ,,
పాలస్ట్ పారిజాతం	భక్త మార్కండేయ ,,
రాజేశ్వర్	ఎతీ పవిత్ర ,,
అమర్	మనోహర్ ,,
అశోక్	యహుదీకి లడ్కీ (హిందీ)
జస్టిస్ మహల్ రాజ్ మహల్ మిర్యా	మేరా సలాం ,,
లిబర్టీ	రంగీన్ రతన్ ,,
మూలేవ్ అజంతా	బెంగిళ్ ఖాన్ ,,
కిలాడ్	బసంత్ బిహార్ ,,
గోపాల్ కృష్ణ	ఖైదీ ,,
స్టేట్ జగదీ మనోహర్ కుభాస్	తూఫ్ చూసీ ,,
నిశాత్	The King And I
రైట్ హౌస్	20,000 Leagues under the Sea
ప్లాజా	war And Peace
డీలాండ్	Running Wild

మద్రాసులో సినిమాలు

ప్రభాత్ గెయిటీ	ఎంగళ్ పిట్టు మహాలక్ష్మి (తమిళం)
సరస్వతి కాసినో	
క్రౌన్ లక్ష్మి	మూడర్ కుల మూణిక్కం ,,
కాస్	తూక్కుతూక్కి ,,
కపాలీ	తులైక్కల్లన్ ,,
పారగన్ రాజేశ్వ పయనం	మక్కళైపెట్రమహరాసి ,,
వెలింగ్టన్ మహారాణి	అండిపెట్ర సెల్వన్ ,,
ఉమ	,,
అశోక్ రాజకుమారి	కారిక్ (హిందీ)
ప్లాజా	బసంత్ బిహార్ ,,
హైర్ టేయర్	ఎ-హబీబ్ (హిందీ)
సెలక్	సి బి డి ,,
క్రిష్ణజాత	దునియా గోల్ హై
ఓడియన్	Miami Expose
మిడ్ లాండ్	Written on the Wind
న్యూ గ్లోబ్	Teen age Girl
న్యూ ఎల్ఫిన్ స్టన్	The Animal World

"మాతృశపథం"

తమిళ ఫిలింస్ వారి తమిళ చిత్రం "మాతృశపథం" తెలుగువ్యాఖ్యానంతో మార్చి 1 న ఆంధ్రలో విడుదలయింది భానుమతి, ఎం జి రామచంద్రన్, కన్నాంబ, టి. ఎస్. బాలయ్య, సురభి బాలసరస్వతి తెలుగువారు పాల్గొన్నారు. దర్శకుడు తిరుమురగ

కవి హృదయం ప్రతివారిలోనూ ఉంది

శ్రీ కాశీ కృష్ణాచార్యుల ప్రసంగం

గుంటూరు, ఫిబ్ర 28' ప్రతివారిలోనూ కవి హృదయం ఉంది ప్రతివాని హృదయంలోనూ కవిత్వంఉంది తరతమ భేదాలతో కవుల రచనలను ప్రతివారూ ఆస్వాదిస్తారు విశ్వే, సర్వులనూ ఆనందింపచేసేశక్తి కవికి లేదు' అని శ్రీ ఏకా ఆంజనేయులు తమ కుమారుని వివాహ సందర్భంలో జరిపిన పండిత సన్మానసభకు అధ్యక్షత వహించిన శ్రీ కాశీ కృష్ణాచార్యులు అన్నారు

ఉత్తమకవి తన వాక్కుకు సరిపోయే జీవితనడక కలవాడుగా, ఋషితుల్యుడుగా ఉండాలనీ, ఉత్తమ కవిత్వం ధ్వని పూర్వకంగాను, వ్యంగ్యంగానూ ఉండాలనీ, వ్యంగ్యం లేనిదే కవిత్వ స్పష్టికాదనీ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ అన్నారు.

క్రియతులు కాశీ కృష్ణాచార్యులు, విశ్వనాథ సత్యనారాయణ, మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి, పల్లె పూర్ణ ప్రజ్ఞాచార్యులు, తుమ్మల సీతారామమూర్తిచౌదరి, కపాల పిచ్చయ్యశాస్త్రి, మో చర్ల రామకృష్ణయ్య, వేదాంత కవి, సుజ్ఞాంజనేయ జమ్మలమడక మాధవరావు శర్మ, కొప్పరపు కవి, మండపాటి వెంకటకవి, కన్నెగంటి వీరభద్రాచార్యులు, పోతరాజు వెంకట లక్ష్మీ వరప్రసాద రావుకు, శ్రీమతి గుడిపూడి ఇందుమతీ దేవికి ఒక్కొక్కరికి 116/ రూపాయలనిచ్చి, శ్రీ ఏకా ఆంజనేయులు సన్మానం చేశారు

హిందూ కళాశాలలో పనిచేస్తున్న శ్రీ పోతిరాజు వెంకటలక్ష్మీవర ప్రసాద రావు అష్టావధానం చేశారు

వరుడు శ్రీ రాజేశ్వరావును, వధువు సౌభాగ్యవతి జయ శ్రీ నికపులు, శ్రీయుతులు యిన్నకంటి గురునాథ శర్మ, పోతిరాజు పురుషోత్తమ కవి ఆశీర్వదించారు వధువు శ్రీ సంకా వెంకటరంగారావు కుమార్తె

తెలుగులో ఉత్తమ గ్రంథాలకు బహుమతులు

మద్రాసు, మార్చి 1 తెలుగుభాషా సమితి కార్యదర్శి ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు

1954-55 లో బహుమతి పోటీలో ఈ క్రింది గ్రంథాలను ఉత్తమమైనవిగా నిర్ణయించారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రంథాలు వ్రాసిన ఈ క్రింది వారికి రూ 500 చొప్పున బహుమతి ఇస్తారు నాటక కళ వ్రాసిన శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి, అమరవీణ అనే కావ్యం వ్రాసిన శ్రీ వజ్ఝల వెంకటేశ్వరులు

1955-56 పోటీలో ఈ క్రిందివారికి బహుమతులు లభించాయి ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము వ్రాసిన శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు, భూగర్భశాస్త్రము వ్రాసిన శ్రీ యస్ యల్ నరసింహం, పిల్లల నాటికలు వ్రాసిన శ్రీమతి పి సీతారాజ్యలక్ష్మి, ఆంధ్రశిల్ప పరిచయము వ్రాసిన డాక్టరు శ్రీపాద గోపాలకృష్ణమూర్తి, అరామ కల్పతరువు వ్రాసిన శ్రీ వి. నరసింహం

1954-55 లో పోటీకి అయిదు విషయాలపై మాత్రమే గ్రంథాలు వచ్చాయి భూగర్భశాస్త్రంపై గ్రంథమేదీ రాలేదు కాబట్టి దానిని 1955-56 పోటీలో చేర్చారు మిగిలిన అయిదు గ్రంథాలలో పైన ప్రకటించిన రెండు మాత్రమే బహుమతి కర్హతకలవిగ నిర్ణయించారు

ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చి గ్రంథాలు రాని విషయానికి బదులు వేరొక విషయాన్ని, మొత్తం నాలుగు విషయాలపైనా సమితి నిర్ణయాన్ని పంపించడానికి కొంత గడువు ఇవ్వవలసినదిగా 1956 జూలైలోనే కోరినది

పై నాలుగు విషయాలపైనా పోటీ పూర్తికావలసిన గడువు 1958 మార్చిలో ముగిసిపోతుంది కాబట్టి 1957 సెప్టెంబరు 1 లోపుగా ఈ క్రింది విషయాలపై గ్రంథాలు పంపవలసినదిగా ప్రార్థన ఆంధ్ర వచన రచనా పరిణామము కుటీర పరిశ్రమలు, నాటికళ, ప్రయోజనములు ధర్మశాస్త్రము—జూరిస్ ప్రూడెన్స్ ఆధునికాంధ్ర సాంఘిక జీవితమును చిత్రించు నవల

1956-57 పోటీకి గ్రంథాలు పంపే గడువు ఏప్రిల్ 1 వరకూ ఉంది పై గడువులోగా గ్రంథాలు పంపాలి పోటీదార్లకోసం ఈ సంవత్సరం అరు విషయాలు తిరిగి వివరిస్తున్నాము హిందూదేశంలోను ఇతర దేశాలలోను వున్న ఇతరమతాలపై గల బౌద్ధమతి ప్రభావం ఆయుర్వేదం-ఆధునిక శాస్త్రీయ పద్ధతిని వికాసం ప్రజాతంత్ర రాజ్యభావం-దానిని ఎట్లా భారతీయులు ఆచరణలో పెట్టారు-పెట్టుతున్నారో ఆగ్నేయాసియా దేశాలపై దక్షిణ హిందూదేశ సంస్కృతి ప్రభావం ప్రజాభిప్రాయంపై ముద్రణయంత్రం, రేడియో, సినీమాల ప్రభావం ఆంధ్రదేశంలో జల విద్యుత్ ప్రణాళికల విస్తృతికి గల అవకాశం

జంపని గ్రామంలో మశూచి

20 మంది మృతి

తెనాలి, ఫిబ్రవరి 26 ఇక్కడికి సమీపంగా ఉన్న జంపని గ్రామంలో మశూచి ఉధృతంగా వచ్చినది మశూచి పోసిన 100 మందిలో ఇరవైమంది మృతి చెందారు గుంటూరుజిల్లా వైద్యశాఖాధికారి, సిబ్బందితో ఆ గ్రామానికి వెళ్ళి టీకాలువేసి, మశూచి వ్యాప్తి అరికట్టడానికి తగు చర్యలు జరుపుతున్నారు ఇప్పుడు మశూచి అదుపులోనికి వచ్చినట్లు తెలుస్తున్నది



అలంపురంతాలూకా సంజీవనగరం (యాపల్ దేవపాడు) నూతన గ్రామానికి ఇటీవల శ్రీ నీలం సంజీవరెడ్డి శంకుస్థాపన చేశారు



వరంగల్లుజిల్లా వంగపాడలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శ్రీ సంజీవరెడ్డికి కుడివైపున శ్రీ సాదత్ అలీఖాన్, శ్రీ మధుసూదన్ రావు, ఎడమవైపున శ్రీ టి హయగ్రీవాచారి, శ్రీ చేతి శేఖరరెడ్డి



పానుగుపాడు గ్రామంలో శ్రీ శ్రీ రఘురామయ్య, స్థానికాభివృద్ధి సహకార కార్యక్రమంక్రింద వేస్తున్న రోడ్డుకు శంకుస్థాపన చేశారు.

అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తు

(9 వ పేజీ తరువాయి)

తలచుచున్న సంధాతలు సౌహార్దముతో మా సూచనలను స్వీకరింతురని తలంచుచున్నాము

1 అఖిలాంధ్ర సాహిత్యపరిషత్తు—అనునదియే యేర్పడబోవు సంస్థకు పేరుగావలయును (ఇందు విషయమై అనవసర వివాదములను తెచ్చుట మంచిదిగాదు)

3 ఈ పరిషత్తు దేశములోని సర్వ సారస్వత సంఘములకు తన ప్రణాళిక నందజేయుటలో పాటు వారికి ప్రాతినిధ్య మీయవలెను

8 ఈ పరిషత్తులో సీమా ప్రాంత భేదానుసారముగాక క్రియాత్మక ప్రతిభకు సముచిత స్థానముండక తప్పదు

4 పరిషత్తు ప్రణాళికలో ప్రముఖాంధ్ర గ్రంథములను ఇతర భాషలలోనికి సముజ్జ్వలరీతిని అనువదింపజేసి ప్రచారము చేయుట ముఖ్యమయినదిగా యుండవలెను (ఇందు ప్రజాస్వామ్య విధానముకాక నిపుణోదాత్తత పరిగణనకు రావలెను)

సంధాతలు ముఖ్యముగ గమనించవలసినది-ఈ పరిషత్తును ప్రభుత్వ హస్తములలో నుంచుటగాని, ఏ విశ్వకళా పరిషత్తువలో అనుబంధించుటగాని చేయరాదు ఈ అంశములను విస్మరించక అఖిలాంధ్ర సాహిత్య పరిషన్నిర్మాణము గావుపుదురని ఆశ

అతనివైపు చూడండి

* అతని ముక్కు దురదపుడుతున్నది.
* గొంతులో జలుబు పట్టుకుంది
* అతడు పళ్ళమీద కూర్చుంటాడు లేదా కిటికీవద్దకు పరుగెత్తుతాడు.
* ఉక్కిరిబిక్కిరి అవుతాడు ఆయాసపడతాడు
* నిశ్వాసంప్రశ్వాసంగాను వేగముగా వుంటూంది
* ఉచ్ఛ్వాసము కఠినంగాను దీర్ఘంగాను వుంటూంది
* దగ్గినూదీ తెమట పోసుంది
* పెదిమలు పాలిపోయినవి
* అతని ముఖము విషాదగాఢ తెలుపుతూంది

అది ఉబ్బసం-

అతిదివ్యమైన స్థితి, హృదయ వేదనను కలిగించునది ఆత్మకులకుసూడిఅందినది.

నవరత్న కల్ప

అట్టి జీవితంపై అమోఘంగా పనిచేసి, సంతోషమును కూర్చును

నవరత్న-కల్ప వాడండి

ఇది వజ్రాలు, మాణిక్యాలు, ముత్యాలు, పగడాలు, పచ్చలు, గోమేధికములు నీలమణులు యిట్టి నవరత్నములతో చేయబడింది

కనిపెట్టినవారు పండిట్ దుర్గాదత్తశర్మ కవిరాజ్ వైద్య వాచస్పతి ఉచిత లిటరేచరుకు వ్రాయండి

NAVRATNA KALPA PHARMCAY
Jullundur City India)

ప్రజాదరణ పొందిన పాటలు

"శ్రీ 420" ఫిలింనుండి — "సీమా" ఫిలింనుండి

కుమారి అల్పనా & ఇతరులు — తూషా

ఈక్ దాన్ బిచక్ దాన్ — తూ ప్యార్ కా సాగర్ హై

కుమారి అల్పనా&తర బ్రకుమార్ — సుధామల్ హోత్రా

ప్యార్ హువా ఇక్ రార్ హువా FT 22002 — మన్ మోహన్ బారీ జాతే FT 21008

మరాఠీ

"సవంత్ అహె మలాగి" ఫిలిమ్‌నుండి

సుమన్ హెమాడి — మధుబాల జావేరి

మానసపూజ కరీతే శ్యబరి — ఆజ్ చందన్యాహుని

హీ అస్ మలు కి ప్యాన్ FT 18801 — సాంగతే మీరా మాయి మీ FT 18802

వాటినీ ఇంకా అనేక యితర పాటలు

ట్విన్

రికార్డులమీద వినండి

ఒక క్రొత్త యాన్‌టిసెప్టిక్ సబ్బు
ఒక క్రొత్త తాతా సబ్బు
ఒక క్రొత్త స్వదేశీ సబ్బు



దుమ్ము, ధూళితో నిండినగాలి, ఉష్ణశీతోష్ణస్థితి కలిగిన భారతదేశంలో, దుమ్ము, మురికి, మలినం మొదలైనవి మన ఆరోగ్యానికి శత్రువులు ఇవి మన మురికి చేతులు, చర్మంద్వారా దేహంలో ప్రవేశించి, అంటువ్యాధులను వ్యాపింప జేస్తాయి.

నహాన్ సబ్బు మీ చేతులను, చర్మాన్ని యీ అంటు వ్యాధులనుండి మీ ఆరోగ్యాన్ని, కాపాడడానికి ప్రత్యేకంగా తయారు చేయబడినది. మీ ఆరోగ్యం, శరీర శుచిత్వానికి: ఇంకా కాయకష్టంచేసేవారికీ, ఉద్యోగస్థులకూ, యింటా బయటా పనిచేసేవారికి, ఆటగాళ్లకు, ఇల్లాళ్లకు, పిల్లలకూ వీరందరి ఆరోగ్యశుచిత్వానికి నహాన్ సబ్బు మే మిచ్చే సహాయత

శరీర శుచిత్వం కొరకు అంటువ్యాధులనుండి దూరంగా ఉండటంకోసం



నహాన్

నహాన్ యాన్‌టీ సెప్టిక్ సబ్బు

వాడండి ఒక తాతా ఉత్పత్తి

ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్ • 100% భారతీయ మూలధనం, యాజమాన్యం, శ్రమ

SISTA'S — TOM 19 TELUGU

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd, by S Radha Krishna, at The Andhra Patrika Press, 5 & 8 Thambu Chetty Street, Madras 1 Editor S Sambhu prasad.